Regd. No. H 18

విడి ప్రతి 0-30 పై.

14-11-69 శుక్రవారం

లారీలు, కార్లు, ఆయిల్ ఇంజను బ్లాకులు, హెడ్లు రిపేర్లకు - SURFACING మొదలగువానికి:
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్ ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా కాంపౌండులో)
ట్రంకురోడ్డు — నెల్లూరు
ఫోను: 459.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 46

14-11-69 తేది
శుక్రవారము నుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
BLUE
ప్రచండ కథానాయకుడు
పూర్తి యాక్షన్ కలర్‌చిత్రం.

రాష్ట్రంలో ఒక్కడే మంత్రి; ఆయనే ముఖ్యమంత్రి!

రాజధానిలో తుపాను బాధితులగోడు వినేవాడే కనపడలేదు!

మనశ్శాంతిలేని కాకాణి

(మా హైదరాబాదు విలేఖరి)

కోస్తాజిల్లాలకు తుపాను దెబ్బతగిలి ఇంకా మాసమైనాకాలేదు మళ్ళీ తుపాను, గాలి, వాన వచ్చి ఉభయ గోదావరి జిల్లాలోనే కాక విశాఖ కృష్ణా గుంటూరు జిల్లాలో కూడా అపారమైన నష్టం వాటిల్లడం, రాజధాని అధికార వర్గాల్లో చాలా పరితాపం కలిగించింది.

తుపాను మూలంగా మొదటి దెబ్బ రహదార్లకు, టెలిఫోను, టెలిగ్రాఫ్‌లకు తగిలింది. దీంతో తుపాను వర్షాల మూలంగా ఏయేప్రాంతాల్లో నష్టం కలిగిందో, ఎలాంటి సహాయం అవసరమో తెలియడంకూడా ఇక్కడ దుస్తరమైపోయింది. ప్రతి జిల్లా కేంద్రంలోనూ వుండే వైర్‌లెస్‌ద్వారాకూడా సమాచారం సకాలంలో అందలేదు. ఇది చాలా తీవ్రమైన పరిస్థితి. జిల్లా కేంద్రాలనుంచేకాక తాలూకా కేంద్రాలనుంచికూడా వైర్‌లెస్ సౌకర్యం ప్రభుత్వానికి వుండాలి.

తుఫాను బాధిత ప్రాంతాలకు చెందిన శాసనసభ్యులు, ఇతర ప్రజాసేవకులు రాజధానికి నానాయాతనలుపడి, సహాయ మర్థిద్దామని వచ్చిన వలువురికి చాలా నిరుత్సాహం ఆశాభంగం కలిగింది. ఇక్కడ వారిని కలుసుకొని పరామర్శించి వారి గోడువిని తగు చర్యతీసుకునే వారెవరూ కనిపించలేదని చెప్పారు. కొందరు మంత్రులతో ఉన్నతాధికార్లతో కలిసిన అనంతరం, ముఖ్యమంత్రిగానన్నదాక ఏమీ జరగదనే అభిప్రాయం కలిగింది. అధికార వర్గాలద్వారా అందిన సమాచారాన్ని బట్టి ముఖ్యమంత్రి స్వయముగా, తుఫాను బాధితులైన రైతులకు ఇతర్లకు తగుసహాయంచేయమని ఉత్తర్వులు యిచ్చినమాట నిజమే. తరువాత రెవిన్యూమంత్రి తిమ్మారెడ్డిగారు సహాయంకోసం 50 లక్షలు మంజూరుచేశామనిప్రకటించినమాటకూడా నిజమే. కాని ముఖ్యమంత్రిని కలుసుకొని తమగోడు స్వయంగా ఆయనకు వినిపించి సంతృప్తి పడదామనుకున్నవారి కావకాశం లేకపోయింది. ముఖ్యమంత్రిగారు సోమవారంరోజున ఢిల్లీ పయనమై వెళ్ళిపోయారు.

> **ఆలిండియా రేడియోకాదు— ఆలిందిరా రేడియో!**
>
> ఇట్లాంటి సమయాల్లో బయట పడ్డాయి మన పత్రికా పాతాలు, పక్షపాతాలు. ఇప్పటి 'కాంగ్రెస్ కల్లోలం'గూర్చి మన రేడియో శత కంఠుకు విస్పం చే వార్తలవైనం చూస్తుంటే— ఇది ఆలిండియా రేడియోనా లేక ఆలిందిరా రేడియోనా— అని మనం విస్తుబోక తప్పడం లేదుగదా! వ్యక్తులయాజమాన్యంలో వుండే పత్రికలుకూడా ఇంత పక్షపాతం వహించలేవు!

ప్రతి చిన్నవిషయానికి ముఖ్యమంత్రి అనుమతి అంగీకారం కావలసివుండడం ఈరాష్ట్రంలో పరిపాటే. పదహారుగురు మంత్రులున్నప్పుడూ అంతే, 28 మంది మంత్రులు వున్నప్పుడూ అంతే అసలు ఈరాష్ట్రంలో ఒక్కడే మంత్రి; ఆయనే ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి అని ఈ రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధమున్న వారందరికీ తెలిసినదే.

కనీసం తుఫానులాంటి తీవ్రతరమైన విపత్తులు వచ్చినప్పుడైనా ప్రభుత్వపక్షాన బాధితుల ప్రతినిధుల గోడువిని తగు చర్యలు తీసుకునేవారుండాలి. కాని ఈరాష్ట్రంలో కొంతకాలంగా అనుసరింపబడుతున్న పరిపాలనా విధానానికి విరుద్ధమైనది.

తూర్పుగోదావరిజిల్లా రైస్‌మిల్లర్సు అసోసియేషను కార్యకర్తలు రాజధానికివచ్చి మూడురోజులుండికూడా తమ సమస్యలను పరిష్కరించేవారు కనిపించక, చివరికి విలేఖరులను కలుసుకొని ఒక ప్రకటన యిచ్చి వెళ్ళిపోయారు ఈసారి మొదటి పంటకే దెబ్బతగిలిందికనుక పరిసాగుచేసుకునే రైతులు పలువురు అపారమైన నష్టానికి గురియైనారనీ, వారి ఇబ్బందులను తక్షణం తొలగించకపోతే ఈనష్టం ఇంకా హెచ్చుతుందనీ వారు చెప్పారు.

క్రితం మే నెలలో వచ్చిన తుఫాను మూలంగాకూడా పరిపంట నష్టమైంది. ఇలా దెబ్బతిన్నధాన్యాన్నికూడాఫుడ్ కార్పొరేషనువారు ఖరీదుచెయ్యాలి, లేదా తమ ధాన్యాన్ని స్వేచ్ఛగా బజారులో అమ్ముకొననీయాలనీ రైతులు కోరారు. తిమ్మారెడ్డిగారు ఈ కోరిక సబబైనదేనని గట్టిగా వాదించారు. ప్రభుత్వంకూడా అందుకంగీకరించింది. కాని ఇలా దెబ్బతిన్న నాశిరకం బియ్యాన్ని కొనడం వల్ల, కలిగే నష్టాన్నికూడా ప్రభుత్వమే భరిస్తామని చెప్పేవరకు అలాంటిధాన్యాన్ని కొనడానికి ఫుడ్‌కార్పొరేషన్ అధికార్లంగీకరించలేదు. ప్రభుత్వం, కార్పొరేషన్ మధ్య లావాదేవీలు తేలేటప్పటికి పుణ్యకాలం చాలా దాటిపోయింది.

ఇలాంటి సమస్యే మళ్ళీ వుత్పన్నమై ది. రెవెన్యు అధికార్లకు, సప్లై మంత్రికి ఈ విషయాన్ని తూర్పుగోదావరి జిల్లా రైస్‌మిల్లర్లు విన్నవించుకున్నారు. కాని వారు, అందరివద్దకి పోయివచ్చిన తరువాత గ్రహించిందేమిటంటే, ముఖ్యమంత్రి ఢిల్లీనుంచి తిరిగివచ్చి, నిర్ణయం తీసుకునే వరకు, ప్రభుత్వం ఏచర్య తీసుకోజాలదు.

దేశంలో ప్రధానమంత్రినుంచి, ఛోటా నాయకుడువరకు, అందరూ ప్రస్తుతం కాంగ్రెస్ సంస్థను రెండుగా చీల్చడంలో

—కొరప 6 వ పేజీలో

Phone : 271.

All kinds of
LIQUORS
with moderate
Rates.

Special Offers for
WHOLE-SALE DEALERS.

⊕

Magunta
Sudhakar Reddy

Whole Sale & Retail Wine Merchants,
Rayaji Street,
NELLORE (A. P.)

సామరియాస్ ట్రేడింగ్ కంపెని

10, సంతపేట - నెల్లూరు (ఆం. ప్ర.)

మేము ఈ క్రింది నెలసరిచీట్లు నడుపుతున్నామని తెలుపుటకు సంతసించుచున్నాము.

—: నెలసరిచీట్లు :—

గ్రూపు	చందా	కాలపరిమితి	చీటిమొత్తం
ND	రూ. 25/-	20 నెలలు	రూ. 500/.
NF	రూ. 50/-	20 నెలలు	రూ. 1000/-
NR	రూ. 125/-	20 నెలలు	రూ. 2500/-
NE	రూ. 200/-	25 నెలలు	రూ. 5000/-
KL	రూ. 250/-	40 నెలలు	రూ. 10,000/-
KN	రూ. 500/-	40 నెలలు	రూ. 20,000/-

రిజిష్టర్డు ఆఫీసు:- మద్రాసు-5. ఫోను : 85096.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు:- మద్రాస్-10. ఫోను : 63097.

నెల్లూరు జిల్లా పౌరులకు హెచ్చరిక

ఇమిటేషన్ ప్రకటనలను నమ్మవద్దు.

మఫత్‌లాల్ గ్రూపుమిల్లులవారిచే అనుమతించబడిన

★★★★ "షో రూము" ★★★★

నెల్లూరులో ఆంధ్రాబ్యాంకు ప్రక్కనవున్న ఒక్కటిమాత్రమేనని గ్రహించండి — మీరు ధృవపరచుకొనాలంటే

MAFATLAL GROUP OF MILLS,
679, Govindchowk,
M. J. Market, BOMBAY-2.

వారలకు వ్రాసి సంప్రతించండి — నిర్ణయించుకోండి.

అబద్ధపు ప్రచారములనుండి మోసపోకండి.

యిచ్చటనే మఫత్‌లాల్ గ్రూపుమిల్లులవారి 11 మిల్లులలో తయారుకాబడిన అధునాతనమైన సమస్త వస్త్రములు మిల్లురేట్లకు లభించును.

మావద్ద టెరిన్ (100% Terene) షర్టింగ్—సూటింగు వచ్చియున్నవి.

అఫీషియల్ రిటైలర్సు తొండెపు బ్రదర్సు.

జమీన్‌రైతు

శ్రీ సౌమ్య కార్తీక శుద్ధ పంచమి శుక్రవారం 14-11-1969

దురదృష్టకరం

ప్రధాని ఇందిరాగాంధీని సంస్థనుండి తొలగించింది కాంగ్రెస్ కార్యవర్గం. ఈ పరిణామం అనూహితమైనదేమీకాదు; కాని దురదృష్టకరమైనది. ఈ విషమ పరిస్థితి నివారింపబడివుండవచ్చు; కాని తెగే వరకు లాగడం జరిగింది.

దీనికి ఎవరిని నిందించదలచాం? చరిత్రలో లేని ఈ విషాద సంఘటనకు నిజలింగప్ప ఆయన అనుచరులే కారకులనగలమా? ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ విషయంలో దోషరహితురాలనగలమా? ప్రధానే ఈ పరిణామాలకు దారితీసిందని మా నిశ్చితాభిప్రాయం. రాష్ట్రపతి ఎన్నికలో ఆమె తప్పుచేసింది; చిన్న తప్పు కాదు; అంత బాధ్యతగల పదవిలో వున్నవారు చేయతగని తప్పునేచేసింది. అదొక్కటే కాదు; మొరార్జీని మెడబెట్టి గెంటి వుండుమీద కారం చల్లింది ప్రధాని. ఆనాడే ముక్కచెక్కలైపోవలసింది కాంగ్రెస్; ఆనాడే సంస్థనుండి బహిష్కృతురాలు కావలసింది ఇందిరాగాంధీ; కాని కాంగ్రెస్ కార్యవర్గ సమైక్యతా తీర్మానంతో ఆ ప్రమాదం నివారింపబడింది. ఆనాడు ఓటమిద్వారా గాయపడినవారు, అవమానం పొందినవారు సిండికేట్ వారు. అటువంటివారు పెద్దరికంగా సామరస్యానికి సమైక్యతకు తలవొగ్గారంటే వారు సామరస్యదృష్టితోనే వ్యవహరించారని చెప్పకతప్పదు. ఆ తర్వాత మళ్ళీ గోతులు త్రవ్వడానికి ప్రారంభించింది; పూరుకొన్నవారిని రెచ్చగొట్టింది; పరిస్థితులను క్లిష్టం చేసింది- ఇందిరమ్మ, ఆమె సలహాదారులే. నిజలింగప్పను పదభ్రష్టుణ్ణి చేయడానికి కుట్రలు చేశారు; పోటీ ఎ. ఐ. సి. సి.ని పిలిచారు; పోటీ కార్యవర్గ సమావేశాన్ని జరిపారు; నలుగురు జూనియర్ మంత్రులను తొలగించడమే కాకుండ, సమర్థుడు - నిజాయితీపరుడైన రాం సుభాగ్ సింగును కూడా బర్తరఫ్ చేశారు; తాను తన పరివారం సోషలిస్టులని, కాంగ్రెస్ అధ్యక్షుడు మొదలు అందరూ అభివృద్ధి నిరోధకులని చిత్రించారు; సంస్థను మానసికంగం చేశారు; ప్రధానిత్వాన్నేకాక, పార్టీ అధ్యక్షతనుగూడా హస్తగతం చేసుకుంటూ, ఎదుటివారిని నిరంకుశులని తిట్టారు. పరాభవం సంగతిపోయినా, రాజకీయంగా ఆత్మరక్షణకైనా కాంగ్రెస్ కార్యవర్గం ఇంతకంటే భిన్నంగా వ్యవహరించగలదని ఆశించగలమా? ఆఖరు నిమిషంలో జరిగిన రాజీ ప్రయత్నం కూడా విఫలమైనదంటే, అందులో ఒకరి లొంగుబాటు, ఇంకొకరి ఆధిక్యం వుండాలనే పట్టుదలవల్లనే. ఇటు సంస్థలోకాని, అటు ప్రభుత్వంలోకాని వెంగుకాకు కాంగ్రెస్‌నాటి పరిస్థితి కొనసాగాలనే సూత్రానికి ఇరువర్గాలు అంగీకరించి వుంటే, ఈనాడు ఈ ప్రళయం సంభవించి వుండేదికాదు.

ఇప్పుడు కాంగ్రెస్ రెండయింది. ఏది అధికార కాంగ్రెసో, ఏది తిరుగుబాటు కాంగ్రెసో అదొక పోరాటం కాబోతుంది. ప్రస్తుతానికి ఇందిరాగాంధీ ప్రధానిత్వానికి ఢోకా లేకపోవచ్చు; కాని పార్లమెంటులో ఆమె ఎంతోకాలం సుఖంగా కాలం గడపగలదని అనుకోము. దాంగే బెదరింపుననుసరించి, ఇందిరాగాంధీకి కమ్యూనిస్టులతో ఏదో ఏర్పాటువుందనే అనుమానం కలుగుతుంది. కాని ప్రాంతాలు అధికారానికి వచ్చినరాష్ట్రాలలో రెండు కమ్యూనిస్టుపార్టీలే ఐక్యంగా వ్యవహరించలేకపోయాయి. ఇక ఇందిరమ్మ వారి సహాయంతో ప్రభుత్వాన్ని ఎట్లా కొనసాగించగలుగుతుంది?- అదిఅసాధ్యమైనపని. పార్లమెంటును రద్దు చేసి, మధ్యంతరఎన్నికలు తెచ్చిపెడుతుందా? అది ఆమెవర్గానికి సంపూర్ణమైన అధికారాన్ని యివ్వగలదనే నమ్మకం ఏముంది? భవిష్యత్ సంగతి ఎట్లయినా, ప్రస్తుతానికి కాంగ్రెస్ పరువును కోల్పోయింది; ప్రధానిగా ఇందిరమ్మ లోకం దృష్టిలో చిన్నబోయింది. వీరి పదవుల పోరాటంలో, అధికారదాహంలో-వీరందరికంటే, దేశం ఎక్కువగా నలిగిపోతున్నది, నాశనం కాబోతున్నది.

కాంగ్రెస్ బ్రద్దలుకావడానికి కొందరు సంతోషిస్తున్నారు; దేశంలో ఆశయపరంగా పార్టీల పునర్వ్యవస్థీకరణకు ఇది అవకాశంకల్గిస్తుందని ఆశపడుతున్నారు. ఈ రాజకీయ కల్లోలం మంచినే కల్గిస్తుందో, చెడునే తెచ్చిపెడుతుందో చెప్పలేము. కాని దేశంలోవున్న నేటి పరిస్థితుల దృష్ట్యా పార్టీల పునర్వ్యవస్థీకరణం జరుగుతుందనే నమ్మకం మాకు కలగడం లేదు. కాంగ్రెస్ రెండు కావడం నేటి సుస్థిర పరిస్థితులను వమ్ము చేస్తుందని మా దృఢాభిప్రాయం.

అధికార కాంగ్రెస్‌లో ఇందిరమ్మ వర్గం అభ్యుదయగాములని, సిండికేట్ వర్గం అభివృద్ధి నిరోధకులని భావించడం పొరపాటేమోనని మా అభిప్రాయం. 'ఇండికేట్' లో ప్రవహించేదంతా యువరక్తమని, 'సిండికేట్' లో పారేది ముసలిరక్తమని పరిగణించడం పొరపాటు. సిండికేట్‌లో అభ్యుదయగాములున్నారు, నిస్వార్థులున్నారు, త్యాగశీలురున్నారు, నిజాయితీపరులున్నారు, యువకులూ వున్నారు; అట్లనే ఇండికేట్‌లో అభివృద్ధి నిరోధకులున్నారు, స్వార్థపరులున్నారు, వృద్ధులూవున్నారు. వర్గాన్ని గుణవ్యత్యాసాలనుబట్టి నిర్ణయించడం మరొక పెద్దపొరపాటవుతుంది. అధికార పోరాటంలో ప్రత్యర్థులు అభివృద్ధి నిరోధకులని, సోషలిస్టు వ్యతిరేకులని ప్రజలను భ్రమింపచేయడానికి ఇందిరమ్మ వర్గీయులు ప్రచారం చేయవచ్చుగాని; అంతరాత్మల సాక్షిగా అయితే వారు ఆ విధంగా దుష్ప్రచారానికి పూనుకోలేరు. ఇందిరాగాంధీ, ఆమె వర్గీయులు ఇప్పుడు కాంగ్రెస్‌లో జరుగుతున్నది ఆశయాల పోరాటంగా చిత్రించడానికి ఎంత శ్రమపడినా; దేశంలో చదువుకున్న మధ్యతరగతివారు, నిజం మాత్రం ఆ విధంగా భావించడంలేదు. ఇది అధికారంకోసం వ్యక్తిగత ద్వేషాలతో జరుగుతున్న పోరుగానే వీరు అభిప్రాయపడుతున్నారు. ఆ విషయాన్ని గుర్తించడం మంచిది.

తాత్కాలికంగానైనా కాంగ్రెస్‌లోని ఈ చీలికలు సమసిపోయి ఐక్యత ఏర్పడడం దేశానికి అవసరమని మా అభిప్రాయం. అగ్నిపర్వతంగా భగ్గుమంటున్న ఈ పరిస్థితుల్లో అది ఎంతవరకు సాధ్యమో చెప్పలేము. ఇందిరాగాంధీ ఆ సామరస్యానికి ఇప్పుడు ఎంతవరకు సుముఖమోకూడా చెప్పలేము. కాని ఇప్పటి అవమానాలనుండి, అప్రతిష్ఠలనుండి బయటపడుటకు; కాంగ్రెస్‌ను, దేశాన్ని వినాశనంనుండి కాపాడుటకు - ఐక్యం కావడం అవసరమని యిరువురూ గుర్తించాలని మా విజ్ఞప్తి.

మళ్లీ తుపాను

ఆరుమాసాల్లో రెండవ తుపాను; మధ్యలో అనావృష్టి. ఎంత సంపన్నమైన ప్రాంతమైనా ఇక కోలుకునేదెంది?

కృష్ణ, గుంటూరు, గోదావరి ప్రాంతం గత మేనెలలో ప్రకృతి విలయానికి ఎంతగా గురియైందీ ఎంతటి ఘోరమైన ప్రాణ ఆస్తినష్టాలకు గురియైందీ మనకు తెలుసు. రెండువేలమంది ప్రాణాలు పోగొట్టుకున్నది, గ్రామాలకు గ్రామాలు నేలమట్టమైంది, దాదాపు నెలరోజులపాటు రైళ్ళ రాకపోకల సైతం నిల్చిపోయింది మన స్మృతిపథంలో ఇంకా మెదలుతూనే వున్నాయి. ఆ దెబ్బనుండి ఆ జిల్లాలవారు ఇంకా కోలుకోలేదు; ప్రభుత్వం సాగిస్తున్న సహాయ కార్యక్రమాలు ఇంకా పూర్తికాలేదు ఇంతలోనే, మొన్న శుక్రవారంనాడు సంభవించిన తుపాను తీవ్రత్వం నాలుగు జిల్లాలను సర్వనాశనం చేసివేసింది. వారంరోజులు దాటినా, వెల్లువల పొంగు తగ్గలేదు. ఎక్కడ ఏమి జరిగిందో ఇంకా పూర్తిగా తెలియడం లేదు. కృష్ణ, ఉభయ గోదావరులు, ఖమ్మం జిల్లాల్లో మృతులే ఈనాటికి 150 మంది; ఆ సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. పచ్చని గ్రామాలు, పంటపొలాలు స్మశానవాటికలయ్యాయి. వరి చెరకు, అరటి, టెంకాయ చెట్లు- ఒక్కటేమిటి, సర్వం సాగరం పాలైనవి. ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాలోనే వీటిన్నిటివల్ల పదికోట్ల రూపాయలు నష్టం కలిగివుంటుందని అధికార అంచనా. నష్టం పదికోట్లుకాదు, మూడుకోట్లకు తక్కువ వుండదని బాధ్యతగల అనధికార ముఖ్యులు చెప్తున్నారు. పశ్చిమ గోదావరికంటే కృష్ణ జిల్లా తుపాను తాకిడికి ఎక్కువగా గురియైంది. ఇక అక్కడ నష్టం మరెంత ఎక్కువగా వుండవలెనో పూహించుకోవచ్చు. తూర్పుగోదావరి తక్కువకాదు ఖమ్మం, విశాఖపట్టణం జిల్లాలుకూడా తుపాను తీవ్రతకు గురియైనవి. ఈ అన్నిప్రాంతాల్లో నష్టం ఎంత తక్కువగా వేసుకున్నా వందకోట్లు కాదు, ఎన్నివందల కోట్లు వుంటుందో చెప్పలేము. ఈ తీవ్రత్వం నుండి ఆ ప్రాంతాలు ఒకటి రెండు వారాల్లో బయటపడవచ్చు; కాని ఈ దెబ్బనుండి ఆ ప్రజలుమాత్రం ఇప్పట్లో విముక్తి పొందలేరని గట్టిగా చెప్పవచ్చు. వెంటవెంటనే ప్రకృతి విలయాలకు గురియైన ఆజిల్లా ప్రజలకు గాఢసానుభూతి తెలియజేస్తున్నాము. వీరు ఆ విలయాన్నుండి తేరుకొని, మామూలు జీవితాన్ని ప్రారంభించవలెనంటేనే ఎంతో సహాయం జరగవలసివుంది. ప్రభుత్వం మామూలుగాచేసే సహాయం చాలదు ప్రత్యేకసహాయం కావాలి. ఒక్క రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగిన సహాయంకూడా కాదు; కేంద్రం పూర్తిగా ఆదుకొంటే తప్ప సాధ్యమయ్యేదికూడా కాదు. మద్రాసువంటి యితర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ విషయంలో కేంద్రం పక్షపాతవైఖరి అవలంబిస్తున్నదని చెప్పవలసివస్తున్నది. ఇతర రాష్ట్రాలకు గ్రాంటుగా యిస్తున్నంత మొత్తంకూడా, ఆంధ్రకు అప్పుగా ఇవ్వడంలేదు. ఈ అవసరమయంలోనైనా వీరికి సంత ఎక్కువ సహాయం చేయవలసిందిగా కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాము. కాంగ్రెస్ కల్లోలంలో మునిగి, ఆపదలోవున్న ఈ ప్రజలను మరచిపోవద్దని రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాలను కోరుతున్నాము.

ఈ వారం విశేషాలు

కాంగ్రెస్ పనైపోయింది!

పాపం పండింది, మురిగిపోయినగుడ్డు రెండుపిల్లల్ని పిగిల్చివెళ్ళింది. కాంగ్రెస్ రెండు ముక్కచెక్కలైపోయింది. అనుకొన్నట్లే కాంగ్రెస్ అన్నదమ్ములు విడాగలైపోయి 'పాలికత్తులు' రాసేసుకున్నారు.

తన తాతకాలం నుండీ కాంగ్రెస్ భవనంలో పుట్టి పెరిగి పూర్వపు తండ్రి హయాంలోనూ, తన హయాంలోనూ కాంగ్రెస్ వెలుగులో అగ్రతాంబూలమానంగా వెలిగి; అసలు నిసలైన ఎద్దుమార్కు కాంగ్రెస్ గుర్తుతో గెల్చి ప్రధాన మంత్రి అయిన శ్రీమతి ఇందిరాగాంధీ- మొన్న శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన సమావేశమైన 21 మందిలో 11 మందితో కూడిన కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానంతో కాంగ్రెస్ నాలుగణాల సభ్యత్వం నుండి సైతం తొలగించి వేయబడడంతో- దాదాపు నాలుగునెలలనుండి జరుగుతున్న కాంగ్రెస్ అంతఃస్పర్థ 'కబోది' నాటకంలో మొదటి తెర పడిపోయింది.

ఇంతటితో పూర్తయ్యే నాటకం కాదిది. అధికారికంగా మాట్లాడాలంటే ఇప్పుడు ఇందిరమ్మ 'కాంగ్రెస్ సభ్యురాలు' గాక పోయినా, కాంగ్రెస్‌నుండి తొలగించివేయబడినా, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకురాలుగా చెలామణి అయ్యేందుకు వీలున్నదంటున్నారు కాంగ్రెస్ లీగల్ ఎక్స్‌పర్ట్‌లు. పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీలో ఆమెకే కాస్త మొగ్గ వుండొచ్చునంటున్నారు.

శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన సమావేశమైన కాంగ్రెస్ కార్యవర్గం మరో తీర్మానంకూడా చేసింది- కొత్తనాయకుణ్ణి ఎన్నుకోవల్సిందిగా పార్లమెంటు కాంగ్రెస్ పక్షాన్ని ఆదేశించింది. ఇందుకోసమై పార్టీ వుపనాయకులలో ఒకరైన ఎస్. ఎన్. మిశ్రాగారు ఆ సదరు సమావేశం ఏర్పాటు చేసేందుకు సన్నద్ధులై వున్నారు. బహుశా రేపు 17 తేదీ జరిగే పార్లమెంటుసమావేశంలోగా ఇది ఏర్పాటుగావచ్చు. ఈ కాంగ్రెస్ పార్లమెంటరీ సమావేశానికి ఎందరు వస్తారో, ఎవర్ని నాయకుడుగా ఎన్నుకొనేదీ బహుశా రెండుమూడు రోజుల్లోనే తేలిపోవచ్చు. అప్పుడే ఇందుకుగాను రామ్ సుభాగ్ సింగ్, నీలం సంజీవరెడ్డిగార్ల పేర్లు వినవస్తున్నాయి. ఈలోగా నిన్న గురువారం ప్రధాని పక్షంవారు సమావేశం జరిపి ఇందిరమ్మ పట్ల పూర్తి విశ్వాసం తెల్పినట్లు తెల్పింది గానీ, ఇది వ్రాస్తున్న సమయానికి ఆ సమావేశంలో ఎందరు హాజరైవున్నదీ స్పష్టంగా తెలియలేదు. రేపు నిజలింగప్ప వర్గీయుల సమావేశం జరిపి (సమావేశానికి ఎందరు హాజరైనా) వారి కొత్త నాయకుణ్ణి ఎన్నుకున్న తర్వాత అప్పుడు పరిస్థితి పాకానపడ్తుంది. రెండు కాంగ్రెస్ వర్గాల బలాబలాల పరీక్షకు అదొక మొదటి మెట్టు.

బలాబలాలు

పార్లమెంటులో బలాబలాల పరిస్థితి స్థూలంగా ఇది:

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభ్యుల సంఖ్య 432. (లోక్‌సభ కాంగ్రెస్‌సభ్యులు: 286, రాజ్యసభ కాంగ్రెస్ సభ్యులు: 146) ఈ 432 లో ఇందిరమ్మ పక్షీయు లెంత మంది నిజలింగప్ప వర్గీయు లెంతమందీ అనేది ఒకటిరెండు రోజుల్లో స్పష్టంగా

—తరువాయి 12 వ పేజీలో

జనవాణి

ఎండాకాలం దుమ్ము- వానాకాలం బురద- ఈ దుస్థితినుండి ముక్తి లేదా?

లాకొట్టుకు చెవులున్నాయిగాని కండ్లు లేవు అంటారు సామెతగా. కాని నెల్లూరు మునిసిపాలిటీకి చెవులు, కండ్లు గూడా లేవా అనిపిస్తుంది. లేకుంటే నెల్లూరు రోడ్ల దుస్థితి, అందుపై 'జమీన్‌రైతు' వ్రాసిన వ్రాతలు, ప్రజలు పడే అగచాట్లు, తిట్టేతిట్లు మునిసిపాలిటీలో జీతభత్యాలు తీసుకొనే ఆఫీసర్లకు గాని గౌరవనీయులైన 'సిటీఫాదర్సు'కు గాని వినపడకుండా, కనబడకుండా వుంటాయా? ఒక్క బండి యిటుకరాయి వీధిలో కనబడితేచాలు- యముడైన అవును వెంబడించే అంబోతులాగా యింటివాళ్లను వెంబడిస్తారు మునిసిపాలిటీ ఆఫీసర్లు, 'మీరేమి కట్టిస్తున్నారు? మీ ప్లానెక్కడ? అప్రూవ్ అయినదా' వగైరా లన్నీ అడుగుతారు. చెప్పించుకుంటారు, యిప్పించుకుంటారు. గతనెల వర్షాలకు నెల్లూరు పట్టణమంతా చిన్న చెరువులు, దొరువులులా తయారైంది. ఒక్క వీధిలోనైనా ఒక ఆఫీసరు శ్రద్ధాసక్తులతో తాత్కాలికమైన పనులు చేయించిన పాపాన పోలేదు. 'సిటీ ఫాదర్సు' కూడా చలించలేదు. 'జమీన్‌రైతు' సుదీర్ఘంగా, పూస గుచ్చినట్లు వివరాలన్నీ వ్రాసిందే. కనీసం మునిసిపల్ చేర్మెన్ గాని, కమిషనరు గాని యీ రోడ్ల అధ్వాన్నతకు కారణాలు, తీసుకుంటున్న చర్యలు ఫలానా అని పత్రికాముఖంగా ప్రజలకు తెలియపరిస్తే యెంత ఘనంగా వుండేది.

ఎండాకాలంలో దుమ్ము, వర్షాకాలంలో బురద-యీ పరిస్థితికి ముక్తి లేనేలేదా? డ్రైనేజీ త్రవ్వకంమూలాన రోడ్లు పాడైనవి అంటారు. మరి తూర్పు నెల్లూరులో యింతవరకు డ్రైనేజీ కొరకు రోడ్లు త్రవ్వలేదు గదా. అక్కడా రోడ్లు మరీ నష్టంగానేవున్న వేమి? ప్రజలు కూడా యేదో గొణుక్కోవడమేగాని ఒక్కటిగా ప్రత్యక్ష చర్యలు తీసుకోరు. రాజకీయాలకు దూరంగా వుండే 'రోటరీ' 'లయన్స్' సంస్థలు యిలాంటి ప్రజోపకారమైన విషయాల్లో జోక్యం కలుగజేసుకుంటే వారి నిబంధనలకేమైనా విరుద్ధమా?

ఈ రోడ్ల దుస్థితి గురించి పాఠకులు గూడ

—తరువాయి 12 వ పేజీలో

లోకవృత్తం

లోక్ సంచారి



రేపే చంద్రమండలానికి ప్రయాణమైపోతున్న 'అపోలో-12' చోదకబృందం ఎడమనుండి కుడికి: చార్లస్ కాన్‌రాడ్-కమాండరు; రిచర్డ్ గార్డన్-కమాండ్ మాడ్యూల్ పైలెట్; అలెన్ బీన్-లూనార్ మాడ్యూల్ పైలెట్.

పాకిస్థానులో తూర్పు-పడమర విభేదాలు: మెజారిటీని మైనారిటీ చేసేయత్నం ఎన్నటికీ నెగ్గదు!

తూర్పు-పడమరలు తెలియని వారే పాక్ నిర్మాతలనే విమర్శను చేసి పరిశీలకులున్నారు. ఏదెట్లావున్నా, పాక్ నిర్మాణం జరిగింది లగాయతు అక్కడి తూర్పు-పడమరలకు 'యుద్ధం' జరుగుతూనే వున్నది. అదొక పెద్ద 'కురుక్షేత్రసంగ్రామం'-అదీ, అంతములేకుండున్నది.

ఇటీవల రేగిన 'యుద్ధాని' కారణాలు వింటాం: 1) బెంగాలీ-ఉర్దూభాషలమధ్య సంఘర్షణ వచ్చింది. ఉర్దూ భాషించేవారు పెత్తందార్లనీ, బెంగాలీ భాషించేవారు ఉర్దూవారి క్రిందపడి నలిగిపోతున్నారనీ ఒక భావం కలిగింది. సంఘర్షణ పెరిగే సరికి, ఉర్దూవారు హర్తాళ్ జరిపించారు. అందులో బెంగాలీవారు పాల్గొనలేదు. 2) బెంగాలీహాకర్లను (దారివెంబడి వస్తువులమ్ముకునేవారిని) ఒక పడమటి పాక్ మిలిటరీ సార్జెంట్ బాధించినందుకని, ఆ సార్జెంటును పట్టి బెంగాలీ హాకర్స్ కొట్టినారు. వాని పిస్టోల్ లాగివేసుకుని, మోటార్‌సైకిల్‌కు నిప్పంటించారు. 3) ఉర్దూవారు (పడమటివారు) అడవాండ్లను 'తెల్ల' దేశాలనుంచి తెచ్చి, కిరాయికి కావలసినవారికిచ్చి వ్యాపారం చేస్తున్నారు; ఈ వ్యాపారంలోకి తూర్పునవున్న పిల్లలను ఎక్కువగా దింపుతున్నారు. తూర్పువారికి ఇది క్రోధకారణమైనది. 4) పడమటినుంచి శరణార్థులను తూర్పుకు పంపించివేస్తున్నారు. వారికీ స్థానికులకు సంఘర్షణలు వస్తున్నవి. ఇదేమన్యాయం? అని తూర్పువారంటున్నారు.

ఈపోరాటం రెండునెలలకుపైగా సాగుతున్నది. ఇదిగాక తూర్పునా, పడమటా కార్మికులు సమ్మెచేయరాదనే నిర్బంధం వలన అశాంతి హెచ్చింది. వివేకంతో, అధికార్లు ఆర్డినెన్సు ద్వారా నిర్బంధాన్ని తొలగించారు.

బెంగాలీ ఉర్దూ భాషల స్థానాన్ని శాశ్వతంగా నిర్ణయించడానికి పాక్ ప్రభుత్వం ఒక న్యాయమూర్తుల కమిటీని వేసింది.

ప్రభుత్వ నియంత యాహ్యాఖాన్ ఆహ్వానంమీద, తూర్పుపాక్ ప్రజానాయకుడు ముజిబుర్ రహమాన్ లండన్‌నుంచీ తిరిగివచ్చారు.

పడమటి విద్యార్థులు, కార్మికులు అవేదనలో వున్నారు- తూర్పునా, అంతేగాక ప్రజలందరికీ రాజకీయంగా తాము పడమటివారికి దాస్యం చేస్తున్నామనిపిస్తున్నది. ఆ భావంలో నుంచి మహోద్వేగం కలిగింది. పర్యవసానంగా మార్షల్ లా మూలపడింది. చివరకు ప్రజావెల్లువకు సలాం చేసి, అధికార్లు శాసనాన్నే సడలించారు.

రాజకీయంగా దీక్ష జరిగితేగాని ఈ తూర్పు-పడమరల సమస్య పరిష్కారం కాదని విషయజ్ఞుల భావన. పడమటి రాష్ట్రాలనేకం విర్పడి, వాటికి స్వపరిపాలనా స్వేచ్ఛ వుండవలెను. అట్లే తూర్పున జరగవలెను. ఐతే అప్పుడు తూర్పువారి ఆధిక్యం కేంద్రాన ఏర్పడవచ్చును- తూర్పునగల జనాభా పాక్ జనసంఖ్యలో మెజారిటీగనక! అందుకని తూర్పును రెండు మూడు భాగాలుగా విడదీయవలెననే సూచన ఒకటి పడమటినుంచి వచ్చింది. అది తూర్పువారికి ఇష్టంగాకపోతే అప్పటి పాదన మరొక 'యుద్ధాన్ని' లేవదీస్తుంది!

మెజారిటీని మైనారిటీ చేసే ప్రయత్నం ఎన్నటికీ నెగ్గదు. నియంతరాజ్యం స్థానే ప్రజా ప్రతినిధులరాజ్యం రావలసివున్నది. ప్రజా ప్రతినిధులరాజ్యం అవినీతికరంగా వుండవచ్చునుగాని భయంకరంగా వుండదు.

ఆర్మీలోవున్న ఒక వితండవర్గం మళ్ళీ పైకిరాకముందే యాహ్యాఖాన్ త్వరపడితే పాకిస్తాన్‌లో శాంతి ఏర్పడవచ్చును.

అన్నిటికంటె ముఖ్యం, పాకిస్తాన్ శాంతికి, ఏమంటే ఇండియాతో మైత్రి. ఈ విషయమై యాహ్యాఖాన్ ఎంతవరకు

—తరువ 11 వ పేజీలో

వెలుగు రానేవస్తుంది-

వారం వారం

ఇప్పుడు మనం అనుభవించేది తల్లి ప్రసవవేదన వంటిది!

దేశంలో నడిచే రాజకీయ నష్టాన్ని తిలకించి, దీర్ఘాలోచనచేసి, ఒక విమర్శకాగ్రేసరుడు విచిత్రంగా వ్యాఖ్యానించాడు. అది విని, విస్మయమంది, ఇప్పటికీ తేరుకోలేకున్నాను. చదువరులకు అటువంటి అంశాన్ని వినిపించకపోవడం అధర్మం అనే భావనతో, దానిని వివరిస్తున్నాను, వినండి:

"పరమేశ్వరుడు కరుణామయుడు. మన క్షోభ వానికి ఎట్టకేలకు తెలిసి వచ్చింది. మకరిబట్టిన గజేంద్రునివలె రాజకీయ వ్యాపారులు, ధూర్తులు బట్టిన మనం పాహి, పాహి అని ఆక్రందించడం ఆయన విన్నాడు. అందువలన, మన పేరిట వ్యాపారంజేసి బ్రతికే గుంపును, మనలను అఘాయిత్యాలలో కిదింపే ధూర్తమానవుల ముఖాలను బద్దలుజేసి మనకు విమోచనం యివ్వవలెనని సంకల్పించాడు. కావున, కృతజ్ఞులమై ఆ పరాత్పరునికి మొక్కి, 'సాగించు, నీలీల, తండ్రీ, సాగించు' అనవలెనేగాని, 'అయ్యో! ఇదంతా వటావంచలవుతున్నదే - అన్యాయమే-ఏమిరాగతి-కలహాలు వద్దయ్యా, ఏకంగా నడవండయ్యా!' అని మళ్ళీ మనంగా వ్యాపారుల గుంపును, ధూర్తమానవుల ముఖాలను కోరితిమా, మన గొయ్యి మనం త్రవ్వుకున్నట్లేనుమా! ఇది నా హెచ్చరిక!"

వైద్యాల్లోని అంతరార్థాన్ని తడిగిన కొద్దీ, అందులో నిలోతులు మనకు తెలుస్తూవుంటవి. దేశానికి పెద్ద నాయకులనిపించుకున్నవారు నిజానికి ఇంతవరకు చేసిందేమిటి? చెట్టుపేర చెప్పుకుని, కాయలమ్ముకోవడమేగదా? అందులో వైవమ్యంవచ్చి అది చీలికలైతే మనకు దుఃఖమెందుకు?

దుఃఖం వద్దుగాని, రెండు చీలికలలో తక్కాలంగానైనా దేనిని అభిమానించవలెననే ప్రశ్నరాదా అని అంటారేమో? అవును. వస్తుందా ప్రశ్న. అదీ రానే వచ్చింది. కుడి, ఎడమలుగా వాటిని ఆదరించడం మన కర్తవ్యం. మన అభిమానం రాజకీయాలలో సాధారణంగా కుడివైపున వుంటే, ఒక భాగాన్ని తాత్కాలంగా అనుకూలిస్తాము. ఎడమవైపునవుంటే మన సౌఖ్యం రెండవభాగంవైపుకు పారుతుంది.

ఇక ధూర్తమానవుల చీలికలపట్ల ఏమి చేయవలెనో చెప్పలేము. ఒకడు అంధుడైతే, వరొకడు గుడ్డివాడు. ఎవర్ని బాగుపరుస్తాం? ఏంతేలాం? అగమ్యగోచరంగా వుంది.

ఏది ఎట్లున్నా, ఈ పాపం బద్దలు కాకుంటే నూతనసృష్టి జరగదు. ఈ చీకాకు, చీకటి, గందరగోళం కొంతకాలం మనం అనుభవించిన తర్వాత వెలుగు కన్పిస్తుంది.

. . .

ఇప్పటి మన పరిస్థితి ఎంత అధ్వాన్నమో ఈ వృత్తాంతంవల్ల తెలుస్తున్నది. మిద్నపూర్ (స్వాతంత్ర్య సమర సమయంలో, గాంధీశకం రాకపూర్వం, ఈ జిల్లాకో ఒక్క కలెక్టరుకూడా ప్రాణాలతో అవలికిపోలేదు; పెర్కొంనుద్యమానికి ఇది నడిబొడ్డు) ప్రాంతంలో నక్సలైట్ చర్యల కని ఒక వందమందిని అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో ఒక మహిళవున్నది.

ఆమెపేరు జయశ్రీరాణా. స్థానిక పాఠశాలలో ఆమె ఒక టీచర్. పశ్చిమబెంగాల్ సరిహద్దు అవల రెండుమైళ్ళదూరాన ఒక బీహార్ గ్రామంలో ఆమె పట్టుబడినది. భర్త సంతోష్‌రాణా, మరిది మిహిర్ రాణా దాడులు జరపడంలో నిపుణులు. వారింకా పట్టుబడలేదు.

జయశ్రీ రాణా కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో డిగ్రీ పొందినది. చదువులో ప్రతిభను ప్రదర్శించినది. కాని, ఉన్నతోద్యోగమో లేక ఉన్నతమైన సంపాదనా మార్గమో అనుసరించక, ఆమె కర్షక సాయుధ సంఘర్షణలను నడిపించడానికి గోపీవల్లభపురం చేరినది. 1967 లో నక్సల్‌బారీ ఉదంతం ముగియగానే, ప్రెసిడెన్సీ కాలేజి విద్యార్థులు, విద్యార్థినులు గోపీవల్లభపురం వచ్చి అక్కడి గిరిజనుల మధ్య నివాసం ఏర్పరచుకున్నారు. కర్షకుల సాయుధదళాలను తయారుచేయడం, మావో పద్ధతు వాటికి నేర్పడం వీరిపని.

అక్టోబరు 8 న గోపీవల్లభపురంలో కర్షకుల పోరాటాలు జయంపొందినవనే వుత్సాహంలో కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజి విద్యార్థులు, విద్యార్థినులు ఊరేగింపు చేశారు. నినాదాలను ఉల్లంఘించినందుకు 39 మందిని అరెస్టుచేశారు. 12 బాంబులు సోదాలో దొరికినవి. కొన్ని అప్పుడే అక్కడే ప్రేలినవి. ప్రెసిడెన్సీ కాలేజిని మిగిలినప్రాంతాల హైస్కూళ్ళతో ప్రతిభతో ఉత్తీర్ణులైనవారు విద్యాభ్యాసం కోసం వస్తారు. ఇది ఈనాడు నక్సలైట్ దుర్గమైపోయినది.

నిరుపేదలు, భూమిహీనులు గొల్లదళాలలో చేరిపోతారు. వారిని దళాలుగా రాజకీయంగా తయారుచేయడం చదువుకున్నవారి కార్యకలాపం.


అంతకూ ఈ దళాలేమి చేసినట్లు? ఒక్కమాటలో చెప్పవలెనంటే తెలంగాణా గడబిడలో ('తిరుగుబాటు'లో అని అనవలెనేమోకదా!) చేసినపనులే చేసినవి.

భూదానోద్యమం వచ్చి భూముంగ చేజిక్కిన వార్ని అంతమొందించి, ఉన్నవారు లేనివారికి భూమిని సంతోషంగా యిచ్చే కార్యక్రమం, పద్ధతం, మహత్తరమైన యజ్ఞం ఆరంభమైనదని విన్నాం. మన తెలుగులెంక సర్వోదయగానం అనే పద్యకావ్యంద్వారా ఆ యజ్ఞపు ఘట్టాలను మన కండ్లకు కట్టినట్టు చిత్రించాడు.

శాసనంద్వారా తేలేనంత భూమిని, భూదానయజ్ఞంద్వారా సేకరించామని అన్నారు. నిజమే ఆమాట కొందరు దాతలిచ్చిన మిట్టలు-గుట్టలు మిగిలిపోయిందినా, ఆనందంతో బుద్ధిపూర్వకంగా ఒక మహా యజ్ఞంలో పాల్గొంటున్న తృప్తితో దాతలు భూములిచ్చారు, ఆ భూములు భూమిలేనివారికి దక్కినవి. కాని ఇదంతా లెక్కవేస్తే ఎంత? భూమిదాహాన్ని పరికిస్తే, ఇదంతా కల్పితే దీప తలకాయుంకకూడా కాదు.

భూదానోద్యమం సంస్థాపూర్వకంగా ఒక నూతన గాంధీ వుద్యమం. కర్తకావలయందు ట్రస్టీషిప్ సిద్ధాంతాన్ని అమలు జరిపించిన ఒక మహాయత్నంగా అది రూపొందినది. అన్ని రాజకీయపార్టీలు దానికి దోహదమిచ్చినవుంటే, భూమిదాహం దాంపరకు తీరేది. తంటాపూర్తు, నక్సల్‌బారీలు, గోపీవల్లభపురాలు విజృంభించడానికి ఆస్కారం వుండేదిగాదు. కాని, ఆ విధంగా జరగనందున, భూదానం గ్రామదానం దాకావెళ్ళి, చివరకు ఆ ఉద్యమకర్త-తత్వవేత్త- అవరగాంధి-ఆచార్య వినోబా

—తరువ 12 వ పేజీలో



వివాహమునకు - ముందు-వెనుక
పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

మీవ్యాధి ఏ రకమైనను దిగులుపడవద్దు- పురుషత్వం తక్కువ ఇంద్రియబలహీనత, బాల్యంలోవృద్ధత్వం, స్వప్నస్ఖలితం, శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం, మూత్రంలోఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు, శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరిడిస్పెన్సరీ, కో-ఆపరేటివ్ బ్యాంకుఎదుట, 16/112, ట్రంకురోడ్డు-నెల్లూరు

పైరు పొలం

అపే-ఇపే

మేలైన చుట్ట పొగాకురకం "డిక్సీషేడ్"

చుట్ట పొగాకులో ఏయేరకాలు మేలైనవో, వాటికి ఏ మోతాదులలో ఎరువులు వేయాలో, మొక్కలమధ్య ఎంతదూరం వుండాలో అని దిన్‌హట్టి (వ. బెం.)లోని పొగాకు పరిశోధనాకేంద్రం వారు చేసిన పరీక్షల ఫలితంగా- "డిక్సీషేడ్" అన్నరకం "మయిత్సా" రకం కన్న మేలైనదని తెలిసింది. ఇంకా ఈ క్రింది వివరాలు రూఢిపరచాయి.

నత్తజని మోతాదు హెక్టారుకు 76 కిలో గ్రాములనుండి 25 కిలో గ్రాములకు హెచ్చింపగా, సీడను వండించిన "డిక్సీషేడ్" యొక్క మొత్తందిగుబడి, మొదటి రకం అకుల దిగుబడికూడా హెచ్చాయి. "డిక్సీషేడ్"ను సీడలోకాక ఎండలో పండించినవ్వుడూ హెచ్చు నత్తజని మోతాదు ఫలితంగా దిగుబడి హెచ్చింది.

వరునకు వరునకు మధ్య 90 సెంటిమీటర్లు, మొక్కకు మొక్కకు మధ్య 45 సెంటిమీటర్ల దూరముంచగా, 60×30 సెం. మీ. దూరం వుండినప్పటికన్న, దిగుబడి హెచ్చింది. అయితే "డిక్సీషేడ్" అంతకన్నా హెచ్చు దూరం అంటే 90×60 సె. మీ. వుండినవ్వుడుకూడా మంది దిగుబడులు వచ్చాయి.

పొగాకు నారుమడికి సూపర్‌ఫాస్ఫేట్

అమ్ల స్వభావంగల కూములలోని పొగాకు నారుమళ్లకు ఎకరువుల పెంటకు బదులుగా సూపర్‌ఫాస్ఫేట్ వేయడం మంచిది- అని దిన్‌హట్టా (వ. బెం.) లోని పొగాకు పరిశోధనాకేంద్రంవారు తెలవుతున్నారు.

ఈ సూపర్ ఫాస్ఫేటును నత్తజని ఎరువుతో కలిపివేస్తే మేలు ఫలితాలనిస్తుంది.

నారుమళ్లను 15 సెంటిమీటర్ల ఎత్తున, 90 సెంటిమీటర్ల వెడల్పున తయారు చేయాలి. ఆతర్వాత హెక్టారుకు 500 కిలో గ్రాముల చొప్పున సూపర్‌ఫాస్ఫేట్‌ను పొడిగాచేసి నేలలోకి వేయాలి.

హెక్టారుకు 30-60 కిలోల చొప్పున నత్తజనిని, మొలకలు వచ్చిన మూడు వారాల తర్వాత మొదలుపెట్టి ఒకేసారిగా కాక రెండు లేక మూడుసార్లుగా వేయాలి.

"ఎం. సి. యు-1" ప్రత్తిపై నత్తజని ప్రభావం

నీరుపెట్టి వండించే "ఎం. సి. యు-1" ప్రత్తిపైరు హెచ్చు నత్తజని మోతాదులు వేయగా ఎక్కువ దిగుబడిని ఇచ్చినట్లు తవానిసాగర్ (మద్రాసు) లోని వరిశోధనా కేంద్రంవారు తెలవుతున్నారు.

మూడేళ్ళపాటు జరిగిన ఈ వరిశోధనలలో హెక్టారుకు 67.26 కిలోల నత్రజని నివ్వగా 1600 కిలోల గింజ ప్రత్తి లభించిందిట; ఈ దిగుబడి, బొత్తిగా నత్తజని నివ్వనప్పటి దానికన్నా, 650 కిలోలు ఎక్కువన్నమాట; దీని వలన నికరలాభం రు. 939/-.

ఈ నత్తజనిని అమ్మోనియం నల్ఫేటు రూపేణా, విత్తన 45 రోజులకు గొవ్వ త్రవ్వతుండగా అందించారు.

బెట్టప్రాంతాల కనువైనది- జొన్నగడ్డి

జొన్నను పోలిన జొన్నగడ్డి బెట్ట ప్రాంతాలలో పెంచడానికి తగినది అని మాల్వరా (రాజస్థాన్) లోని కేంద్ర ఉన్ని వరిశోధనా సంస్థవారు తెలవుతున్నారు.

ఒక మోస్తరు వర్షంపడిన సంవత్సరంలో హెక్టారుకు 40,000 నుండి 50,000 కిలోల జొన్నగడ్డి లభించిందని వారు తెలవుతున్నారు. జొన్నగడ్డి పోషణశక్తిలో జొన్నతో సమానంగా వుంటుంది; దీనిని పశువులు అన్నికూడా ఇష్టంగా తింటాయి. జొన్నన్ గడ్డిని పచ్చిగానాని, ఎండుగడ్డిగానాని, మాగుడు గడ్డిగానాని వాడవచ్చును.

బెట్టప్రాంతాలలో దీనిని వర్షాకాలంలో (జులై-ఆక్టోబర్) పెంచాలి.

—కొరవ 10 వ పేజీలో

'ఉషా' కుట్టు మిషన్లు
బహుమతి పోటీలో పాల్గొనండి
మొదటి బహుమతి:-
రవ్వల కమ్మలు
లేదా రూ. 5000 ల నగదు
ఇంకా 122 విలువైన బహుమతులు.
20-10-69 తేది మొదలు 20-12-69 తేది వరకు
ఉషాకుట్టుమిషన్లు అప్పుపద్ధతిలోగాని - నగదుకుగాని
కొన్నవారు యీ పోటీలో పాల్గొనవచ్చును.
వివరములకు మాతో సంప్రదించండి:-
'ఉషా హౌస్'
PHONE : 964.
347, ట్రంకురోడ్డు—నెల్లూరు-1.

జర్నలిజంలో జ్ఞాపకాలు

తెలుగు పత్రికాలోకం తీరు తెన్నులు

నత్యాన్ని నత్యంగా చాటడమే పత్రికా రచనలోని పరమార్థమని నా విశ్వాసం. ఈ ధర్మపథంలో నడిచిన విశేషలింగం వంటి మహామహుల్ని స్మరించకుండా ఉండలేము.

ఆ వెనుక ఎందరో మహానుభావులు, దేశోద్ధారక నాగేశ్వరరావు, పట్టాభి సీతారామయ్య, అంధ్రకేసరి, వ్యాయవతి వారా యణమూర్తి, గరిమెళ్ల, ఖాసా కృష్ణారైతు నాయుడు, ఎన్. జి. ఆచార్యవంటి మహా మహులు వక్కని పథంలోనే నడిచారు. ఆ శ్రేణికి చెందినవారి వరిచయ భాగ్యము లాభించిన ప్రోత్సాహము, చూపిన దారి తెలుగు పత్రికారచనను ఉన్నత స్థితికి కొనిపోయినవి.

వైవానుగ్రహంతో వారిలో కొందరి సాన్నిహిత్యం నాకు లభించినది. అ స్మృతులు పురువరానివి.

పత్రిక అంటే ఏమిటో, రచన అంటే ఏమిటో కొంత గర్వపడే అవకాశం. వది మందికి ఉపయోగపడేది పత్రిక. రచనంటే సమాజాన్ని ఉన్నతస్థితికి తీసుక పోయేది. రచయిత అంటే నైతికపథంలో నడిపే రథసారథి.

ఒక దిన్న తప్పున్నా ఎప్పెట్టుగానే ఉంటుంది. నార్లగారు వాకు నాడూనేడూ గురువులైనందున వారివిషయమేచెబుతాను.

ఒక సాయంకాలం రోటరీ హాల్లో ఉన్నాను. దినవత్రిక అచ్చవుతూవుంది. అందులో నా కొక తప్పు కన్పించింది. అజ్ఞాత కవయిత్రి మొల్ల అనడానికి మారు అజ్ఞాన కవయిత్రి మొల్ల అని ఉన్నది. "త" బదులు "న" పడింది. తక్షణం రోటరీని అపి నార్లగారికి పోన్ చేశాను. "ఎన్నికాపీలు అచ్చయినాయ్?" అని వ్రశ్నించారాయన. "అరవై వేలు" అన్నాను.

"ఆ తప్పు తియ్యించి అచ్చయినవాటి నంతా తగలబెట్టించారా" అన్నారు.

తగలబెట్టమనడం ఒక ఔతవడంగదా! తప్పు నవరించి వారివద్దకు వెళ్ళాను.

"కాపీలన్ని తగలబెట్టించావా?" వెళ్ళగానే అడిగారు.

"అంతే అరవైవేల కాపీలనూ తగల బెట్టమన్నారా?" వ్యక్తించాను.

"మరి వాటిని వీళలెక్కన అమ్మినా వరువుదక్కుతుందా?" గర్జించాడాయన.

వెంటనే తగలబెట్టించాము.

ఎంత నష్టమైనా రచయిత పెళ్లేటిని తగ్గించుకోడుగదా! నష్టం ఎవరిదైనా వా కవ్యుదర్థమైంది.

వార్తగారి పత్రికలో తప్పులు దొర్లవు. నార్త శైలిగు పత్రికలకొక భాషనూ, ఒక స్థాయిని, ఒక వ్యమాణాన్ని, ఒకశిల్పాన్ని, ఒక వ్యక్తిత్వాన్ని ఆర్జించిపెట్టిన చరిత్రాత్మక వురుషుడు.

పత్రికలన్నీ తప్పులులేక నిజాన్ని వ్యక్తంచెయ్యాలి. అట్లా చేసినవుడే అది పత్రిక అన్పించుకొంటుంది.

వీళులాగో, వీ మతానికో, వీపార్టీకో, వీ వ్యక్తికో, వీ నాయకుడికో అంటుకొని అ పరిమితమైన వరిధిలో వ్యవహరించే పత్రికలు పత్రికలుకావు.

ఇక రచనలగురించి అలోచించినవుడు ఎన్నో విషయాలను ఈ స్వల్ప వ్యవధిలో తడుముకోవాలి. వార్తలన్నీ వ్యచుర జార్నాలా అన్న విషయంకూడా చర్చనీయాంశమే.

చెడును చూడక, చెడునుగూర్చి వినక, చెడువార్తలను చెవ్వక వన్మార్గ వథంలో నడిచే రచనలు ఒక విశిష్ట సాంవ్రదాయానికి చెందినవి. మనం కొన్ని వత్రికలను చూస్తే మందివార్తలే కన్పిస్తాయి. కొన్ని టిలో ఖూనీలు కొట్లాటలు వ్యభిచారాలు బాదాలా సాజాత్కరిస్తాయి. నేటి సమాజంలో వస్తున్న వత్రికలు ఎన్నో తరహాలుగా కన్పిస్తున్నాయి. కొన్ని ఖాతు పత్రికలైతే కొన్ని శవసాహిత్యాల వత్రికలు. అందులో రచనలు రచనలని అంగీకరించలేము.

నైతిక వథాన్ని విస్మరించే రచనలు రంగంలో కలకాలం నిలవలేవు. వీటి కంటా కారణం రచయిత.

మళ్ళీ నత్యాన్ని గురించి అతోదించాలి. ముందే అన్నాను. మనిషి మనిషిగా లేడి వుడు. కారణం రచయితల్లో వ్యక్తిత్వం కొరవడింది.

శ్రీ కె. సభా

ఈ దేశంలో హింస, ద్వేషం, క్రౌర్యం, స్వార్థం స్వైరవిహారంచెయ్యడానికి వ్రధాన మైన కారకులు కవులు, రచయితలు, సంపాదకులు, కళాకారులేనని నా అభివ్రాయం.

రచయిత స్థానం వాల్మీకి వ్యాసుడు అదిగాగల ఋషిస్థానమని నా విశ్వాసం.

నేడీదేశంలో కొందరు నాయకులు రచనలిట్లా ఉండాలి, కవిత్వం అట్లా ఉండాలని రచయితలకు నలహాలిస్తున్నారు. రచయితలు, కవులు, కళాకారులు కూడా నాయకుల సందేశాలకోసం వారి పాన్నిహిత్యంకోసం తంటాలు వడుతున్నారు.

ఇట్లా వ్యక్తుక్యాకి, డబ్బుకూ, వదవులకూ, నవ్మానాలకూ రచయితలు అందులో తెలుగు రచయితలు అమ్ముడై పోవడం దేశానికే హాస్యరంగా కన్పిస్తున్నది.

కలం ఉంచేదాలదు. కలాన్ని కదిలించడానికి దానివంత గుండెబలం కూడా వుండాలి. పోతన వుట్టిన గడ్డలో రచయితల స్వేచ్ఛా వ్రవృత్తి అడుగంటిపోరాదు.

మరల నత్యం చెవ్వవలసినవస్తే తెలుగు వత్రికా రచనలో వ్యక్తిత్వం, స్వేచ్ఛ, నిజాయితీ, గతదశాబ్దం నుండి దిగజారి పోతున్నవని అనవలసినవస్తున్నది.

తెలుగు వత్రికలు ఎక్కువే వున్నది. ఇవి పది మాత్రం చాలవు. ఇంకా ఎక్కువ కావాలన్న నత్యాన్ని అంగీకరిస్తాను. కాని వ్యక్తిత్వంలేని వత్రిక లెందుకనే వ్రశ్న కూడా వున్నది. ఉత్తమ సాంవ్రదాయాలూ ఉన్నతమైన వ్యమాణాలు, ఉదాత్తమైన వైఖరులు లేని వత్రికలు అనర్థదాయకాలని నా నమ్మకం.

సంపాదకుల స్వేచ్ఛ వంకుదితం కారాదు. నేడు తెలుగుదేశంలో కలం నంపాదకుడైనా అందులో భావం ఆ వత్రిక యజమానిదన్పిస్తున్నది. యజమానులు వేరు, సంపాదకులు వేరైనా రెండు దశాబ్దాలముందిట్లాలేదు.

ఈ సందర్భంలో ఒక ఉదంతం గుర్తుకు వస్తున్నది త్రిపురేనుల సి. ఆచార్యగారిని చూడాలని వెళ్ళాను. వారవుడు మూడు వత్రికల సంపాదకులు. వ్యకాండం, దిక్సగువ్ర, విక్సాంగి.

నేను వెళ్ళినవుడు వారు కూర్చుని వున్నారు. ఆయనకు మరొకరు కలబడి వున్నారు. ఇద్దరుమధ్యా దిన్న సంఘర్షణ జరుగుతున్నది.

అనలు విషయమిదిట: వెల్లంధరలగురించి నేను వ్రాసిన వ్యాసాన్ని మరువారం వెయ్యమని, అపేటిలో ఒక అద్వర్యయిజామెంటు వెయ్యమని యజమాని వట్టుబడుతున్నాడు.

ఈ వ్యాసం ఈవారం వేస్తేనే బలువ అని సంపాదకులు అంటున్నారు. దివరికి ఆదార్యగారే నెగ్గారు.

నేటి సమాజంలో యజమాని కూడుం టాడు. సంపాదకుడు కలబడే వుంటాడా అని అన్పిస్తున్నది రబ్బే వైదెయ్యిగావున్న రోజులివి. అనాడట్లాకాదు. ఆదార్యవంటి సంపాదకులు అపక్షణం రాజీ రామా యించ్చేదుక సిద్ధంగావుండేవారు. నార్లతరం కూడా అంతే. ఇవ్వరట్లాకాదు. పిక్షణంలో వూడిపోతామో అన్నభెదురుతో సంపాదకులు కర్రా బిరక్క పామూ దావక వ్రాస్తుంటే రచయితలూ అదారిలో వయనిస్తున్నారు.

తెలుగు పత్రికా రచనలో స్వేచ్ఛా సాంవ్రదాయం నన్నగిల్లడానికి రచయితల ఆర్థిక దౌర్బల్యం కారణమని కొందరంటారు. నేటి విషయంలో తీవ్రమైన వ్యతిరేకిని. ఈ దేశంలో వచ్చగా అకులు దొయకుతూ కాగడాకి సిరు లభిస్తేదాలు రచయిత బ్రతికేవుంటాడు. గడ్డి రొట్టెలు తిని స్వేచ్ఛను నిలువుకొన్న రాజా వ్రతావుడు వుట్టిన ఈ దేశంలో తిండికోసం స్వాతంత్ర్యాన్ని కోల్పోయే విదిత్వ మృగాలుండడం దౌర్భాగ్యం.

రామాయణాన్ని వ్రసాదించిన వాల్మీకి పొద్దోవరిభాగాలలో నివసించలేదు. వంద శతాబ్ద వరమాన్నాలనూ కక్షించలేదు. వ్యాసుడూ అంతే.

ఒకవ్యక్తివలె రచయితలకు కవులకూ అగ్గిపోరాలు లభించకపోయినా అకాడమిలలో సభ్యత్వాలు రావనో, కానన మండలి సభ్యులు కాలేమనో, రేడియో లలో తమ గొంతులు విన్పించవనో పావం అనేకమంది సత్యాన్ని దాచే రచనలను సాగించడానికి అంకితులున్నారు.

అనుకొన్న క్షణంలో కాకున్నా కొన్ని వారాలలో వ్యక్తుత్వానే మార్చవచ్చునని, నవనవమానాన్నే సృష్టించ వచ్చునని రచయితలు గుర్తించలేక పోతున్నారు.

అంతేకాదు మంచికి నాటి వత్రిక లెక్కువ వ్రాముఖ్యమిచ్చడంలేదు. నిర్మాణ కార్యక్రమాలను, సాహిత్య వ్యాపకాలను, సాంస్కృతిక కార్యకలాపాలను, ఆధ్యాత్మిక సన్నివేశాలను విన్నరించి నాయకుల వర్యటనలను, వారి కీలకాటలను, వరస్పర దూషణలను, అంతఃకలహాలను, అవనవ రంగా వ్రచురించి వ్రజలను తప్పుదారి వట్టిస్తున్నారు.

ఈ దేశంలో వ్రతివాడికీ వీడో భయం వట్టుకొన్నది. సత్యాన్ని చెవ్పడానికే శంకిస్తున్నారు. వ్రతికలిట్లా చెడిపోతున్న

—కొరవ 10 వ పేజీలో

పల్లెల వార్తావళి

సంజీవరెడ్డిగారి స్వగ్రామ యాత్ర

మంత్రి సంజీవరెడ్డిగారి స్వగ్రామం రాజుపాళెమో, నెల్లూరో, కామిరెడ్డిపాడో తెలియదు. అత్తగారి వూరైనా కామిరెడ్డి పాడునే సంజీవరెడ్డి స్వంతవూరుగా పరిగణిస్తుంటాము. ఆయనా దానినే స్వంత వూరు అనుకుంటాడు. దాదాపు ముప్పై ఏళ్ళు వున్నాలేకున్నా ఆ వూరినే నివాసం చేసుకున్నాడుకాబట్టి, అదే స్వంతవూరు అవుతుంది. మంత్రి అయిన తర్వాత ఆ వూరుకు పోలేదట; మొన్న శనివారం నాడు (8 తేది) తొంగిచూడాడు. ఈ విశేషానికి సంజీవరెడ్డి పాతవాడేకాని; కామిరెడ్డిపాడు, ఆయనతోటి ప్రయాణించడం కొత్త. ఆ కొత్త మొన్నటితో తీరింది.

ఆత్మకూరు నియోజకవర్గానికి శాసన సభలో ఆయన ప్రాతినిధ్యాన్ని కల్పించింది కామిరెడ్డిపాడు; ఆయనను రాజకీయాలలో పైకితెచ్చిందికూడా కామిరెడ్డిపాడే. కాని ఆ వూరు ఆయనను మంత్రిత్వాన్ని వ్యతిరేక పోయింది. అవూరేకాదు; రెండుసార్లు వ్యతిరేకంగా వరించిన ఆత్మకూరు నియోజకవర్గంకూడా అయన్ను ఈ సారి ప్రత్యక్షంగా స్వీకరించలేకపోయింది. ఆ నిరాదరమే ఆయన వున్నతికి మార్గాన్ని ఏర్పరచిందేమో ననిపిస్తుంది. తానంతగా ప్రేమించిన, సేవించిన ప్రాంతం తనకు ప్రతికూలం కావడం ఆయనలో విరక్తిని కల్గించడం సహజం. అందువల్లనేనేమో సంజీవరెడ్డి ఆత్మకూరు తాలూకాలో అంతగా అడుగుపెట్టడంలేదు. మంత్రి అయిన తర్వాతకూడా ఆత్మకూరుకు అంతగా పోయినట్టులేదు. మొన్న కామిరెడ్డిపాడు ప్రయాణంలో కూడా ఆత్మకూరును తాకకుండానే పోయాడు.

కామిరెడ్డిపాడు నెల్లూరుజిల్లాలో దేనికి కడవ నరిహద్దునవున్న గ్రామం. నెల్లూరుకు ఆరవైమైళ్ళలో, బద్వేలుకు పదిపదిహేనుమైళ్ల దూరంలో వున్నగ్రామం. కృష్ణదేవరాయలు కట్టించిన అనంత సాగరం ఆధారంగా కలిగినగ్రామం. ఈ సాగరం అలలు కామిరెడ్డిపాడును స్పృశిస్తాయికాని, ఆ చెరువువల్ల ఆగ్రామానికి వుపయోగమేలేదట; సాగర సౌందర్యాన్ని కంటినిండాచూస్తూ తృప్తిపడడం తప్ప, ఒక్క ఎకరాకూడా పారుదల కాదట. అయితే ఈ సాగరం ఆగ్రామానికి మరొకవిధంగా సహాయం చేస్తుంది. అనంతసాగరం చెర్లో ఆగ్రామస్తులకు చెందినపట్టాభూమిఎంతోవుందట. అక్కడ సంజీవరెడ్డి కటుంబానికికూడా వంద ఎకరాలు వున్నట్టుంది. చెరువునిండితే ఈ భూములన్నీ మునిగిపోతాయట. అవిధంగా ఆభూములను సారవంతం చేస్తుంది అనంతసాగరం. ఆ భూములకు ఇక ఎరువుతో లవలసిన అవసరంలేదట; మామూలు తొన్నకూడా హైబ్రిడ్‌పొన్నంత కంకితిస్తుందని సంజీవరెడ్డి చెప్పాడు. సంజీవరెడ్డికి పొలాలు,పంటలు,సంగతికూడా తెలుసునని నాకు తెలియదు.

ఐదేళ్ళముందువరకు కామిరెడ్డిపాడుకు దారిడొంకలేదు. అడవులు, కొండలగుండా కాలిబాటన పోవలసిందే. అనంతసాగరం చెరువుకు నీళ్ళువస్తే అదారికూడా బంద్ అవుతుంది. మీవు తప్ప ఇంకేమీ పోగలిగేవి కావు. ఆ పదిపదిహేను వూళ్ళవారు పెద్ద గ్రామాన్ని చూడాలంటే బళ్ళు కదలవలసిందే ... కాదు. అందువల్లనే ఆ గ్రామాలవారికి నెల్లూరుతో కంటే బద్వేలుతో సంబంధం ఎక్కువ. నిత్యావసర వస్తువులకు, సుద్దగోడికూడా బద్వేలుకు పొయ్యేవారే కానీ, నెల్లూరుకు వచ్చేవారుకాదు. సంజీవ రెడ్డిగారి శాసనసభ్యత్వం ఈ గ్రామాలకు రోడ్డును తెచ్చింది, బస్సును నడిపించింది. అప్పటినుండి వీరు నెల్లూరు వారైనారు!

కడపరోడ్డు 66వ మైలులో చీలుతుంది. ఈ కామిరెడ్డిపాడు రోడ్డు. దారిలో చాలవూళ్ళున్నాయి. ప్రతివూరువద్ద ఒక పందిరి, మంగళవాద్యాలు, డైడైనినాదాలు, దిష్టితీస్తాలు. వుపన్యాసాలులేవు కాని, సంజీవరెడ్డికి "హర్డిల్ రేస్" అయింది ఆ ప్రయాణం. అందర్నీ పలకరిస్తూ, పత్రాలు స్వీకరిస్తూ, ఆత్మీయంగానే మెలగినట్లు కనపడ్డాడు. 1967 ఓటమిని మరపింపచేయడానికి, సంజీవరెడ్డికి మళ్ళీ సన్నిహితం కావడానికి ఆ ప్రజలు చేసిన ప్రయత్నంగా తోచాయి ఆ స్వాగత దృశ్యాలు. కామిరెడ్డిపాడు గడిట్లోనే స్వాగతం. స్వంతవూరు కాబట్టి దిగకుండానే ఇల్లుచేరాడు. కొత్తపెళ్ళికొడుకులాగా ఎర్రనీళ్ళుతీసి, తిలకందిద్ది లోనికి అడుగు పెట్టనిచ్చారు సంజీవరెడ్డిని. ఆయన బావమరది అట, వెంకటరెడ్డి, ఆనందాతిశయాన్ని ఆపుకొని విపులమైనఏర్పాట్లు చేశాడు. సంజీవరెడ్డిముందు వెంకటరెడ్డిని చూస్తే హనుమంతుడు జ్ఞాపకానికొస్తాడు. సంజీవరెడ్డి మంత్రి అయి మొదటిసారిగా ఇంటికివచ్చినందుకు వెంకటరెడ్డిచేయడమో, తాను మంత్రి అయినందుకు సంజీవరెడ్డే చేయడమో తెలియదుకాని— వచ్చిన మిత్రులు అభిమానులకు ఆ మధ్యాహ్నం రుచికరమైన విందుచేశారు. సంజీవరెడ్డిగారి ఆగమన సందర్భంగా ఆ చూర గ్రామానికి కూడా పందలసంఖ్యలో చేరారు జనం. భోంచేసి, వచ్చినవారితో ఇష్టాగోష్టులు జరిపి, ప్రొద్దుటూరుకుబయలుదేరిపోయాడు సంజీవరెడ్డి.

జిల్లానాయకులు- తిమ్మారెడ్డిగారి ప్రశంసలు

మొన్న 4 తేది జి. వ. సమావేశంలో మన శాసనసభ్యులను గూర్చి రివిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డి ప్రశంసావాక్యాలు కురిపించారు. వారి మాటలివి:

- సంజీవరెడ్డిని మంత్రిగా తీసుకోవడం వ్యక్తిగతంగా నాకు సంతోషము, సంతృప్తి. వారిది గట్టి నాయకత్వం.
- చంద్రశేఖరరెడ్డి ఏమిచెప్పినా మర్యాదగా వుంటుంది; సూటిగా, మాటుగా వుంటుంది.
- మాధవరావు ఇక్కడ కోర్టులో పిమో కాని, అసెంబ్లీలో మాత్రం మమ్మల్ని చంపుతాడు.
- మహానందను చూస్తే బాధ. ఆయన వెనుక ఎన్నో వుద్యమాల చరిత్ర వుంది.
- ధనెంకుల నరసింహం మాట్లాడితే నిలబెట్టి కొట్టినట్లు వుంటుంది.

నెల్లూరు జిల్లాకు బలమైన నాయకత్వమున్నదని అన్నారు. తక్కినవారిని గూర్చి తిమ్మారెడ్డిగారు ప్రస్తావించలేదు. ఆభిరున సర్దుబాటు చేసుకొని అందరూ ఒకపైతే బాగుంటుందన్నారు; యువకులంతా ఒకటిగా నడవాలన్నారు శ్రీ తిమ్మారెడ్డి.

కామిరెడ్డిపాడు పంచాయతీ కార్యాలయ భవనము, ఆ ప్రాంగణము చాల చక్కగా వున్నాయి. భవనంలో అన్ని ఆధునిక సౌకర్యాలావున్నాయి. పూపొదలతో ప్రాంగణం శృంగారంగావుంది. ఎన్నో పంచాయితీలు తమ భవనాలను ఇంతబాగ నిర్వహించగలవని నేననుకోను. ఇల్లుచూచి ఇల్లాలిని చూడమన్నట్టుగా, పంచాయతీ భవనాన్నిచూచి పంచాయతీ పాలనను వూహించుకోవలసి వుంటుంది. కామిరెడ్డిపాడు అధ్యక్షుడెవరో తెలియదుకాని, ఆయన్ను అభినందిస్తున్నాము. ఆ కొరవ కాంపౌండు గోడకూడా కట్టేస్తే ఇంకా బాగుంటుంది.

వార్తా ప్రాధాన్యతకాని, విశేషంకాని లేకుండా ఇంత విస్తరంగా రాయడాన్ని మీరు విమర్శించవచ్చు. కాని చింతలపాళెం, కామిరెడ్డిపాడు వంటి గ్రామాలు జిల్లాకు ఒకటిరెండుకంటే ఎక్కువవుండవు ఆ అభిప్రాయమే ఈ విస్తరణకు కారణం!

ఇరువురు అధ్యక్షుల అకాల మరణం

వెందోడు పంచాయతీ అధ్యక్షుడు, గూడూరు సమితి వుపాధ్యక్షుడు శ్రీ వక్కా సుందరరామరెడ్డి హృద్రోగంతో బాధపడుతూ 7 తేది మధ్యాహ్నం మరణించాడు. పాపం! నలభైఐదేళ్ల వయసు వుంటుంది. మంచివాడని పేరు.

గూడూరు సమితిలో సుందరయ్య జి. వ. ఛైర్మన్ వర్గీయుడు. అంటే ప్రెసిడెంటు వ్యతిరేక వర్గీయుడన్నమాట. వీరి మరణంతో అస్థానం ఖాళీఅవుతుంది. కాని దీకి పోటీలు గీటీలు వుండేట్టులేదు. ఐదారునెల్లో ఎన్నికలు పెట్టుకొని ఇప్పుడు పోటీలకు తలపడేవారుండరు.

' ' '

మడమనూరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మారంరెడ్డి రామరెడ్డి 1 తేది కాబోలు మరణించాడు. ఇతనిది మరీ తక్కువ వయస్సు, 40 ఏళ్ళలోవువాడు. చదువుకున్నవాడుకూడా. కాని దుర్వ్యసనాలకు లోనైనాడు; విలువైన ప్రాణాన్ని ధారపోసుకున్నాడు.

వెంకటగిరి కాలేజి

వెంకటగిరి విశ్వోదయ కళాశాల ఈ నెల మొదటివారంలో మూడురోజులపాటు సాంస్కృతికోత్సవాలను వేడుకగా జరిపింది. సినీనటుడు శ్రీ గుమ్మడి, చిత్ర దర్శకుడు శ్రీ సి. ఎస్. రావు గారలు ఈ వుత్సవాలలో పాల్గొనడం విశేషం. ఈ రోజుల్లో రాజకీయవాదులు, మంత్రులు మామూలయి పొయ్యారు. ప్రజల్లో వారంటే కొత్తగా ఆకర్షణలేదు. నటీనటులంటేనే జనాకర్షణమోటా. ఆ కిటుకు తెలిసే ప్రిన్సిపాల్ శ్రీ చలపతిరావు సినీవాలీలను పట్టాడు!

5 తేది సభకు ప్రసిద్ధరచయిత్రి శ్రీమతి రామలక్ష్మి అధ్యక్షత వహించారు. ఆమె, పడిపోయిన విద్యాస్థాయిని పునరుద్ధరించవలసిందిగా వుపాధ్యాయులకు విద్యార్థులకు విజ్ఞప్తిచేసింది. తర్వాత శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు మాట్లాడారు. విద్యార్థులు అన్నీ తెలుసుకోవలసిందేకాని, ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొనకూడదని ఆయన సలహాచెప్పారు. తెలంగాణా విద్యార్థులవలె రాజకీయవాదుల చేతుల్లో పావులు కాకూడదని హెచ్చరించారు. గుమ్మడి చలనచిత్రాలను గూర్చికూడా నిష్పాక్షికమైన అభిప్రాయాలు వెలి

—కొరవ 11 వ పేజీలో

కూనిరాగాలు



'లోకలిస్ట్'

కేశవదాస్‌జీ: నా 'డిసెంట్' నోట్— 'పినాకిని' నదికాదు, పత్రిక!

కేశవదాస్‌గారు పదిరోజులపాటు నెల్లూర్లో వుపన్యాసాలిచ్చి వెళ్ళారు. మొత్తానికి నెల్లూరు నగరంపై మత్తుమందు చల్లినట్లుగా వేలాది జనసమూహాన్ని తొలి పోలుకు రప్పించి తన భక్త్యోపన్యాసాల రుచిలో వోలలాడించి వెళ్ళారు. ఒకటి రెండు రోజులు నెల్లూరు వీధులవెంబడి జనాన్ని వెంటేసుకుని సంకీర్తనకూడా చేయించి పరివెళ్ళారు.

మధ్య మధ్య తుకారాం, చైతన్య, పురందరదాస్, త్యాగరాజు, నరసిమెహతా కబీర్ వగైరా భక్త వర్యుల కీర్తనలు, కథలు గానంచేస్తూ ఆంగ్లము వ్యాఖ్యానాలతో సంగీత సహితంగా వాక హరికథా కాలక్షేపం మాదిరిగా చేసిన ప్రసంగాలను మొత్తం వడపోసిచూస్తే - ఆయన వుపన్యాససారమల్లా- భగవన్నామ సంకీర్తనం చేస్తుండమని, దైవభక్తికలిగివుండమని ఇదీ ఆయన్ప్రసంగాల్లోని ప్రధాన సూత్రం -భక్తివాదం. మంచి కంఠం, మంచి ధారణ, వివిధ భాషల పరిచయం ఆయన సొత్తు.

సంగీతంలేకుండా మధ్యమధ్య కీర్తనలతో తోలపాడినట్లుగాకుండా వచనంలో యివేవిషయాలను చెప్పివుంటే మనవాళ్ళు ఎట్లా రిసీవ్ చేసివుండేవారో? ఎట్లయితేనేం కనకైన వాక సాతరోలణిలో చెక్కుకపోయారు, జనాన్ని ఆకర్షించారు. ఈ మాత్రానికే ఆయన్ను వివేకానందుడని, భారతీయాధ్యాత్మిక మహర్షివంగవుడని ఆకాశాని కెత్తనవసరంలేదు. మొత్తంమీద తోలొట్టి వెళ్లారేకాని జాగృతి కల్గించలేదనేది వేరుగా చెప్పనక్కరలేదు.

కేశవదాస్‌జీ వ్రబోధించిన 'భగవన్నామ స్మరణ' వాదం అవినీతిపరులకు ఆయుధంగా వనికొస్తుందేమో ననిపిస్తున్నది. చేసేవి శివపూజలు, దూరేవి దొమ్మరిగుడిసెలు— అన్నట్టుగా ఎన్ని పాపాలైనా చెయ్యి. దొంగమార్కెట్‌పోపిడీ లెన్నయినా చెయ్యి; చింతవపాలేదు, రోజూ కాసేపు భగవన్నామస్మరణ చేశావంటే అన్నీ నర్దుకపోతాయి, ముక్తిపొందుతావని వారికి పూరట కల్గించినట్లు తోస్తుంది. ఆ విధంగా ఇదివాక ప్రమాదకరమైన ప్రబోధమేనను కోవల్సి వస్తున్నది.

హేతువాద ప్రకారంగా నేడు మనకు కావల్సింది వ్యక్తివాదం కాదు, సాంఘిక వాదం. వ్యక్తుల దుర్భావాలవల్లనే నేటి మన సంఘం అధోగతిలో వుందని అవి మారితే అదీ మారుతుందని భావించేందుకన్నా నేటి మన సాంఘిక-ఆర్థిక-రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా మనజాతి మనః ప్రవృత్తి వుందనే గుర్తింపు అవసరమేమో.

ఎన్నన్నా ప్రజ్ఞావంతుడు కేశవదాస్‌జీ. ఏమైతేనేం, కేశవదాస్‌గారు ఇన్నిరోజులు ఇంత తియ్యగా భగవన్నామస్మరణచేసి అడగకుండానే నెల్లూరు ధనాఢ్యులనుండి తలా నూటపదహార్లు చొప్పున మొత్తం 6 7 వేలరూపాయలు సేకరించుకపోగలగడం సామాన్యమైన విషయమా? మొత్తానికి కేశవదాస్‌గారు వాక 'మిని-మహాత్మ'గా నెల్లూరువారిచే పరిగణింపబడ్డారు.

' ' '

ఇప్పుడున్న నెల్లూరు పత్రికలు చాలవన్నట్టు జిల్లా జనసంబంధకాల శాఖ సమాచారశాఖవారు ఎట్టకేలకు వొకపత్రికను వెలువరించారు. పేరు 'పినాకిని'. లేంపేలఅదర్శాగ్రాలగలగలలులేకుండా సంసారపక్షమైన పేరే. ప్రభుత్వం పత్రిక నడిపితే ఎట్లావుంటుందో ఇదీకట్లానేవుంది.

రాష్ట్రస్థాయిలో సమాచారశాఖ ఆధ్వర్యంలో మన ప్రభుత్వం నడుపుతున్న గరీబవు 'ఆంధ్రప్రదేశ్' పత్రికకు జిల్లాస్థాయి 'పుత్రిక'గా ప్రస్తుతానికి కాన్త నజీవంగానే కనపడుతున్నపత్రిక ఈ నెల్లూరు 'పినాకిని'.

వ్యాసాలు చాలామటుకు ముసాయిదాలుగాఅధికారనివేదికలుగావున్నావత్రిక మొత్తంమీద కొంత 'ప్లానింగ్'గానే వుంది. ఉన్న స్థానిక పత్రికలు అధికభాగం రాజకీయాలకు, ముఖ్యంగా ముఠా రాజకీయాలకు, అంకితమైపోయి ఇతర విషయాలను పట్టించుకోవల్సి నంతగా

—కొరవ 12 వ పేజీలో

నెల్లూరు సబ్ జడ్జిగారి కోర్టులో

E P. 6/68. O. S. 34/66. 1st Addl. C. C. C. Hyderabad.
Krishna Sales and Service per Managing Director
Shanta Rameswara Rao ... —వాది.
Manohar Agencies Nellore & another—ప్రతివాదు్లు.

యిందువల్ల తెలియజేయడ మేమనగా:—

యిందుక్రింద వివరించిన షెడ్యూలు దాఖలా ప్రతివాదుల తాలూకు ఆస్తిని పై కోర్టువారివల్ల 24-11-69 తేదిన పగలు 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బహిరంగముగా యాలము వేయబడును.

షెడ్యూలు:—

నెల్లూరు రి. డిస్ట్రిక్టు యిలాగా, ముత్తుకూరు సబ్ రిజిస్ట్రారుకు చేరిన, నెల్లూరు తాలూకా, యీదగాలి గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవము గల భూములు - మాగాణిభూములు.

పట్టా నెం.	సర్వే నెం.	విస్తీర్ణం	హెక్టార్సు	డి. హో. కిమ్మతు	అమినా కిమ్మతు
99	182	యి 0—67 ట్లు	0 - 271	1400/-	3350/-
	185	యి 1—06 ట్లు	0 - 429	2000/-	5300/-
	219	యి 1—15 ట్లు	0 - 466	2800/-	5650/-
	221/2	యి 0 - 54 ట్లు	0 - 219	1100/-	2700/-
48	221/1	యి 1—38 ట్లు	0 - 559	2800/-	7000/-

—అల్లాడి సుబ్రహ్మణ్యం - వాది అడ్వకేటు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

నాయుడుగారు

మనమంత్రి శ్రీ చెంచురామానాయుడు గారు ప్రోగ్రాం ప్రకారం 12 తేది నెల్లూరు వచ్చారు. ఆరోజంతా నెల్లూరులో వున్నారు; సాయంత్రం టి. కాం. వారి నెహ్రూ జన్మదినోత్సవసభలో పాల్గొంటారు; తర్వాత కందుకూరుకు పోవచ్చు.

13 తేది ఈ విమర్శకుడు మునిసిపల్ టి. బి. కి పోయినపుడు, ఆ వర్గంవారంతా కిటకిట మంటుండినారు; నాయుడుగారు మాత్రం నిశ్చలంగా కుర్చొనివుండినారు. ఏదో రహస్యమంతనాలున్నట్లుండినాయి; బహుశా బ్యాంకు ఎన్నికల వ్యవహారంగా వుండవచ్చు.

దుష్టశ్రీమాదిదూరంగా పొమ్మన్నట్లు, ఈ పాత్రికేయుడు అడుగుపెట్టే సరికి, అందరూ నిష్క్రమించి, మంత్రిగారితో ఏకాంతసేవకు అవకాశం కల్గించారు. కలుసుకున్నాను కాబట్టి, ఏదో అడగాలగాబట్టి, వ్యవసాయ ఇహిష్కృతిపై నాయుడుగారి అభిప్రాయం అడిగాను; వారు బిన్నారు. ఈ వాతావరణంలో వినడంకాక, ఏమిచెప్పగలరు?

కొత్తజిల్లావిషయం అడుగగా, బహుశా జనవరి 1 తేది ప్రారంభోత్సవం వుండవచ్చునన్నారు. ఇంతవరకు నిర్ణయం జరగలేదు; ఒంగోలుజిల్లా రావడంమాత్రం ఖాయమని వారన్నారు. కందుకూరు డివిజనంతా అటు ఒంగోలుకు పోవడమో, ఇటు నెల్లూరులో వుండడమో జరగాలనేది తన అభిప్రాయమని నాయుడుగారు చెప్పారు. అంటే కందుకూరు తాలూకాను డివిజనునుండి విడదీయగూడదనేది వారి నిశ్చితాభిప్రాయం. కందుకూరు తాలూకాను నెల్లూరు జిల్లాలోనే వుంచాలని కోరుతూ శ్రీ డిబి కొండయ్యచౌదరి ఇచ్చిన నివేదిక, జి. ప. చేసిన తీర్మానం విషయం నాయుడుగారి దృష్టికితేగా, 'ఇద్దారా' 'జేశారా' అన్నారేకాని, ఇంకేమి వెలిబుచ్చలేదు.

అప్పటికే అరగంట అయింది; వచ్చేశాను!

. . .

కందుకూరు తాలూకాను ఒంగోలులో చేరకుండా చేయాలనే రాజకీయ 'కుట్ర' ఒకటి వున్నట్లుంది. ఆ కుట్ర మన జిల్లాది కాదు కాని; దాని నీడమాత్రం జి. ప. తీర్మానంలో, కొండయ్యగారి నివేదికలో కనపడుతుంది. ఏమైనా ఆ డివిజన్నంతా ఎక్కడైనా ఒకటిగా వుంచడం న్యాయంకాని; చీల్చడంమాత్రం సమర్థింపలేని విషయం. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో రాజకీయ ఆలోచనలకు తావివ్వరనే ఆశిస్తాము.

బ్రేక్‌ఫాస్ట్

కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి గౌరవార్థం జి. కాం. అధ్యక్షుడు శ్రీ శ్రీ మేగోరె 8 తేది వుదయం బ్రేక్‌ఫాస్ట్ చేశాడు. శ్రీ ఆనం సంజీవరెడ్డి ఆర్.డి.ఆర్. ప్రభృతులనేకులు పాల్గొన్నారు.

ఉపన్యాసాలేమీలేవుకాని; ప్రధాని ఇందిరమ్మ విచ్ఛిన్నకర రాజకీయాలపై శ్రీ మాగుంట రాఘవరెడ్డి విరుచుకపడ్డాడు. నవంబరు 1 తేదితో ఆయనా స్వతంత్రుడయ్యాడు కాబట్టి, నిర్మొగమాటంగా మాట్లాడాడు. రఘునాథరెడ్డిగారికి ఈ మాటలు ముల్లులవలె వుండినవేమో; బోరగా కొరగా చూస్తూ వూరుకుండిపోయారు!

నిరుద్యోగానికి యువకుని బలి!

ట్రంకురోడ్డు... హోటల్ గదిలో ఆర్. ఎస్. మణి అను తమిళ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. అతను 11 తేది రూము తీసుకున్నాడు; 12 తేది చనిపోయి వుండినాడు.

మూడేళ్లనాడు బి. ఎ. ప్యాసయినదాను వుద్యోగంకోసం తిరిగితిరిగి వేసారిపోయ్యాను; సిఫారసు లేనందువల్లను, లంచం ఇచ్చుకోలేనందువల్లను తనకు వుద్యోగం లభించలేదని అతను తమిళంలో వ్రాసిపెట్టిన కాయితంవల్ల తెలుస్తున్నది. తనకు నాఅనేవారెవ్వరూలేరని, వున్న తల్లికూడా గతించిందని, సోదరిమాత్రం వెయ్యి మైళ్ల దూరాన వున్నదని అతను వ్రాశాడు. అతను ఆంధ్ర, మద్రాసు ముఖ్యమంత్రులకుకూడా తనఫోటో జతపరచి కాయితం వ్రాసిపెట్టాడు. తనబొమ్మను పత్రికలలో ప్రకటించ చేయవలసిందని, దానివల్ల తన స్నేహితులందరూ తనమరణవృత్తాంతాన్ని తెలుసుకోగలరని అతను వెలిబుచ్చాడు. హోటల్ యజమానికి, పోలీసుకుకూడా పత్రాలు వ్రాసిపెట్టాడు. తాను వుద్దేశ్యపూర్వకంగానే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు, ఇందులో ఎవరికి ప్రమేయంలేదని అతను వ్రాశాడు. తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రార్థించినా ఫలితం కలుగలేదని, అందువల్ల తాను దేహయాత్ర చాలిస్తున్నానని మణి తిరుపతిప్రసాదం కవరుమీద వ్రాశాడు.

11 తేది వుదయం హోటల్‌లో చేరిన మణి సాయంత్రం నిద్రమాత్రలు మింగి, రూము తలుపులు బిగించుకున్నాడట. 12 తేది మధ్యాహ్నం పిల్చినా జవాబు లేనందువల్ల తలుపులు పగులగొట్టి చూచేసరికి మణి పడకమీద చనిపోయి పడుండినాడు. నిద్రమాత్రలవంటి విషపదార్థం తీసుకొని వుండవచ్చు నంటారు.

హృదయ విదారకమైన వృత్తాంతం ఇది. నిరుద్యోగరాక్షసి ఇటువంటియువకులు ఎందరిని బలిగొంటున్నదోగదా!

సంజీవరెడ్డి

మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి 17 తేది అర్ధరాత్రికి నెల్లూరుచేరుతారు; 18 సాయంకాలం తిరుపతికిపోయి, 19 సాయంత్రం నెల్లూరుచేరి హైదరాబాదుకు జి. టి. యెక్కుతారు.

బెయిల్ నిరాకరణ

శ్రీమతి శేషారత్నం హత్యకు సంబంధించి అరెస్టు గావింపబడిన ఆమె భర్త-అడ్వొకేటు వెంకటరత్నం పక్షంగా దాఖలు చేసుకోబడిన బెయిల్ పిటిషను జిల్లా సెషన్సు జడ్జి శ్రీ వెంకటరంగయ్యగారు విచారించి, బెయిల్ నిరాకరిస్తూ వుత్తరువు చేశారు-

—కొరవ 7 వ పేజీలో

హైదరాబాదులేఖ

(మొదటిపేజీ కొరవ)

నిమగ్నమై వున్నారు. వీరికి ఇతర విషయాలు పట్టించుకొనడం అంత సులువైనదీ కాదు, సాధ్యమైనదీకాదు.

ఢిల్లీ, ఢిల్లీ అ. భా. కా. సంఘం సమావేశానికి హాజరుకాబోతున్న రాష్ట్ర కాంగెస్ వాదుల సంఖ్య పెరిగేదే గనుక, మన రాష్ట్ర కాంగ్రెస్‌వాదుల్లో ఇంతమంది సోషలిస్టులావ ప్రేరితులు వున్నారని నాలోకివారికి చాలామందికి తెలియదు. ఢిల్లీకి సోషలిస్టు సిద్ధాంతాలను ప్రచారకులో కాంగ్రెస్ మహానాయకులు పోటీపడుతున్నారంటే నమ్మండి.

ఏమైనా నీలం సంజీవరెడ్డిగారు నాయకత్వం వహించబోయే ఆంధ్ర పోటీ కాంగ్రెస్‌కు కొత్తసభ్యులను కార్యకర్తలను అన్వేషించుకోవలసిందే.

ముఖ్యరాజకీయాల మూలంగాను, పదవీవాంఛ మూలంగాను పలువురు కాంగ్రెస్‌వాదులు ముఖ్యమంత్రి- అంటే ఇందిరాగాంధీ, కాంగ్రెస్‌లోనే వుండి పోతున్నప్పటికీ ఇటీవలి కాంగ్రెస్ వృద్ధ కాంగ్రెస్‌వాదులకు ఇందిరమ్మ కమ్యూనిస్టులతో చేతులు కలపుతూవుండడం ఏమంత మనశ్శాంతి కలిగించడంలేదు. పైకి ప్రకటించకపోయినా వారు పడుతున్న మథనం దాచినా దాగడంలేదు.

ఇలా సోషలిస్టు ప్రవాహంలోపడి కొట్టుకోపోకుండా ధైర్యంగా నిలస్తున్నవారిలో టి. సి. కొండయ్యగారుకూడా వున్నారు. ఈ ఢిల్లీ అ. భా. కా. సం. సమావేశం రిక్విజిషను నోటీసుపై సంతకం పెట్ట నిరాకరించారు. భవిష్యత్తులో ఏం చేయదలచారో చూడవలసివుంది.

——

తిరుమల తిరుపతి దేవస్థానము, తిరుపతి

శ్రీ వెంకటేశ్వర డైరీఫారం, తిరుపతి

వేలం అమ్మకము

దిగువ పశువులు ఎట్టి వారంట్లు లేకుండ టి. టి. డి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచేగాని, వారివల్ల అధికారం పొందినవారిచేగాని ఉదయం 9 గంటలకు ప్రారంభించి 1969 నవంబరు 26, 27 తేదులలో బహిరంగ వేలములో అమ్మబడును.

1.	హరియానా ఆవులు, దూడలు, కోడెలు	12
2.	సింధీ ఆవులు, దూడలు, కోడెలు	30
3.	జెర్సీ ఆవులు, దూడలు, కోడెలు	5
4.	ముర్రా బర్రెలు, దున్నలు	10
5	వర్ణన పశువులు	33

అమ్మకపు పూర్తి వివరములు తిరుపతిలోని యస్. వి. డైరీఫారం సూపరింటెండెంటు నుండి తెలుసుకొనవచ్చును.

ఎం. చంద్రమౌళిరెడ్డి ఎం. ఎ; ఐ. ఎ. యస్.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. టి. టి. డి - తిరుపతి.

నెల్లూరు జిల్లాపరిషత్-ఉద్యోగములకు-ప్రకటన

7వ పేజీ కొరవ

1	2	3	4	5	6
9.	హిందీ పండితులు గ్రేడు II	రూ. 100-5-150	డిటో	ఓరియంటల్ టైటిల్ (అకడమిక్ క్వాలిఫికేషన్స్) (1) మద్యమ (విశారద) ఉత్తమ (సాహిత్య) (హిందిసాహిత్య సమ్మేళన్, అలహాబాద్) లేక (2) బి. ఏ. లేక బి. ఓ. యల్. (ఏ యూనివర్‌సిటీ అయినను) విత్ హింది సబ్జెక్టు లేక (3) భాషాప్రవీణ టైటిల్ (హింది) ఆఫ్ ఆంధ్ర యూనివర్శిటీ లేక (4) రత్న (రాష్ట్రభాషా ప్రచారక్ సభ (వార్ధా) లేక (5) ప్రవీణ (దక్షిణభారత్ హింది ప్రచారకసభ-మద్రాసు) లేక (6) సాహిత్య అలంకార్ (హిందీ విద్యాపీఠ, దేవగర్) లేక (7) పండిత్ (మహారాష్ట్ర భాషాసభ, పూనా) లేక (8) విద్వాన్ (హింది ప్రచారకసభ, హైదరాబాదు) లేక (9) సేవక్ (గుజరాత్ విద్యాపీఠ, అహమ్మదాబాద్) మరియు ట్రైనింగ్ క్వాలిఫికేషన్సు:- (1) బి. ఇడి; లేక బి. టి; లేక డిప్లొమా Education of any Indian university లేక (2) ప్రచారక్ డిప్లొమా ఆఫ్ దక్షిణభారత్ హింది ప్రచారకసభ, మద్రాసు లేక (3) హిందీశిక్షక్ డిప్లొమా ఆఫ్ హైదరాబాద్ హింది ప్రచారకసభ (Awarded upto 1961—62) లేక (4) పండిట్స్ ట్రైనింగ్ సర్టిఫికేట్ (Senior or Junior Grade) లేక (5) సెకండరీ గ్రేడు, T. T. C. or సీనియర్ or జూనియర్ బేసిక్ ట్రైనింగ్ సర్టిఫికేట్ or హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడు T. T. C.	2
10.	రోడ్డు రోలర్ డ్రైవర్లు	రూ. 65-2½-95	18 సం॥ నిండి 33 సం॥ లోపుగా వుండవలెను.	1939 సం॥పు మోటారువెహికల్స్ చట్టము క్రింద హెవీ మోటారువెహికల్సు (రోడ్డురోలర్) నడపుటకు తత్సంబంధమైన అధికారులచేత లైసెన్సు పొంది 2 సం॥ల లోపం చని అనుభవము పొందియుండవలెను.	1
11.	టెక్నికల్ మేస్త్రీలు	రూ. 75 లు.	19 సం॥ పైన 26 సం॥ లోపుగా వుండవలెను.	A. Pass in the Lower grade in Govt. Technical Examination at least in the following subjects:- (i) Geometrical Drawing, (ii) Building Drawing and Estimating, (iii) Free hand outline and model drawing: OR Completed S S. L. C; with a pass in Engineering included as a special subject in the bifurcated course in Secondary Schools.	10

—(సం) ఎం. సెబాస్టియన్‌రాజు—సెక్రటరి.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

అంతర్ కళాశాల క్రీడోత్సవాలు

వెంకటేశ్వర విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల క్రీడోత్సవాలు రేపు 16 నుండి 25 తేది వరకు విద్యానగర్‌లో జరుగుతాయి. ఈ ఉత్సవాలకు 16 తేది ఉదయం 8 గంటలకు అటవీమంత్రి శ్రీ సి. రాజ నరసింహ ప్రారంభోత్సవం జరుపుతారు.

క్రీడోత్సవాలలో పాల్గొనువారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయబడినవని ప్రిన్సిపాల్ డాక్టరు విలియమ్స్ తెలియజేస్తున్నారు.

కనిగిరి రిజర్వాయరు— గడువు పొడిగింపు

కౌన్సిల్ పద్ధతి ప్రవేశంపై ఆక్షేపణలు సూచనలకు అనుమతింపబడిన గడువును నవంబరు 30 తేది వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నుండి తనకు ఈరోజే (14తేది) వర్తమానం వచ్చినట్లు శాసనసభ్యుడు శ్రీ స్వర్ణ వేమయ్య తెలియజేస్తున్నారు. శ్రీ మాధవరావుకు కూడా ప్రభుత్వం నుండి ఇటువంటి వర్తమానమే వచ్చింది. ఈ గడువు ఇదివరలో అక్టోబరు ఆఖరువరకు మాత్రమే పొడిగింపబడి వుండినది.

వెటర్నరీ డాక్టర్లు

నెల్లూరు జిల్లా వెటర్నరి అసిస్టెంటు సర్జనుల సంఘసమావేశం డాక్టరు షెరిఫ్ అహమ్మద్ అధ్యక్షతన జరిగింది. వెటర్నరీ అసిస్టెంటు సర్జనులకు గజిటెడ్ హోదా యిచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెల్పుతూ సంఘానికి షెరిఫ్ అహ్మద్‌ను అధ్యక్షుడుగాను బి. మల్లికార్జునంను ఉపాధ్యక్షుడుగాను, వి. సుబ్రహ్మణ్యంను కార్యదర్శిగాను, గోలి వెంకటేశ్వర్లును కోశాధికారిగాను ఎన్నుకుంటూ తీర్మానించారు.

సెంట్రల్ బ్యాంకు

జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎలక్షన్లు దగ్గరబడ్డాయి. దాదాపు 30 లక్షల రూపాయల 'పాడుబాకీల'తో, బకాయిలతో బ్యాంకు బాగా దిక్కుదిక్కు పోయి స్వాహాకారంతో శల్యమైవున్నా పోటీలకు మాత్రం ఎగబడుతున్నారు. ఏం పద్ధతిరందో ఏమో. కాంగ్రెసులోని రెండు ముఠాలవారు—బి. కాం., బి. వ. ముఠాలు ఈ ఎలక్షన్ సన్నాహాల్లో వున్నారు.

మొన్న 10 తేది వివిధ తాలూకాల నుండి సొసైటీల డెలిగేట్ పత్రాలకు కూడా ఏ వర్గానికావర్గంవారు వచ్చి బ్యాంకులో దాఖలు చేసుకున్నారు. 20 తేది నామినేషన్లు; 22 తేది ఉపసంహరణలు; డిసెంబరు 1 తేది ఎలక్షన్ - స్టేలు లేకుండా వుంటేనే అనుకోండి!

అధ్యక్షస్థానానికి బి. వ. వర్గీయుల తరపున ఆనం వెంకటరెడ్డిగారు వుండనే వున్నారు; బి. కాం. వర్గీయుల తరపున రేబాల దశరథరామరెడ్డిగారంటున్నారు.

చలికాలానికి
ఉలను స్వెట్టర్లు
మఫ్లర్లు
పిల్లల ఉలన్‌సూట్లు
వచ్చియున్నవి.
★★★
సిటీడ్రెస్‌హౌస్
ట్రంకురోడ్డు—నెల్లూరు
444

నెల్లూరు జిల్లాపరిషత్—ఉద్యోగములకు—ప్రకటన

ఆర్. సి. నెం. ఎ4-405/69 తేది 13-11-69.

నెల్లూరు జిల్లాపరిషత్తు యాజమాన్యములోను మరియు పంచాయతీలలోను పనిచేయుటకు ఈ క్రింద వివరించిన ఉద్యోగములకు 22-11-69 తేది సాయంత్రము 5 గంటల లోపుగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఆయా ఉద్యోగములకు నిర్ణయింపబడిన వయఃపరిమితి, విద్యార్హతలు కలవారు మాత్రమే దరఖాస్తులు పెట్టుకొనవలయును. అట్టివారిని పిలిచినప్పుడు వారి స్వంత ఖర్చులతో నెల్లూరు జిల్లాపరిషత్తు సెలక్షన్ కమిటీ యెదుట ఇంటర్వ్యూకు హాజరు కావలయును.

దరఖాస్తులు ఈ క్రింద నమూదు చేయబడిన ఫారములో తెల్లకాగితము అరఠావుసైజుమీద వివరములు పూర్తిచేసి పంపవలయును.

దరఖాస్తు ఫారము:—

"............................ఉద్యోగమునకు దరఖాస్తు".

ఉద్యోగము పేరు వ్రాయవలయును.

(1) దరఖాస్తుదారుని పేరు పూర్తి
(2) తండ్రిపేరు.
(3) ప్రస్తుత నివాసము.
(4) శాశ్వత నివాసము.
(5) పుట్టినతేది — స్థలము.
(6) విద్యార్హతలు: (1) జనరల్ (2) ప్రొఫెషనల్.
(7) కులము - తరగతులు.

షెడ్యూలు కులము—షెడ్యూలు జాతులు గవర్నమెంటువారిచే నిర్ణయింపబడిన జి. వో. యమ్. యస్. నెం. 1880 రు.

29-7-1966 తేది వెనుకబడిన జాతులకు చెందియుండిన వాటి వివరములు మాత్రం.

(8) గడచిన 5 సంవత్సరములలో అభ్యర్థి ఒక సంవత్సరము కంటె మించి నివసించిన ప్రదేశము వాటి పూర్తి చిరునామా.

(9) యిదివరలో యేదైన ఉద్యోగము చేసియుండిన యెడల వాటి వివరములు

(10) దరఖాస్తు రుసుము రూ. 5/- లు చెల్లించిన యెడల, చెల్లించిన చలాను నెంబరు, తేది, యెక్కడ జమకట్టినది వాటి వివరములు దరఖాస్తు రుసుము చెల్లించని యెడల దానికి కారణములు.

దరఖాస్తుదారుని సంతకము.

ప్రతి దరఖాస్తు ఈ క్రింద వివరింపబడిన పత్రములు కలిగియుండవలెను.

(1) వయస్సు విద్యార్హతలు, తదితర యోగ్యతలను ధృవపరచు పత్రముల యొక్క నకళ్ళను గజిటెడ్ఆఫీసరువారిచే అటెస్టుచేయించి జతపరచి పంపవలెను. ఇంటర్వ్యూకాలమునందు అసలు యోగ్యతాపత్రములు చూపవలయును.

(2) దరఖాస్తు రుసుము రూ. 5/- లు నెల్లూరు జిల్లాపరిషత్తు ఫండుకు, నెల్లూరుజిల్లాలోని యే ప్రభుత్వ ఖజానాలోనైన చెల్లించి, సదరు చలానాను దరఖాస్తుకు జతపరచి పంపవలయును. యితర జిల్లాలకు సంబంధించిన దరఖాస్తుదారులు పై రుసుమును ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా నెల్లూరు జిల్లాపరిషత్తు సెక్రటరీవారిపేర చెల్లించి సదరు పోస్టలు ఆర్డరును జతపరచి పంపవలయును. దరఖాస్తు రుసుము యెట్టి కారణములచేతగాని వాపసు యివ్వబడదు.

(3) షెడ్యూలు కులములకు, షెడ్యూలు జాతులకు చెందిన అభ్యర్థులు మాత్రము పై దరఖాస్తు రుసుము చెల్లించనవసరములేదు. కాని అట్టివారు షెడ్యూలు కులములకు లేదా షెడ్యూలు జాతులకు చెందుదురని ధృవపరచు "కమ్యూనిటీ సర్టిఫికేటు" రెవెన్యూ డిపార్టుమెంటు తహసీల్దారు హోదాకు తక్కువగాని అధికారినుండి పొంది సదరు ఒరిజినల్ సర్టిఫికేటును దరఖాస్తుతో జతపరచి పంపవలయును.

పైన తెలియజేయబడిన విధముగా దరఖాస్తులను నెల్లూరు జిల్లాపరిషత్తు సెక్రటరీవారిపేర 22-11-69 తేది సాయంత్రము 5 గంటల లోపుగా నెల్లూరు జిల్లాపరిషత్తు కార్యాలయమునకు చేరునట్లు పంపుకొనవలయును.

అసంపూర్తి దరఖాస్తులు, సకాలములో చేరని దరఖాస్తులు, అటెస్టుచేయబడని నకళ్ళు కలిగిన దరఖాస్తులు దరఖాస్తురుసుము చెల్లించం లేదా కమ్యూనిటీ సర్టిఫికేటు జతపర్చని దరఖాస్తులు, యోగ్యతారహితమైన దరఖాస్తులు నిరాకరించబడును. నిరాకరించబడినట్లు అభ్యర్థులకు తెలియజేయుట జరుగదు. యిందు విషయమయి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

జిల్లాపరిషత్తు సెలక్షను కమిటీచే సెలక్టుకాకుండా ఎంప్లాయిమెంటు ఎక్చేంజి ద్వారావచ్చి జిల్లాపరిషత్తు సంస్థలలోగాని, పంచాయతి సమితిలలోగాని ప్రస్తుతము తాత్కాలికముగా (Temporary) గా పనిచేయువారుకూడ దరఖాస్తులు పై విధముగా పంపుకొని సెలక్షను కమిటీచే సెలక్టు కాబడవలయును.

ఒక ఉద్యోగమునకు సెలక్టు కాబడిన అభ్యర్థికి సెలక్షనుతేది లగాయతు ఒక సంవత్సరము లోపుగా ఉద్యోగములో నియామకము కానియెడల సదరు అభ్యర్థులు తమ సెలక్షనును కోల్పోవుదురు.

వరుస నెం.	ఉద్యోగము పేరు	జీతము స్కేలు	1-7-1969 తేదిన వయఃపరిమితి	విద్య తదితర అర్హతలు	కేటాయింపబడిన ఉద్యోగముల సంఖ్య
1.	ఎల్. జి. అసిస్టెంటులు:				
	(i) లెక్కలు	రూ. 130-5-155-7½-200-10-250 పైస్కేల్లో మూడు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు అనగా రూ. 145 తో ప్రారంభింపబడును.	18 సం॥ నుండి 55 సం॥ మించకుండా యుండవలెను.	బి. ఏ. (లెక్కలు) మరియు బి. యిడి.,	5
	(ii) సైన్సు	డిటో	డిటో	బి. యస్. సి. మరియు బి. యిడి.,	2
	(iii) సోషల్‌స్టడీస్	డిటో	డిటో	బి. ఏ. మరియు బి. యిడి.,	3
2.	డ్రాయింగ్ టీచర్లు	రూ. 80-4-100-5-150	డిటో	ఫ్రీ హాండు అండ్ ఆవుట్‌లైన్ మాడల్ డ్రాయింగ్ హయ్యరుగ్రేడు మరియు జి. టి. సి.	5
3.	ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్లు హయ్యరుగ్రేడు	రూ. 110-4-130-5-150-7½-180	డిటో	ఫిజికల్ ఎడ్యుకేషన్ యందు హయ్యరు జి. టి. సి. పొంది యుండవలెను.	1
4.	కుట్టు టీచర్లు (స్త్రీలు)	రూ. 80-4-100-5-150	డిటో	సూయింగ్ (Sewing) మరియు నీడిల్‌వర్క్సు (Needle works) యందు హయ్యర్‌గ్రేడు మరియు జి. టి. సి. పొంది యుండవలెను.	3
5.	తెలుగు పండితులు గ్రేడు I	రూ. 130-5-155-7½-200-10-250 పై స్కేల్లో 3 అడ్వాన్సు ఇంక్రిమెంట్లు అనగా రూ. 145 లతో ప్రారంభింపబడును.	18 సం॥ నుండి 55 సం॥ మించ కూడదు.	ఓరియంటల్ టైటిల్:— (1) భాషాప్రవీణ (ఆంధ్ర యూనివర్సిటీ) లేక (2) విద్వాన్ (శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ) లేక (3) బి. ఓ. యల్. (ఉస్మానియా యూనివర్సిటీ) లేక 4) బి.ఏ. తెలుగుమెయిన్ మరియు ట్రైనింగ్ క్వాలిఫికేషన్సు:- (1) పండిట్సు ట్రైనింగ్ లేక (2) బి. ఇడి., లేక (3) బి. టి. లేక (4) సెకండరి గ్రేడు లేక (5) హయ్యర్‌గ్రేడు ట్రైనింగ్.	2
6.	తెలుగు పండితులు గ్రేడు II (Fully qualified)	రూ. 100-5-150	డిటో	డిటో	45
7.	తెలుగు పండితులు గ్రేడు II (Mere oriental title)	రూ. 100-5-135	డిటో	ట్రైనింగ్ క్వాలిఫికేషను లేకుండ పై తెలిపిన ఓరియంటల్ టైటిల్ క్వాలిఫికేషను కలిగి యుండవలెను.	
8.	సంస్కృత పండితులు గ్రేడు II (Fully qualified)	రూ. 100-5-150	డిటో	సంస్కృతములో ఓరియంటల్ టైటిల్ మరియు పండితుల ట్రైనింగ్ లేక దానికి సమానమైనది. ఓరియంటల్ టైటిల్సు:— (1) శిరోమణి (వెంకటేశ్వర) (2) విద్యాప్రవీణ (ఆంధ్ర).	2

—కొరవ 6వ పేజీలో

రైతుసోదరులకు
కావలసిన విత్తనములు

నేషనల్ సీడ్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ వారి సర్టిఫైడ్ విత్తనములు జయ, పద్మ, I. R. 8 CSH-1, స్వర్ణ (జొన్న) హైబ్రిడ్ సజ్జ HB3, HB4 కూరగాయల విత్తనములు మావద్ద దొరకును.

డిస్ట్రిబ్యూటర్సు:-

M/s డి. సి. ఏ. కృష్ణమూర్తి నాయుడుపేట.

హుజూర్నగర్ జిల్లామునసబ్ కోర్టులో
E. P. No. 27 of 1969.

O. S. No. 203 of 1968.
on the file of D.M.C. Gurujala

పై ఇ. పి. లో ఈ క్రింద వివరించిన ప్రతివాది తా॥ ఆస్తి పై కోర్టువారి యెదుట 20-12 69 తేదిన పగలు 11 గంటల నుండి బహిరంగముగా వేలంవేయబడును.

షెడ్యూలు:-

నల్లగొండజిల్లా, హుజూర్నగర్ తా॥ హుజూర్నగర్ సబ్‌రిజిస్ట్రారుగారి ఇలాకా, రఘునాధపాలెం గ్రామములోని సర్వే నె 58 రు మి బాపతు ఎ 8-80 గుంటలు మెరక భూమి - దీని హద్దులు: [తూ-ద] మాచం గోవిందయ్య భూమి [ ] జక్కి రెడ్డి నాగిరెడ్డి భూమి [ఉ] మామం సుబ్బయ్య భూమి

—యం. యం. నరశింహారావు, వాది అడ్వకేటు.

నెల్లూరు సబ్ కోర్టులో
O. S. No. 30 of 1969.

రావర్ల జయరామయ్యచౌదరి —వాది.
తోటపల్లి రామానాయుడు —ప్రతివాది.

తోటపల్లి రామానాయుడుగారికి:-

ఈ నెంబరున వాది ప్రతివాదిమీద దావా ప్రాంసరినోటు అసలు ఫాయిదాలు రాబట్టుకొనుటకు దావాచేసి దరిమిల్లా నీ తాలూకు పైకము జప్తిచేయమనికోరి ఐ. ఎ. నెం. 851/69 రు పిటీషను మీద మరియు సదరు దావా నోటీసులు యెన్నిసార్లు కట్టిన జారీకానందువలన పై కోర్టువారు ఇస్తిహారు ద్వార నోటీసులు జారీచేయమనికోరి నీకు నోటీసు ఇవ్వటం వాయిదా 8-12-69 తేదీకి వేసియున్నది. ఆ రోజు పై కోర్టుకు పగలు 10 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షములో తీర్మానించబడును.

—యం. మల్లికార్జునరావు, వాది అడ్వకేటు.

కర్నూలు డి॥ జడ్జిగారి కోర్టులో
O. P. No. 6 of 1969.

(1) యాపూరి యల్లమ్మ (2) యాపూరి పాండురంగస్వామి (3) యాపూరి సత్య నారాయణ .... —అర్జీదారులు.
తుంగభద్ర యిండస్ట్రియల్ లిమిటెడ్, కర్నూలు, చిత్ యిస్సు రిజిస్టర్డు ఆఫీసు, 14, రాదబజారురోడ్ - కలకట
... —రెస్పాండెంటు.

ఈ నెంబరులోని అర్జీదార్లు చనిపోయిన యాపూరి వెంకటసుబ్బయ్యశెట్టికి వార్సులు అన్ని, కోర్టులో సర్టిఫికేట్ సర్టిఫికేటు యివ్వవలయునని అర్జీదార్లు అర్జీ దాఖలు చేసినందున అందువిషయమై యెవ్వరికైనా ఆక్షేపణవున్నయెడల పై కోర్టువారియెదుట 21-12-69 తేదిన పగలు 10 గంటలకు హాజరై వారి ఆక్షేపణ తెలుపుకోవలెను.

—యం. వెంకోబరావు, అర్జీదార్ల అడ్వకేటు - కర్నూలు.

'ముత్తోప' వివాదం
సమాప్తాధ్యాయం

శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి

(గతసంచిక తరువాయి)

11. 'తలఁతుమ్'

నేను,- 'సఖుడా' (=సఖుడవు)వంటి వ్యావహారికప్రయోగములు ప్రాచీనకావ్యములలో కలవని చెప్పి, అందుకు ఉదాహరణగా, శతకంఠరామాయణమునుండి "తెత్తుమ్" (3-84) అను ప్రయోగమును, రెట్టమత శాస్త్రమునుండి "తలఁతుమ్" (1-6) అను ప్రయోగమును చూపినాను.

వారు,- అది శాబ్దాదంశ్యమనె:- తెలిసితెలియనివాట ఒకటి అని, ఈక్రింది విధముగా ఆక్షేపము తెలిపినారు.

"తలఁతుము- అనటకు 'తలఁతుమ్' అను ప్రయోగముకలదని పద్య ముదాహరించినారు. ఆ శాస్త్రములో ఆ ప్రయోగము మృగ్యము. (వావిళ్ళవారిది-1926) నాదగ్గరమున్న ప్రతిలో, ఆ పద్యములో గాని, అసలా పుస్తకము మొత్తములో గాని అప్రయోగమే లేదు" అని ఆక్షేపము.

ఆక్షేపము అపరిశీలకతాప్రయుక్తము. ఆక్షేపములోని అవకతవకలు- ఒక్కొక్కటిగా వివరిస్తాను.

1. నేనా ప్రయోగము, 1-6 పద్యములో ఉన్నదన్నానుగాని, ఆశాస్త్రములో ఉన్న దనలేదు; ఆ పుస్తకములో ఉన్న దనలేదు.- కనుక, "ఆశాస్త్రములో మృగ్య" మనుటయు, "ఆ పుస్తకము మొత్తములో లే" దనుటయు వ్యర్థ ప్రసంగము.

2. శాస్త్రము, పుస్తకము- ఒకటి రెండుకావు. కావున రెండుగా పేర్కొనుట అజ్ఞత.

3. వారిదగ్గరనున్న ప్రతిలో- ఆపద్యములో- ఆ ప్రయోగము లేకపోతే, అందున్న ప్రయోగ మేదో చెప్పవలె. అది చెప్పక "ఆ ప్రయోగమే లే" దనుట ప్రయోగవిచారణ పద్ధతి తెలియమికి దృష్టాంతము.

ఇదీ వారి ఆక్షేపవు వాలకము. వారూ పండితులే! వారూ విమర్శకులే! వారూ ఆక్షేపకులే!!

వారియొద్ది ప్రతిలో- 'తలఁతుగా' అని యున్నదేమో? వుంటే, ఆ పాఠము తప్పు. ఎందువల్ల ననగా: ఆమాట అన్న కవులు- ఇద్దరు. కాబట్టి, క్రియ - 'తలఁతుమ్' (=తలఁతుము) అని బహువచనములో వుండవలె. 'తలఁతుగా' అని ఏకవచనములో వుండరాదు.

నాయొద్దనున్న 1964 వావిళ్ళ ప్రతిలో,- "కట్టరయ్యఁ దలఁతుం దాత్ప్ర'ఁ మింపొందఁగ" అన్నదే పాఠము. ఆ కవులకు 'తలఁతుమ్' అను ప్రయోగము సమ్మతమే. ఆ ప్రయోగము క్రిందనే, 'అభినుతింతుము' అను క్రియను "అభినుతింత్కు" అని ప్రయోగించియున్నారు.

"యజ్వ నా శంభుదాముని నభినుతింత్కు సంస్కృతాంధ్రకవిత్వ విశారదులము" (1-6)

ఇక్కడను, వారిప్రతిలో 'అభినుతింతు' అని యేకవచనపాఠమే వున్న దేమో? వుంటే, అదియును తప్పే.

12 'తెనుఁగించెదను'- 'వివరించెద'

'తలఁతుగా- అను ఏకవచనపాఠమే సరియైనది'- అను తమ వాదమునకు ఆధారముగా, అట్టివే మరిరెండు చూపుచూ వా రిట్లు వ్రాశారు.

"నేను చూచిన (రె. శా) ప్రతిలో, మొదటి సీసపు పెత్తుగీతిలో- .... అర్థదయము తెలిసి కృతియొనర్చిన రెట్ట మతము నేను వేడ్కఁ దెనుఁగించెదను మీకు...' అని యున్నది. మరియు 'వివరించెద' అని (ఉత్తమ పురుష క్రియ) రెండుచోట్ల వాడబడినది. (2-33; 4-69) గ్రంథాంతమున మాత్రము అయ్యన భాస్కరార్యకవివర్యులు... ఒనర్చిరి (5-78) అని యున్నది" అని వారి వ్రాత.

గ్రంథాంతమున "ఒనర్చిరి" అని బహువచనము వాడిన ఆ 'కవివర్యులు' గ్రంథములో, ఏకవచనము వాడినట్లు బండివారు భావించుట అవిమృశ్యకారిత్వము.

గ్రంథకర్త లిద్దరని తెలిసిన తరువాతనైనను, ఏకవచన పాఠములు తప్పులని గ్రహించలేక పోవుటయు అవిమృశ్య కారిత్వమే.

నేను చూచిన ప్రతిలో, -ఎత్తుగీతిలో -"మేము వేడ్కఁ దెనుఁగించెదము మీకు" అనియు, తక్కిన రెండుచోట్లను -"వివరించెదము" అనియు బ. వ. పాఠములే వున్నవి. అవే సాధుపాఠములు.

మరియు, కృతికర్త ఒక్కడే కావున, బండివారి ప్రతిలోని 'మీకు" అను పాఠము తప్పు. నా ప్రతిలోని "నీకు" అను పాఠము ఒప్పు.

తమ ప్రతిలోని పాఠములు తప్పులైనను, వారు, తమ ప్రతిలో ఉన్నది గనుక, అదియే ఒప్పు అనుట కుత్సితవాదము; వ్యాకరణ జ్ఞానములేని వాదము.

13 'ఉత్తమ పురుషక్రియ'

"నా దగ్గరి ప్రతిలో- 'తెనుఁగించెదను'; 'వివరించెద' అని ఉత్తమపురుష క్రియ వాడబడినది" అన్నారు బండివారు.

అందు వింతయేమి? విశేషమేమి? కవి తన్నుగురించి చెప్పుకొనునపుడు, ఉత్తమ పురుషక్రియ వాడక, మధ్యమ పురుషక్రియ వాడునా? లేక ప్రథమ పురుష క్రియ వాడునా? వ్యాకరణమున గొప్ప పండితులు గనుక, వారి కది వింతప్రయోగముగా కనబడినదేమోగాని, అందు వింత యేమియు లేదు. వారి వ్రాత తప్పు.

వారిది ఏకవచనపాఠవాదము గనుక, "నా ప్రతిలో, తెనుఁగించెదను, వివరించెద-అని యే కవచనక్రియయే వాడబడినది" అనవలె "ఉత్తమ పురుష క్రియ వాడబడినది" అనుట పొరపాటు.

పొరపాటంటే జ్ఞప్తికి వచ్చినది.-ఇట్లనే నే నింతకుముందు, ఒక సందర్భములో "పొరపా"టన్నందుకు వారు నామీద మండిపడి, నన్నాక్షేపించుటలో"అజ్ఞాన' శబ్ద మువయోగించినారు. అది వారి స్వభావము దానికి నా రేమి చేయగలరు? స్వభావము దురతిక్రమముగదా!

14 'కరవవచ్చినారు'

'సరిగా విచారించుకొనక ఆక్షేపించినారు' అనడానికి, "సరిగా... .... కరవవచ్చినారు" అని బండివారి ఇంకొక మాట.

అదియు వారి స్వభావము ననుసరించిన మాటే. భాషావివాదములో, కరవవచ్చినారు, మొరిగినారు-మొదలగు విహ్వపు మాటలను సహృదయత, సంస్కారము వలవా రెవరును ఉపయోగించరు. అసలు అది నాగరికపండితభాష కాదు.

అది యట్లుండగా, ఆక్షేపించుట 'కరవరావడ' మగునేని, ఆ బండివారును ఆక్షేపకులే. కనుకవారును'కరవవచ్చినవారే'- అగుదురు. ఆమాట యెదురుతిరిగి తమ మీదికే వచ్చునని వారెరుగుదురు. వారి ఊహాపోహాలు అపాటివే.

ముందువెనుక లరయక, నోరకుదన మన-దురుసువని, ఒకరిని ఒకరి మాట అనుటయు, వారిచేత అనిపించుకొనుటయు బుద్ధిమంతుల పద్ధతికాదు.

15 'ఆశీర్వదించినారు'

"తమతప్పు నొప్పుకొను సహనము లేనివారు భాషాచర్చారంగములో ప్రవేశించకుండుట మంచిది" అన్నాను నేను.

వారు,- "నావంటివారు భాషాచర్చారంగములో ప్రవేశించకుండుట మంచిదని ఆశీర్వదించినారు! శాస్త్రులవా రేమి భాషా చర్చారంగములకు హక్కుకుదారులా! ఆకాలము గతించినదేమో!!" అన్నారు.

నేను లోకసామాన్యముగా అన్న మాటకు వారు బహాలు తవ్వుకొనుటకు యెందుకు? ఆమాట తమకును అన్వయించు వక్షమున,- దొంగకు తేలుకుట్టినట్లు పలుకకుండవలెగాని, నా మాట మాటను ప్రస్తావనకు తేగూడదు. అది అసభ్యము. పైగా, 'హక్కు'లనీ, 'కుక్తా'లనీ దుబారా మాటలు వాడుట నోరిచేటు.

ఆ కాలము (ఏదో?) గతించి నట్లును, తమవంటివారు - హక్కు కుక్తదారులు కాగల కాలము వచ్చినట్లును - కలలు గనుట లఘుహృదయ లక్షణము.

నేను నంహాచెప్పినానుగాని, ఆశీర్వదించలేదు. వారు అది ఆశీర్వాద మను కొనుట పొరపాటు (వారి భాషలో అజ్ఞానము).

16. 'ఒప్పుకోలు'

'మహావినంది' అను విషయమున వారుచెప్పినదే సరియని ఒప్పుకొని, వారి వివరణము చూచువరకును ఆ సంధిస్వరూపము నాకు తెలియదని యథార్థముచెప్పి, కృతజ్ఞతకూడా తెలుపుకొన్నాను- నేను.

వారు,- "నేను చర్చారంగములో ప్రవేశించుటవల్లనేగదా శాస్త్రిగారికిగాని, వారి శిష్యప్రశిష్యకోటికిగాని, మహావినంది స్వరూపము తెలిసినది? లేకపోతే, ఎలా తెలిసేది?" అన్నారు.

సామనన్యము, లోకజ్ఞానము కలవారు అనదగిన మాటేనా? వారు తెలిపియుండక పోతే, ఆ సంధిస్వరూపము మా కెవరికిని తెలిసేదే కాదన్నమాట! వారి మొగాన్నే పొద్దుపొడిచింది కాబోలు!

వారు రంగములో ప్రవేశించుటవల్ల నాకు ఆ సంధి స్వరూపము తెలియుట ఒక విశేషముకాదు; వారికి ఇటు భాషతోను, అటు వ్యాకరణముతోను గల పరిచయము అల్పాల్ప మనియు, వాదకండూతియే గాని, సాధువాదసామర్థ్యము లేదనియు- ఎల్లవారికిని తెలిసినది. అది గొప్పవిశేషము. వారు రంగములో ప్రవేశించకపోతే, ఎలా తెలిసేది?

నాకు తెలియని సంధివిశేష మొకటి తెలిసినంతమాత్రాననే వారు సర్వజ్ఞు లగుదురా? వారికి తెలియని భాషావిశేషములు లేవా? బోలెడున్నవి. వారును నా బోటి సామాన్య పండితులే గాని మహాపండితులు కారు. ఈ సత్యమును వారును, వారి శిష్య ప్రశిష్యకోటియు ఇప్పటికైనను తెలుసుకొనుట శ్రేయము.

17. 'అఖండయతి'

అఖండయతి, ఉభయయతి - అను వానిని గురించి నేను తెలుపవలసిన దంతయు ఇంతకుముందే తెలిపియున్నాను. వారు మరల తమ వెనుకటి పాటే పాడినారు. నేను చర్వితచర్వణముగా మరల చెప్పదలచుకొనలేదు. చెప్పినను ప్రయోజనము శూన్యము.- తలక్రిందుగా నిలుచుండి కొండకొక్కి నిరెక్కించుట యెవరితరము?

18. 'నమస్కారము'

"తిట్లతోను, దీవనలతోను 'విమర్శ' చేయుదురేని, నా రెంతపెద్దవారే యైనను ఒక్క నమస్కారము" అని వారి తూదిన మాటలలో తుదిమాట.

తొట్టతొలి మాటవలెనే, ఈ తుట్టతుది మాటకూడా, అర్థముపొసగని అవకతవక మాటే. చూడండి!

1. నేను తిట్లతో విమర్శించినను, దీవనలతో విమర్శించినను, నాకు ఒక్క నమస్కారమట!

లోకములో, దీవించేవారికి నమస్కరించుట కలదుగాని, తిట్టేవారికి నమస్కరించుట లేదు. కనుక, అది లోకాచారవిరుద్ధమైన మాట.

తిట్టినను నమస్కరించుటకు, బండివారు అంతటి సహనము, సంస్కారము, సౌజన్యము గల సాధుసత్తములా? మన మెరుగని చెవులకు పద్దికాయలా? అది వారి స్వభావమునకు సరిపడనిమాట. కనుక పొల్లుమాట.

2. సాహిత్య విమర్శలలో 'దీవెన' లుండునని వా రనుకొన్నారేమో గాని, వుండవు. కాబట్టి, "దీవెనలతో విమర్శించినను" అన్నది విమర్శల తెరగు తెలియని మాట.

3. "ఎంత పెద్దవారే యైనను - నమస్కారము" అన్నారు.

పెద్దవా రైతేనేగదా నమస్కారము చేయవలసినది? "పెద్దవారైనను" అనుటలో అర్థ మేమున్నది? అది అన్వయము పొసగని అనుచితపు మాట.

ఇంతకును-అది తిరస్కారమా? పురస్కారమా? తిరస్కారమైతే, 'ఎంతపెద్దవారే యైనను, నేను గౌరవింప'నని యో, 'నేను సహింప'ననియో అనవలె. పురస్కారమైతే, 'పెద్దవారుగనుక నమస్కార'మనవలె. వారిది తిరస్కారము, పురస్కారము రెండును కాని పరిశయ భ్రష్టవాక్యము.

వా రనవలసినది అట్లు కాదు-'తిట్లతో విమర్శచేయుదురేని, వా రెంతపెద్దవారే యైనను, వారి విమర్శకు-ఒక్క నమస్కారము' అనవలె. అప్పుడు, ఆ విమర్శకు నేను సమాధానము చెప్పను'అని మర్యాదగా తిరస్కరించిన ట్లగును. అదీ అనవలసిన తీరు.

బండివారి 'తూదినమాటల' బండారము తెలిసినదిగదా!

ఇప్పటికే వ్యాసము చాలా విస్తరిల్లినది. అందువలన వారి వాదములోని సారాంశమును చెప్పి, ఈ వ్యాసము నింతటితో ముగించుచున్నాను.

1. వారు, అప్పు- 'ఒప్పు' యగును; ఒప్పు- 'ఓప' యగును- అన్నారు.

2. 'నీవే నా తోడునీడ' అను మాటకు, 'నీవే నా తోడవు - నీడవు' అని అర్థము చెప్పవచ్చు నన్నారు.

3. 'నీవే నాకు ప్రాపు' అనుటకు, 'నీవు నా నీడవు'- 'నీవు నా నీడ' అన వచ్చు నన్నారు.

4. 'మేము తలఁతుము' అనుట తప్పు; మేము 'తలఁతును' అనుట ఒప్పు- అన్నారు.

5 తమయొద్దిప్రతిలోని పాఠములు తప్పులైనను, అవియే ఒప్పు లన్నారు. వారిది వితండవాదముగాని, శాస్త్రసమ్మతమైన సాధువాదము కాదు.

"బోధ మల్పంబు గర్వ మభ్యున్నతంబు కాంతి నిష్ప్రభంబు మత్సరము ఘనము కూపమండూకములఁబోలెఁ
గొంటె మెఱిఁగి పండితమ్మన్యులైన వైతండికులకు."
—శ్రీనాథుడు.

(ఈ 'ముత్తోప' చర్చను ఇంతటితో ముగిస్తున్నాము. ఇక ఈవాద ప్రతివాదాలకు సెలవు! సం. జ. రై.)

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

చిత్ర జగత్

కాలను బ్రహ్మానందరావు

★ సరికి సరి!–
నందిగామలో ఎన్. టి. రామారావు
పేర కాలేజి వెలసింది!

★ 99 చిత్రాలు–9 వేల పాటలు:
ఘంటసాల సంగీత రజతోత్సవం

★ కుమ్మరి మొల్లలో జ్యోతిలక్ష్మి
పంచభాషల నృత్యం!

★ నవంబరులో చిత్రాలతాకిడి ఎక్కువే!

ఎన్. టి. ఆర్. కళాశాల

కృష్ణా జిల్లా గుడివాడలో అక్కినేని నాగేశ్వరరావు అభిమానులు ఆయనపేర కాలేజిని స్థాపించి చాలాకాలమైంది. ఇప్పుడదే జిల్లాలోని నందిగామ గ్రామంలో వుంటున్న కాలేజీని ఎన్. టి. ఆర్. పేరిట మార్చారు. కాలేజీపేరు 'నందమూరి తారకరామారావు కాలేజి'.

అంతేకాదు– ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాతీయ పొదుపుశాఖకు ఎన్. టి. ఆర్. ను ఉపాధ్యక్షుడుగా నియమించింది. ఇలాంటి గౌరవం తెలుగు సినిమా కళాకారుడికి రావటం యిదేమొదలు.

తమిళంలో యిదేపదవిని ఎం. జి. ఆర్. నిర్వహిస్తున్నారు.

"దేశానికి, దేశప్రజలకు యితోధికంగా, నా శక్తివంచనలేకుండా సేవచేయటానికి వచ్చే యీ అవకాశాలు నన్ను ఆనంద పరవశుణ్ణి చేస్తున్నాయి. సేవారంగం కళారంగంలో అంతర్భాగమే. నన్ను పెంచి పెద్దచేసిన యీ కళద్వారా మానవాళికి సేవ చేయగల్గుతున్నందుకు గర్విస్తున్నాను" అన్నారు ఎన్. టి. ఆర్.

ఘంటసాల రజతోత్సవం

ఘంటసాల సినిమారంగంలోకి ప్రవేశించి ఇరవైఅయిదేళ్ళు అయింది. ఈఇరవై అయిదేళ్ళలో ఆయన తొమ్మిదివేలపాటలు పైగా పాడారు. తొంభైతొమ్మిది చిత్రాలకు సంగీత దర్శకుడుగా పనిచేసినవారు. రానురాను ఆయన గాత్ర మాధుర్యంమెరుగవుతున్నదేకాని తగ్గినదేమీలేదు. మన హీరోలకు ప్లేబాక్‌లో ఎంత గ్లామరు వుందో, ఆయనకూ అంతవుంది.

ఘంటసాల చిత్రజీవిత రజతోత్సవాన్ని భారీయెత్తున హైదరాబాద్‌లో జరిపేందుకు కొందరు ఆంధ్రమంత్రులతో ఒకకమిటీ నెలకొల్పారు. వీరు ఏర్పాట్లు చేస్తున్నారు. నాగేశ్వరరావు చిత్రజీవిత రజతోత్సవం మాదిరికాకుండా, దీన్నైనా హైదరాబాద్‌లో జరిపితే బాగుంటుంది.

అయిదుభాషల్లో పాట, డ్యాన్సు

'కథానాయిక మొల్ల' చిత్రానికి పద్మనాభం దర్శకత్వం వహిస్తున్నారు. ఇంటూరి వ్రాసిన 'కుమ్మరిమొల్ల' స్క్రిప్టుకు పద్మనాభం కొన్నిమార్పులు చేశారు. తెనాలి రామలింగడుపాత్రను కొత్తగా అందులో ప్రవేశపెట్టి కొంత హాస్యరసాన్నికూడా మిళితం చేశారు. వీటికి చారిత్రక ఆధారాలున్నాయా అంటే అది వేరేవిషయం– అసలు మొల్ల ఎవరో, ఎక్కడిదో వివరించేందుకే ఆధారాలు లేవు!

మొన్నీమధ్య ప్రసాద్ స్టుడియోస్‌కి వెళ్ళేసరికి పద్మనాభం సెట్‌లో వున్నారు. అది రాజదర్బారు. దర్బారులో రాజనర్తకి నృత్యం. ఈనాట్యకత్తెవేషాన్ని జ్యోతిలక్ష్మి వేస్తోంది. జ్యోతిలక్ష్మి అనేసరికి బొడ్డు, తొడలు కనిపిస్తాయని మీరు ఆశపడొద్దు. ఈ చిత్రంలో ఆమె భరతనాట్యం డ్యాన్‌లోవుంది.

ఈ నాట్యకత్తె నాట్యకళాకోవిదురాలు, అన్నిరకాల నాట్యాలలోనూ దిట్ట. అందుకే పద్మనాభం తెలుగు, తమిళం, హిందీ, మరాఠీ, కన్నడం భాషల్లో ఒక పాట వ్రాయించి, ఒక్కొక్క రకమైన

—తరవ 10 వ పేజీలో

* ఇటీవలి చిత్రాలు *

'అగ్గివీరుడు' విఫలత పరిశ్రమలో పునరాలోచనలను రేకెత్తించింది!

విఠలాచార్యగారి 'అగ్గివీరుడు' దెబ్బతినటంతో యిటు పరిశ్రమలోనూ, అటు ప్రేక్షకలోకంలోనూ పెద్ద సంచలనం బయలుదేరింది. 'జానపద చిత్ర దర్శక చక్రవర్తి' అనే బిరుదుకు విఠలాచార్య అర్హుడని నేను యింతకుముందు ఒక సంచికలో రాశానుకూడా. అలాంటి చక్రవర్తి యీనాడు రాజ్యాన్ని కోల్పోయిన మహారాజా అయేసరికి అందరూ దిగ్భ్రమ చెందటంలో ఆశ్చర్యంలేదు.

అందరికన్నా హీరో రామారావుకు ఈచిత్రంవల్ల బాధ ఎక్కువైంది. అంతకుముందు విఠలాచార్యగారి 'నేనంటే నేనే' సాంఘిక చిత్రమూ దెబ్బతిన్నది. వీటన్నిటినిబట్టి విఠలాచార్యగారికి చిత్రాలు ఎక్కువై కాన్‌సెన్‌ట్రేషన్ తక్కువైందనే అభిప్రాయం రామారావుగారికి కలగటములో ఆశ్చర్యంలేదు. 'మీరు నిర్మాతలు.. మంచికథనే ఎన్నుకుంటారు' అనే భావనలో రామారావుగారు యిదివరకు వుండేవారు–ఎవరైనా నిర్మాత తనను బుక్ చేసుకునేందుకు వస్తే! అలాంటి ఆయన కొన్నేళ్ళుగా కథ–తనపాత్రను వివరించమంటున్నారు. దర్శకులు వివరిస్తున్నారు. అయితే ఆయనకు చెప్పేటప్పుడు ఉండే బిగి, పాత్రపోషణ చిత్రంలో ఉండటం లేదని ఆయన అభిప్రాయం. ఇది ఈ పరిశ్రమలో సర్వసాధారణమైన విషయమే. ఏ నిర్మాతా, దర్శకుడు–ఒక్కో నటునికి పాత్రను విపులంగా చెప్పరు. అదొక వ్యాపార రహస్యం. అయితే ఆయా నటీనటులు కథను మొత్తం ఆకళింపుచేసుకుని, ఆ దర్శకుని ప్రతిభనుబట్టి అదేవిధంగా రూపొందుతుందో అంచనా వేసుకుంటారు. ఒక్కోసారి తారుమారుకావచ్చు.

అంతకీ 'అగ్గివీరుడు' అంతదారుణంగా దెబ్బతినేందుకు కారణమేమిటి? అంటే జానపదాల్లో 'వెరైటీ' లేకపోవటమే. దీనికి ముందు విడుదలైన రాజసింహ, ఉక్కుపిడుగు, పంచకళ్యాణి – దొంగలరాణి

బ్రహ్మానందరావు

మొదలైన చిత్రాలుకూడా దెబ్బతిన్నాయి. ఈ దెబ్బలతో జానపదచిత్రాలంటే ముందుకు దూకేవారుసైతం వెనకాడుతున్నారు. లేవు రాబోయే గండరగండడు, మోసపువీరుడు, ఖడ్గవీరుడు మొదలైన చిత్రాలు విజయవంతం కాకపోతే కాంతారావుసైతం మార్గాలోచన చేయకతప్పదు.

రామారావు నటిస్తున్న, విఠలాచార్య దర్శకత్వం వహిస్తున్న 'అలీబాబా' 'లక్ష్మీకటాక్షం' చిత్రాలుకూడా తయారవుతున్నాయి. వీటి జాతకాలెలా మార్తాయో!

ఏదేమైనా యికమీదట విఠలాచార్యగారు అక్షమిచ్చిన ప్రతిచిత్రాన్నీ ఒప్పుకోవన్నారు. (మొన్న 24వ తేదీన ఆయన విజయాలో ప్రొడక్షన్ మేనేజర్‌గావున్న జగన్నాథరావు చిత్రాన్ని ప్రారంభించారు.) సంవత్సరానికి ఒక్క చిత్రమైనా పరిపూర్ణంగా రూపురేఖలు దిద్ది పకీ తయారు చేస్తానన్నారాయన. ఇప్పటికే– ఆయనకు తమిళంలో చిత్రాల్ని నిర్మించమని చాలామంది అడుగుతున్నారట. ప్రస్తుతానికి తెలుగు నిర్మాణం విరమించి తమిళచిత్ర నిర్మాణంలోకి వెళ్ళాలనికూడా ఒక ఆలోచన లేకపోలేదు.

ఆర్థికంగా విఠలాచార్యకు పెద్దదెబ్బ కాకపోయినా, ఒక స్థాయికి వచ్చేసరికి ప్రెస్టేజికి దెబ్బతగిలితే వ్యక్తులు ఎంతగా బాధపడుతారో ఈ ఉదంతం చెప్తుంది.

'మాతృదేవత'

అట్లూరి పూర్ణచంద్రరావు నిర్మించిన 'మాతృదేవత' ఫిలింఛేంబర్ థియేటర్‌లో ప్రీవ్యూ యివ్వబడింది. తెలుగులో సావిత్రి దర్శకత్వం వహించిన మూడోచిత్రం ఇది. టైటిల్‌రోల్ సావిత్రి నటించింది. సంసార సమేతంగా చూడదగిన యీ సాంసారిక చిత్రం బాగున్నా, యింకా బాగాతీసే అవకాశాలున్నాయనిపించింది చిత్రం చూసిన తర్వాత. ఇంటర్వెల్‌వరకూ కథ చాలా నెమ్మదిగా నడిచింది. ఆ పైనే వేగాన్ని అందుకుంది. బరువైన పాత్రలను ప్రతిభావంతంగా నటించగల సావిత్రి, ఈ చిత్రంలోని బరువైన సన్నివేశాల్లో ప్రేక్షకుల్ని కదిలించ వలసినంతగా కదిలించ

—తరవ 10 వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

యం. సుబ్బారావు — నెల్లూరు

ప్ర: క్లాసిక్సర్ అంటున్న 'మనుషులు మారాలి' ని గురించి మీరేమంటారు?

జ: అది క్లాసిక్సరేకాదు– మాస్‌పిక్చరు కూడా అయిందివుకు.

ప్ర: కాంతారావు, జయలలిత కలిసి నటించిన చిత్రము వున్నదా? దానిపేరు?

జ: లేదు.

గుండ్లపల్లి శ్రీధరరావు — నెల్లూరు

ప్ర: హీరో, హీరోయినులకు మాత్రం పద్మశ్రీలు బిరుదులు యిచ్చినారుకదా! కానీ, విలనులకుమాత్రం యివ్వలేదు ఎందుచేత?

జ: కాస్త ఓపికపట్టండి. క్రమేణా దేశంలో అందరూ పద్మశ్రీలే అవుతారు.

డి. కోదండరాముడు — బుచ్చి

ప్ర: నటసామ్రాట్, నటరత్న ఆ రెండు బిరుదులకు అర్థమేమిటి? అర్థమును బట్టి ఆ రెండుబిరుదులలో ఏది గొప్ప?

జ: నటనలో చక్రవర్తి నటసామ్రాట్. నటనలో రత్నంలాంటిది నటరత్న. ఏది గొప్పో మీరే నిర్ణయించుకోండి.

> ## ప్రశ్నోత్తరాలు
> పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపండి
> **కొలను బ్రహ్మానందరావు,**
> 7–నాగేశ్వరరావు రోడ్డు,
> టి. నగర్, మద్రాసు-17.

పి. నరసింహులు — చేజర్ల

ప్ర: 'వక్కిపెళ్ళి' చిత్రకథను స్రష్టా, విజయ చిర్మలను ఆధారంగా తీసుకొని రచించారా?

జ: టైటిల్‌నిబట్టి మీరు అలా అన్వయించుకున్నారు. అదొక తమిళచిత్రం ఆధారంగా తీస్తున్న చిత్రం.

బి. వి. నారాయణరావు — గౌరవరం

ప్ర: రొమాంటిక్ హీరో అందాల అక్కినేని నాగేశ్వరరావుపై మీ అభిప్రాయమేమిటి? ఆతడు ఎన్నిపిక్చర్లలో నటించియున్నాడు?

జ: నాగేశ్వరరావు అందగాడని నేననను గాని, మంచినటుడని ఒప్పుకుంటాను. ఆయన చిత్రాలు నేను లెక్క పెట్టలేదు.

టి. వెంకటేశ్వరరావు — గొలగమూడి

ప్ర: పద్మశ్రీ నాగేశ్వరరావుగారు నటించిన మొదటి చిత్రం పేరు ఏమి? ఆ చిత్రంలో హీరోయిన్ ఎవరు?

జ: 'ధర్మపత్ని' అనే చిత్రంలో ఒకచిన్న వేషం వేశాడు. శాంతకుమారి హీరోయిన్.

కోసూరు రమణయ్య — కావలి

ప్ర: చాలావరకు హిందీచిత్రాలు రంగుల్లో నిర్మిస్తారు. ఇప్పుడిప్పుడే తమిళ చిత్రాలుకూడా రంగుల్లోనే తీస్తున్నారు. మరి మన తెలుగుచిత్రాలు ఆ స్థాయికి చేరేదెప్పుడు?

జ: రంగుల్లో చిత్రం తీయాలంటే కలర్ ఫిలింకు పర్మిట్ కావాలి. కలర్‌కు పర్మిట్ విదేశీమార్కెట్ వున్నచిత్రాలకే యిస్తారు. ఆ మార్కెట్ హిందీ, తమిళ చిత్రాలకే వున్నాయికాబట్టి ఆ భాషల్లోనే చిత్రాలు వస్తున్నాయి. తెలుగు చిత్రాలకు విదేశీమార్కెట్ లేదు. దీం

—తరవ 10 వ పేజీలో

పసిరికలు –
– కామెర్లు

నెల్లూరు సబ్ కోర్టులో

E. P. No. 38 of 1967.

O. S. No. 59 of 1966.

గంగవట్నం వెంకటసుబ్బారెడ్డి .... —పిటిషనరు.

దువ్వూరు జయరామిరెడ్డి ... —రెస్పాండెంటు.

ఈ డిక్రీ బాకీకిగా రెస్పాండెంటు తాలూకు గూడూరు నరసింగరావుపేటలోని వార్డు నె 2 రు. డోర్ నె 258 రు [తూ] నూరు మహమ్మదు వగైరాల యిల్లు [ద] రావూరుకోడు [ప] నూరు మహమ్మదు వగైరాల స్థలం [ఉ] రెస్పాండెంటు తాలూకు స్థలం. ఈ హద్దులలోని 750 అంకణముల స్థలం - యిందులోని 200 అంకణముల మిద్దె యిల్లును 1-12-69 తేదిన పగలు 11 గంటలకు పై కోర్టువద్ద యాలము వేయబడును. డిక్రీదారు విలువ రూ. 50,000/- లు. బాకీదారు విలువ ఈ అయిటమున్ను, ఈ యింటి ఉత్తరపు వైపున యుండి ఈ కోర్టులో యాలము కాబడిన 1650 అంకణముల బోటునహా. రూ. 200000/- లు, కమీషనరు విలువ సదరు 1650 అంకణముల ఖాళీస్థలంతో చేరి రూ. 100000/- లు.

—మేనకూరు ఆదిశేషారెడ్డి,
పిటిషనరు అడ్వకేటు.

నెల్లూరు సబ్ కోర్టులో

E. P. No. 88 of 1967.

O. S. No. 68 of 1931.

నల్లపరెడ్డి అన్నపూర్ణమ్మ —పిటిషనరు.

నల్లపరెడ్డి వెంకటస్వామిరెడ్డి ... —రెస్పాండెంటు.

ఈ డిక్రీ బాకీకిగా రెస్పాండెంటు తాలూకు కోట గ్రామంలోని సర్వే 1308/1 నెంబరు, య 0-63 టు, సర్వే 1309/1 నెంబరు, య 2-67 టు, సర్వే 1310/1 నెంబరు, య 2-95 టు, సర్వే 1311/1 నెంబరు, య 4-12 టు, సర్వే నె 1312 రు, య 4-37 సెంట్లు, సర్వే నెం. 1315 రు, య 3-73 సెంట్లు, సర్వే నెం. 1316 రు, య 2-92 సెంట్లు, సర్వే నె 1317/1 రు, య 2-27 టు. కల్లు:- య 22-66 టును పై కోర్టువద్ద 17-11-69 తేదిన వేలము వేయబడును. డిక్రీదారు మరియు అమీనా కిమ్మతు రూ. 22,200/- లు.

—మేనకూరు ఆదిశేషారెడ్డి,
పిటిషనరు అడ్వకేటు.

నెల్లూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

E. P. No. 38 of 1969.

Kovur: D. M. C.
Scs. No. 340 of 1966.

కోవూరు కెనరా బ్యాంకు ... —పిటిషనరు.

వరాల రమణయ్య —రెస్పాండెంటు.

ఈ డిక్రీ బాకీకిగా రెస్పాండెంటు తాలూకు వావిలేటిపాడు గ్రామంలోని సర్వే నె 104/1 రు, య 1-23 సెంట్లు కోరు మాగాణి భూమి 9-12 69 తేదిన పై కోర్టువద్ద యాలము వేయబడును.

డిక్రీదారు విలువ రూ. 2460/- లు.
అమీనా విలువ రూ. 3690/- లు.

—మేనకూరు మోహనరామిరెడ్డి,
పిటిషనరు అడ్వకేటు.

ఆంధ్రదంత వైద్యశాల
నెల్లూరు
శిఖరాజువారి వీధిలో జమీన్
రైతు ఆఫీసు దగ్గరకు
మార్చబడినది.
డాక్టర్ కె. మోహనరావు.

నెల్లూరు మెడికల్సు
రాయాజీవీధి కార్నర్
ట్రంకురోడ్డు—నెల్లూరు
ఇచ్చట
ఇంగ్లీషుమందులు
అన్నియు అమ్మబడును.

కందుకూరు డి॥ ము॥ కోర్టులో
I. A. No. 260 of 1969.

అసలు నెం. 65 / 1968 రు

గుర్రం కోటలింగం — పిటిషనరు
చల్లా శంకరయ్య —రెస్పాండెంటు.

(1) చల్లా శంకరయ్య అనువారికి—

పై నెంబరున యక్సుపార్టి డిక్రీన్ ఆర్డరును రద్దుచేయుమని పిటిషను దాఖలు చేసినందుకు మీ ఆక్షేపణకుగాను 22-11-69 తేదికి వాయిదావేసియున్నారు వాయిదానాడు పగలు 10 గంటలకు పై కోర్టువద్ద హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకుగాను ఈ నోటీసు ఇవ్వడమైనది.

—పి. వి. బి. కృష్ణమూర్తి
పిటిషనరు అడ్వకేటు.

In the Court of the Dist. Judge - NELLORE.
O. P. No. 8 of 1969.

Andhra Pradesh State Financial Corporation, represented by its Secretary, Sri Rama Krishna Rao —Petitioner.

Vs.

M/s Sri Venkateswara Industry by its Partners (1) N. Rami Reddy & others—Respondents

Auction of the schedule mentioned immoveable properties of the respondents in the possession of the Receiver, Sri P. Seshachalam, Advocate, Nellore, will be held on 8-12-69 in the premises of the District Court Nellore.

— SCHEDULE —

Land & Buildings:-

Land bearing No. C-1 and C-4 plots admeasuring 28,600 square feet or thereabouts in the Assisted Private Industrial Estate at Nellore, bounded as under:—

East:- Road leading to the Administrative Block (Road-B-C)
West:- Road leading to the Administrative Block.
North:- C-2 and C-3 units.
South:- D-4 and D-5 units.

(to the extent of the mortgagors' lease-hold interest in the said plots) and the factory buildings and other structures constructed thereon by the respondents all of which is known or reputed to be known as Sri Venkateswara Industries.

Decree Holders Valuation Rs. 60,000/-

—P. V. RAMANA REDDY,
Government Pleader.

తెలుగు పత్రికాలోకం

(4 వ పేజీ తరువాయి)

ధాయలు కల్పిస్తున్నాయని అంటే ఆ పత్రికలు తమ రచనలను వ్యతిరేకించవేమో అనే భయం రచయితలను పీడిస్తున్నది. అలాంటి వార్తలను పంపడానికి విలేఖరులు కూడా ప్రయత్నిస్తున్నారు. విలేఖరులెవ్వరూ నాయకులచుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటారు.

ఇప్పాండులో బిచ్చగాడితో ఇంటర్వ్యూ చెయ్యడం అతని కవమానం. పల్లెటూరి రైతుతో మాట్లాడ్డం అతని దిగ్నిటీకి లోపం. సరాసరి ముఖ్యమంత్రితోనే ఇంటర్వ్యూ చెయ్యాలి. అ వార్తే వార్త. అం దు కే మంత్రులు పత్రికలవారికేమి చెప్పాలో ముందుగానే ఆలోచించుకొంటూ వస్తారు.

తెలుగుదేశంలో ఎన్నో సమస్యలున్నవి. ఆ సమస్యలు చిరకాలంగా పరిష్కరించబడలేదు. ఉదాహరణకి నాడు ఈ ప్రాంతములో కొద్దిగా వర్షం కురిసింది. బెల్లం ధరలు పడిపోయినవి. దున్నడానికి ఎద్దు నాగళ్ళులేవు. కత్తనాలులేవు. రైతులు కుటుంబాలు కుటుంబాలుగా వస్తున్నారు. ఈ సమస్యలు తెలుగు పత్రికలలో కన్పించాలిగదా! ఎందుకు కన్పించవు? విలేఖరులకాదృష్టి నన్నగిల్లినది. సంపాదకుల లక్ష్యం మారింది. కరువుదృశ్యాల ఫోటోలు కన్పించవు పత్రికలలో. నాయకులనన్నా నాలు వూరేగింపులే కన్పిస్తాయి.

సరిహద్దుగాంధీ బాగానే అన్నారు.

"ఈ దేశంలో త్యాగం కన్పించదు. స్వార్థమే కన్పిస్తున్నది. పరస్పరం ద్వేషించుకొంటున్నారు" అని.

ఏదేశమైనా చెడిపోయిందంటే కారణభూతులైనవారు కొందరున్నారు. వారు మేధావులు, నాయకులు, రచయితలు, కవులు, ఉపాధ్యాయులు, కళాకారులు. ఈదేశం చెడిపోవడానికి చెడిపోతున్నందుకు కారకులుకూడా వీరే.

ఈ పాపంలో తెలుగు పత్రికలకు ఎంతో భాగమున్నది. తెలుగు పత్రికా రచయితలకు అంతకంటే యెక్కువభాగమున్నది.

అమెరికావారు చంద్రమండలాన్ని చేరుకొన్నారు. అక్కడి రచయితలకది ప్రోత్సాహకరంగానే వుంటుంది.

ఈ చిత్తూరు నడిబొడ్డున వినాయకపురంలో త్రాగడానికి నీళ్ళులేవు.

నడవడానికి వీధులులేవు. వెలగడానికి దీపాలులేవు.

ఒక పాకీవాడైనాలేడు. ఈదేశం రచయితకూడా అమెరికా రచయితవలె ఆనందాన్ని అనుభవించగలడా? ఐతే మన తెలుగువారిలో చాలమంది రచయితలు అమెరికావారైపోతున్నారు. అ గ్రంథాలనే అనువదిస్తున్నారు. మరికొందరు రష్యారచయితలై పోయారు. ఇంకా కొందరు చైనా రచయితలై నెత్తుకునే ప్రాగమంటున్నారు.

తెలుగు పత్రికారంగం ఒక పరిపూర్ణమైన పక్వమైనస్థితిలో కన్పించదు.

కాలోటి ఉత్తరాదివారిని ఎత్తి కొట్టమంటున్నారు.

అర్రుద అందరూ ఒక్కటే నటాయమెరికాలో కూడుని. తెలంగాణా రాయలసీమ సర్కారు అనే విభేదాలు రానే వచ్చాయి.

మనకు మూడు అసెంబ్లీలవుతాయని నాయకులు మురిసిపోతున్నారు. మూడు ఆంధ్రులవుతాయని కవులనుకుంటున్నారు.

మూడుదశాబ్దాలు గడిచినా తెలుగుదేశంలో పత్రికలసంఖ్య పెరిగిందికాని స్థాయి పెరగలేదు.

ప్రముఖమైన పత్రికలే తమ పూర్వాన్నత్యాన్ని కోల్పోతుండడం అత్యంత బాధాకరంగా వున్నది.

ఉన్నతమైన సాంప్రదాయాలతో స్వేచ్ఛతో నిర్మాణాత్మకమైనవిమర్శలతో వెలసిడే చిన్నపత్రికలను ప్రోత్సహిస్తున్నట్టు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్నవి కానీ ఇంకా ఆచరణలో కన్పించడంలేదు.

రైతులోకం

(4 వ పేజీ తరువాయి)

ఆంత్రక్నోస్ నుండి నారగోగుకు రక్షణ

నారగోగు (మెస్టా) యొక్క వారలో నగానికి నగం పారించివేసే ఆంత్రక్నోస్ తెగులు నుండి ఆ పైరును రక్షించాలంటే విత్తనాలను వేడినీటిలో నానబెట్టాలి, లేదా పైరుపై శిలీంధ్రహారకాలను చల్లాలి – అని మహారాష్ట్ర వ్యవసాయ శాఖ పూనా డైరెక్టరు తెలుపుతున్నారు.

విత్తనాలను ఎనిమిది గంటలసేపు చన్నీటిలో నానబెట్టి ఆ తర్వాత 10 నిముషాలసేపు 52° సెం॥ వేడినీటిలోనుంచి, వెన్వెంటనే త్వరత్వరగా చల్లార బెట్టాలి.

లేదా పైరు మొలకెత్తాక 15 రోజులకు 225 లీటర్ల నీటిలో 112 గ్రాముల డొడీన్ కలిపిగాని, 225 లీటర్ల నీటిలో 450 గ్రాముల "జెనైట్" కలిపిగాని మొదటిసారి చల్లాలి. ఆ తర్వాత పక్షానికోసారి చొప్పున మూడుసార్లు చల్లాలి.

ఈ రెండు పద్ధతులలో ఏదో ఒకదాని ననుసరించి నారగోగును ఆంత్రక్నోస్ నుండి రక్షించవచ్చును.

వర్షాధారపు ప్రత్తిని వానలకు ముందే విత్తండి!

వర్షాధారంలో పెంచే ప్రత్తి పైరుకు, వానలు రాకముందే విత్తడంద్వారా అధిక దిగుబడులను పొందవచ్చునని మధ్యప్రదేశ్‌లోని వివిధ కేంద్రాలలో జరిగిన పరిశోధనలు తెలుపుతున్నాయి.

సాధారణంగా రైతులు వానాకాలపు ఆరంభంలో ప్రత్తిని విత్తుతారు. కొన్ని సంవత్సరాలలో వానలు ఆలస్యంగా మొదలయితే ఆ సంవత్సరాలలో ప్రత్తిని ఆలస్యంగా విత్తుతారు; అందు ఫలితంగా దిగుబడి బాగా తగ్గుతుంది.

పై పరిశోధనలలో వానలకు ముందుగా విత్తిన పైరు–వానలతోబాటు విత్తినదానికన్నా వానలారంభమయ్యాక విత్తినదానికన్న, ఎక్కువ దిగుబడినిచ్చింది.

ఎక్కువ ఆవాలునిచ్చే క్రొత్తరకం

ఎక్కువ ఆవాలు దిగుబడినీ, ఆ ఆవాలలో అధికశాతం నూనెనూ – ఇవ్వగల క్రొత్త ఆవాలరకం—"పాటణ మస్టార్డ–67". దీనిని గుజరాత్‌లోని పాటణ నూనెగింజల పరిశోధనా కేంద్రంవారు రూపొందించారు.

ఈ క్రొత్తరకం స్థానిక వంగడాలకన్న 19 శాతం ఎక్కువ దిగుబడినిస్తుంది; ఈ క్రొత్త ఆవాలలో 2 శాతం ఎక్కువ నూనె వుంటుంది. [ఎఫ్. ఇ. యు-].

చిత్రజగత్

(9 వ పేజీతరువాయి)

నాట్యాన్ని జ్యోతిలక్ష్మిచేత చేయించారు. కె ఎస్ రెడ్డి ఈనాట్యాలను సమకూర్చారు.

'కథానాయిక మొల్ల' చిత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది విడుదల చేయాలని పద్మనాభం చేస్తున్న కృషి ఫలిస్తుందనే ఆశిస్తాను.

ఈనెల చిత్రాల రాకిడి

నవంబరులో చిత్రాల రాకిడి ఎక్కువగానేవుంది మొన్న 7 వ తేదీన 'మాతృదేవత' విడుదలైంది. 14 వ తేదీన ఆదిసెట్టి దర్శకత్వం వహించిన 'కన్నుల పండుగ' విడుదల. 20 వ తేదీన 'గండరగండడు', ఆ మర్నాడు 'తారాశశాంకం', 28 తేదీన 'ప్రతీకారం' చిత్రాలు విడుదలయ్యేటట్టున్నాయి. ఏచిత్రం జాతకం ఎలావున్నదో!

మైసూర్ సబ్సిడీ

మైసూరు ప్రభుత్వం తమ రాష్ట్రంలో నిర్మితమవుతున్న చిత్రాలకు సబ్సిడీ ఇచ్చే పథకాన్ని రద్దుచేయాలనుకుంటున్నదని యింతకుముందొకసారి తెలియచేశాను. ప్రజాభిప్రాయాన్నిబట్టి ప్రభుత్వం ఆ పద్ధతికి స్వస్తి చెప్పడం విరమించుకుంది. ఇప్పటివలెనే–మైసూరులో నిర్మాణమయే ప్రతిచిత్రానికి యాభైవేల రూపాయలు సబ్సిడీయిస్తుంది. ఇదొక శుభవార్త.

ఇటీవలి చిత్రాలు

(9 వ పేజీ తరువాయి)

లేదు. ఆమె దర్శకురాలవటమే లోపమనిపించింది. తను దర్శకురాలయినందువల్ల నటిస్తున్నాకూడా తన దృష్టి డైరక్షన్‌మీదే వుండటాన్ని, నటనపై కేంద్రీకృతం కాలేదనిపించింది. ప్రకటనాంతరాలైన నటి కాంక్షే–నటీనటులకన్నా ముందుగా తనే 'మూడ్'లోకి వెళ్ళిపోయిందా అనికూడా అనిపించింది.

చిత్రంలోని నాగభూషణం, రేలంగి వేషాలను తారుమారు చేసివుంటే బాగుండేదేమో! ఈ రోజుల్లో నాగభూషణాన్ని ధర్మయ్యగా చూచేందుకు ప్రజలు ఒప్పుకుంటే నా ఆశ్చర్యంతరంలేదు!

మంచి సెంటిమెంటల్ సన్నివేశాలు గల ఈ చిత్రానికి మద్దిపట్లసూరి సంభాషణలు మరి పూనెల్లా వున్నాయి.

దిక్కుతోపాలల్లో విషంబొట్టులా విజయలలిత డ్యాన్స్ ఈ చిత్రంలోవుంది.

సావిత్రి దర్శకురాలుగా యింకా అనుభవాన్ని సంపాదించాలి!

'సిపాయి చిన్నయ్య'

నాగేశ్వరరావు రెండుపాత్రలు ధరించిన 'సిపాయిచిన్నయ్య' చిత్రం వాహినీ స్టుడియోలో పత్రికలవారికి చూపించారు. కథలో కొత్తదనమేమీ లేదు. 'గోపుల గోపన్న' చిత్రంలో మాదిరిగానే నాగేశ్వరరావు రెండుపాత్రలూ మలచబడ్డాయి. అయితే– 'గోపులగోపన్న' చిత్రంలోని పాత్రలు 'లైటర్‌వీన్'లో ట్రీట్ చేయబడితే, ఈ 'సిపాయి చిన్నయ్య' లోని పాత్రలు 'హెవీ' సైడ్‌లో ట్రీట్‌చేయబడ్డాయి. కానీ నాగేశ్వరరావు నటించబట్టి ఆ బరువైన పాత్రలకు జీవం కలిగింది. చిన్నయ్య భార్యగా కె. ఆర్ విజయ సావిత్రిని స్మరణకు తెచ్చింది.

చిత్రంలో దర్శకుడు కనిపిస్తుంటాడు. ఎంత సహజంగా చిత్రించాలనుకున్నా, చిన్నయ్య చనిపోయాడని భార్య మంగళసూత్రం తెంచటం యిత్యాదికాండను కొద్దిగా తగ్గించివుంటే బాగుండేది.

సంగీతం బాగాలేదనే చెప్పాలి. ఎం. ఎస్. విశ్వనాథం తమిళంలో పేరు తెచ్చుకున్నాడుగాని తెలుగుకు మార్కులు ఈ చిత్రంలోమాత్రంరావు. కె.ఆర్. విజయపై చిత్రీకరించబడిన సాలోసాంగ్ మాత్రం సాహిత్యమూ, బాణీ బాగుంది.

నరేష్‌వారు చాలా ఖర్చుపెట్టారని ఈ చిత్రంలోని విలువలు చెప్తాయి.

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీ తరువాయి)

కోసం సర్కారులు ఆందోళన చేస్తూనే వున్నారుకాని ప్రయోజనం లేక పోతున్నది.

ప్ర: హైద్రాబాదులో నిర్మాణంలో వున్న రామారావుగారి స్టూడియోను గురించిన వార్తలేమీ ఈదిరల పత్రికలలో కన్పించడంలేదు ఎందువల్ల?

జ: హైద్రాబాద్ పరిస్థితి అస్తవ్యస్తంగా వుంటుంటే యిక అక్కడి కొత్తస్టూడియో విషయం చెప్పాలా?

ప్ర: నాగేశ్వరరావు హైద్రాబాదులో వున్నంతకాలం 'అవార్డులు' ఆయనను మించిపోవని అక్కడి కొందరుమిత్రులు వాదిస్తుంటారు ఎంతవరకు నిజం?

జ: ప్రతియేటా ఆయన చిత్రాలకే వస్తున్నాయి కాబట్టి ఆ అపవాదువుంది.

ఎస్. కె. అజీజ్‌బాషా బాపట్ల

ప్ర: చిత్రజగత్తునందు కొంతకాలం నుండియు లేఖ ప్రవేశించవలెనని యెంతో నేను చూడను, చూడలేను, చూడలేనటంచు మీయందు ప్రమాణంబు చేయుచుంటిని గాలనుగారూ!

జ: శాబాష్! నే నలయుంటానంగెద– మీ కట్టి ఇక్కట్టులు రావు, రబోవు.

ఒ. చెంచయ్య, కనకం నెల్లూరు

ప్ర: 'తారాశశాంకం' పౌరాణిక సినిమా అయినా పెద్దలకు మాత్రమేనని (ఎ) ఎ. సర్టిఫికేటు పెట్టినారు. ఈచిత్రంలో ఏమైనా సెక్సువున్నదా?

జ: తారాచంద్రుల ప్రణయం శృతిమించి రాగానపడిందట!

ప్ర: ఆనాటి 'దేవదాసు'గా వున్న నాగేశ్వరరావు ఈనాడు 'బుద్ధిమంతుడు' అయ్యాడు మరి మీరేమంటారు?

జ: అదృష్టవంతుడంటాను.

వెంకటేశ్వర్లు సూళ్ళూరుపేట

ప్ర: సినిమాలలో ముద్దు ప్రవేశ పెట్టితే సావిత్రి, జమున లాంటి తారలు చిత్రసీమనుండి తప్పుకుంటారా?

జ: ఆ దశ దాటింది. వారు ముద్దులిచ్చే వేషాలు వేయటంలేదుగా!

జి. బి. పింగళి నెల్లూరు

ప్ర: కలేతమ్ముడు ఫ్లాప్ అవడానికి కారణమేమిటి? జరాసు సుందరి అవాలినాట్యమా? తారకరాముడి అభినయ కౌశలమా? మహమ్మదు రఫీ మధురగానమా? ఆ వే వీ కాంపోజె పుండరీకాక్షయ్య దురదృష్టమా?

జ: పుండరీకాక్షయ్య దురదృష్టానికి అన్నీ తోడయ్యాయి.

ప్ర: 'బుద్ధిమంతుడు' లో దైవబలం నాస్తి అని చూపించారుగదా—అని అడిగితే అదే నాగేశ్వరరావు సిద్ధాంతం, అందుకనే బాపు ఆ చిత్రాన్ని తీశాడు—అని మీరన్నారు. అది నాగేశ్వరరావు సిద్ధాంతమేగావచ్చు. కాని అచిత్రంలో అట్లా చూపించలేదు. విమర్శకులైన మీరే ఇట్లా జవాబివ్వడం నాకేం నచ్చలేదు?

జ: ఆ చిత్రం చూచిన తర్వాత నాకు కలిగిన అభిప్రాయం అదే– అంటే నాస్తికత్వం పోసి ఎక్కువగా వున్నదన్న మాట.

బి. నాగేంద్రరావు కోట

ప్ర: సిపాయి చిన్నయ్యలో కన్పించు సముద్రము ఏవూరిలోనిది?

జ: బంగాళాఖాతం–మద్రాసుకు దగ్గరోనే.

లక్ష్మీనారాయణశర్మ నెల్లూరు

ప్ర: కలేతమ్ముడు చిత్రంలో "కాకి కోకిల అవుతుందా?" అన్నాడు రఫీ గళంలో "రఫీ ఘంటసాల అవుతాడా?..."

జ: కాని-కాకిపిల్ల కాకికి ముద్దు.

షేక్ జిలానిబాషా రాపూరు

ప్ర: 'పతిభరుంధతి' చిత్రానికి దర్శకత్వం వహించిన కె బి. నందనరావుగారు మరి ఏ చిత్రానికి దర్శకత్వం వహించడంలేదా?

జ: 'మానాన్న నిర్దోషి' అనే చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

పల్లెల వార్తావళి

(5 వ పేజీ తరువాయి)

ఇచ్చారు. చిత్రనిర్మాణం ఒక వినోద సాధనంగా తయారైందని, మంచి చిత్రాలు తీస్తే ప్రజలు చూడడం లేదని నిర్మాతలు వినాశకరమైన చిత్రాలు తీస్తున్నారని, విద్యార్థులు విద్యార్థి దశలో పెద్ద చిత్రాలను బహిష్కరించి తమ ఉద్యమ నిర్వహణాశక్తిని ప్రజలు చెడు చిత్రాలు చూడకుండా చేయుటకు వినియోగించాలని సలహా చెప్పారు. ఉపన్యాసానంతరం శ్రీ గుమ్మడి కళాశాల చిహ్నాన్ని ఆవిష్కరించారు. చిత్రకారుడు శ్రీ డి. ఈశ్వర దాస్ పరిచయం చేయబడినాడు.

ఎ. ఎస్. కృష్ణరావు పరిచయ ప్రసంగం, కె. రమేష్‌బాబు వందన సమర్పణలు కూడా వుండినాయి.

రెండవరోజు సభకు ప్రిన్సిపాల్ శ్రీ వై. వి. చలపతిరావు అధ్యక్షత వహిస్తూ ఒక మంచిమాటన్నారు. ఈ రోజుల్లో వ్యతిరేకంటే సిఫారసుకు రాణింపు కలగడంనేడు యువకులను వేధిస్తున్న సమస్యగా శ్రీ చలపతిరావు పేర్కొన్నాడు. నిజమైన విషయమిది. యువకులలో నేటి అవ్యవస్థకు కేవలం యువకులే బాధ్యులు కారని, పెద్దలు కూడా బాధ్యులేనని చలపతిరావు ఆరోపించిందారు.

తర్వాత చిత్రదర్శకుడు శ్రీ సి. ఎస్. రావు మాట్లాడాడు. ఆయన నృత్యసర్తనను అలవరచుకోమని విద్యార్థులకు సలహా యిచ్చారు. స్త్రీలను కల్లులుగా పరిగణించవలసిందిగా హితబోధ చేశాడు. సంఘంలోని అన్యవ్యస్తతకు మతసంబంధమైన అజ్ఞానమే కారణమని; కళాశాలల్లో పాఠశాలల్లో రోజుకు ఒక గంటసేపైనా సరమత అనహానంలేని మతబోధన జరగడం అవసరమని శ్రీ సి. ఎస్. రావు వెలిబుచ్చారు. సంస్కృత అధ్యయనంకూడా అవసరమని చెప్పారు.

కళాశాల తెనుగు భాషాశాఖాధ్యక్షుడు శ్రీ యేలూరిపాటి అనంతరామయ్య మాట్లాడుతూ దర్శకులు తమచిత్రాలలో ఉత్తమాదర్శాలను ప్రతిబింబింపజేయాలని విజ్ఞప్తిచేశారు.

ఈ సాంస్కృతికోత్సవాల సందర్భంగా కళాశాల లలితకళా సమితివారు సంగీత ఏకాంకిక పోటీలను నిర్వహించారు. లలిత సంగీతంలో ప్రెయినింగు కాలేజి విద్యార్థి శ్రీ బి. వీరభద్రాచారికి ప్రథమబహుమతి వచ్చింది. నాటికల్లో వెంకటగిరి ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌వారి 'దంతవేదాంతం' మొదటిబహుమతి పొందింది. ఇక వ్యక్తిగతమైన బహుమతులు చాలావున్నాయి.

మొత్తానికి నిరసంగా, నిస్తేజంగావుండే వెంకటగిరిలో ఈ సాంస్కృతికోత్సవాలు మంచి సందడినే కల్గించాయి. — బి. వి.

మంచినీటిలో ఫ్లోరిన్— మహానంద విజ్ఞప్తి

దర్శి శాసనసభ్యుడు శ్రీ రావిపాటి మహానంద ఇలా వ్రాస్తున్నారు—

"దర్శి తాలూకాలో వెంకటచలంపల్లి, బలిజేపల్లి, లంకోజనపల్లి, వెంకటాపురం, పులిపాడు, తెల్లంపల్లి, పల్లగల్లు, వేముల, వేములకొండ, కొమ్మవరం గ్రామాలలోని మంచినీటిలో ఎక్కువశాతం ఫ్లోరిన్ వున్నందువల్ల గ్రామస్తులు పైనరేకికముందే ముసలివాళ్లయిపోతున్నారు; నడుములు, కీళ్ల నొప్పులతో వికృతరూపులై పోతున్నారు. ఈ గ్రామాలలోని యువకులకు బయటవూళ్ళనుండి పిల్లల్నివ్వడానికి భయపడిపోతున్నారు; ఇదొక పెద్దసమస్య అయిపోయింది. ఎద్దులకూడా రెండేళ్ళకొకసారి మార్చుకోవలసివస్తున్నది. ఈ గ్రామాల ప్రజలను భయంకరమైన ఈ వ్యాధినుండి కాపాడుటకు గుండ్లకమ్మ నుండిగాని ముసినుండిగాని నీరు సరఫరా చేయించవలసిందిగా 1937 నుండి ప్రభుత్వాన్ని ప్రాధేయపడుతున్నాము. కాని పట్టించుకున్నవారులేరు. ఇప్పటికైనా ఈ స్కీములను చేపట్టవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిని కలుసుకొని విన్నవించాము. సానుభూతితో పరిశీలిస్తామని చెప్పారు. పరిశీలించడంకాదు; పని ప్రారంభించాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాము."

దర్శి ప్రాంతీయ ప్రజలను వేధిస్తున్న ప్రధానసమస్యల్లో ఈ ఫ్లోరిన్ సమస్య మొదటిది. ప్రజాసంక్షేమం ధ్యేయంగా కలిగిన ప్రభుత్వం ఇటువంటివాటిని వాయిదావేయకూడదని మా అభిప్రాయం.

కనిగిరి సమితి

6 తేదీ జరిగిన సమితి సమావేశంలో బి. డి. ఓ. చాల అనుచితంగా ప్రవర్తించారంటూ ఒకరు ఆ వివరాలు వ్రాస్తున్నారు. ఇందులో ప్రెసిడెంటు- బి. డి. ఓ. వివాద రాజకీయాలుకూడా ఏమైనా వున్నాయేమో తెలియదు. సంగతి సందర్భాలేమిటో వివరించి చెప్తాము.

చిత్తలూరు సభ: పరిశ్రమల ప్రస్తావన

మంత్రి శ్రీ నంజీవరెడ్డి పెంచలకోన బస్సుయాత్రికుల వ్యయాలంలో రూ 10,500 ల వ్యయంతో నిర్మించబడిన ఆస్పత్రి భవనానికి కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ప్రవేశోత్సవం జరిపారు. ఈ మొత్తంలో సగం ప్రభుత్వం ఇచ్చిందట; కొరవ సగం గ్రామస్తులు భరించారు.

శ్రీ నంజీవరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. పొదలకూరు సమితి అధ్యక్షుడు శ్రీ కాకాణి రమణారెడ్డి ఆహూతులకు స్వాగతం చెప్పారు. నంజీవరెడ్డిగారు రఘునాథరెడ్డిగారి సమర్థతను, రాజకీయ చాతుర్యతను ప్రశంసించారు. నెల్లూరు నుండి తడవరకు పెద్దపరిశ్రమలు స్థాపించుటకు అన్నివసతులు కలవని, జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పుటకు కృషి చేయవలసిందిగా కేంద్రమంత్రిని అభ్యర్థించారు. జి. ప. ఛేర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఎల్. ఎఫ్. డిస్పెన్సరీల సంఖ్య 80 నుండి 152 కు పెరిగింది కానీ, మందులనుమాత్రం సరఫరా చేయలేకుండా వున్నామని చెప్పారు.

తర్వాత రఘునాథరెడ్డిగారు ప్రసంగించారు. చంద్రశేఖరరెడ్డి వక్తావంతుడైన న్యాయవాది (leared lawyer) వలె, తన వాదనను అభిప్రాయాలను చాల సొంపుగా చెప్తాడని ప్రశంసించారు. తర్వాత నంజీవరెడ్డిగారి గుణగణాలను శ్లాఘించారు శ్రీ రఘునాథరెడ్డి. శ్రీ నంజీవరెడ్డి సివిల్‌సప్లయిస్ శాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ముఖ్యమంత్రి తనతో అన్నారని; నంజీవరెడ్డి దక్షతను కొనియాడారని శ్రీ రఘునాథరెడ్డి వెల్లడించారు. నెల్లూరు నుండి తడ వరకు పరిశ్రమలు స్థాపించే అవకాశాలనుగూర్చి తాను ఇటీవల ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ వెంకటరామన్‌తో చర్చించానని, ఆయన సుముఖంగా వున్నాడని చెప్తూ, ఈ విషయంలో తన కృషి పూర్తిగా వుంటుందని హామీయిచ్చారు.

ఉప్పలూరు అగ్నిప్రమాదం

చింతలదేవి పంచాయతీలో చేరిన ఉప్పలూరులో 5 తేదీ ఐదు ఇళ్ళు కాలిపోయి, గింజ గిట్ర అన్నీ బూడిదైపోయ్యాయట. ప్రభుత్వం 60 రూపాయలు ఇచ్చిందట. కాని ఆ సహాయం ఏ మూలకు వస్తుంది?

కావలి ప్రశంస

కావలి సమితి విద్యావిస్తరణాధికారి శ్రీ శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు తమ బాధలు గుర్తించి సకాలంలో జీతాలు ఇప్పించి సహాయపడినందుకు వరహానంద రచితమైన ఒక ఉపాధ్యాయుడు, దీనిని 'ఏదేశమూ ఎరుగని మహత్తర సేవ' అని పేర్కొంటూ, ఆయన్ని అభినందిస్తున్నాడు.

ప్రతి ఉద్యోగి ఈ విధంగానే మంచి పేరు తెచ్చుకోవడం అభిలషణీయం.

భట్రాజుగొల్లు హత్య

ఆస్తికోసం హత్యలు చేయడమనేది నాగరికత అభివృద్ధి చెందేకొద్దీ పెరిగిపోతున్నాయే కాని, తరగడం లేదు.

ఆదివరకు బిట్రగుంట 8 మైళ్ళ దూరంలో భట్రాజుగొల్లులో ఇప్పుడు దారుణమైన హత్యే జరిగింది. పాశం రాఘయ్య అనే పాతికేళ్ల యువకుడు, విద్యావంతుడైన యువకుడు, తన పినతండ్రి భార్య పాశం అక్కమ్మ అను 45 ఏళ్ళ స్త్రీని గొంతు కోసి చంపేశాడట. ఇది జరిగి ఇరవైరోజులైనట్టుంది. రాఘయ్య 10 తేది అరెస్టు గావించబడినట్లు తెలుస్తున్నది.

అక్కమ్మ విధవరాలట. పిల్లలులేరు. ఆస్తి తనసోదరుడికి వ్రాసియిచ్చిందట. ఆ కోపంలో ఒకరోజు చీకటిపడేవేళ తన సోదరినేకాబోలు పంపి, ఆమెను బహిర్భూమికి తీసుకరమ్మన్నాడట. అక్కడ పొంచి వుండిన రాఘయ్య ఒక తెల్లకాగితంమీద సంతకం పెట్టమని నిర్బంధించాడట; ఆమె నిరాకరించిందట; అంతే కత్తితో గొంతు కోసి చంపేశాడట. ఇదీ సంగతి. యెంత ఘోరమో చూడండి!

వాకాడుకు అగ్రికల్చరల్ పాలిటెక్నిక్

మామూలు చదువుతోబాటు, వ్యవసాయవృత్తి విద్యకుకూడా ఒకసంస్థవుండాలని శ్రీ బాలకృష్ణారెడ్డిగారు చాలకాలంగా కలలుకంటున్నాడు. వ్యవసాయశాస్త్రవిద్య, వ్యవసాయ పారిశ్రామికవిద్య, రెండూ ఏర్పాటుకావాలని ఆయన అభిలాష. బాలకృష్ణారెడ్డిగారి కలలు కాంక్షలు నెరవేరకుండాపోయినవిలేవు. సంకల్పసిద్ధుడు కాబట్టే ఈ సంస్థలుకూడా రాకుండా పోవని అనుకుంటుండినాము. అనుకున్నట్టే నెరవేరేట్టు కనబడుతున్నది.

అగ్రో ఇండస్ట్రీస్ డైరెక్టరు శ్రీ డి. ఎన్. రామన్ మొన్న 1 తేది వాకాడువచ్చి, అచ్చటి వివిధసంస్థలను; బాలకృష్ణారెడ్డిగారి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. తర్వాత వాకాడులో సభ జరిగింది. శ్రీ బాలకృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహిస్తూ, అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ వుద్దేశ్యాన్ని వెలిబుచ్చారు. రామన్‌గారు తన ప్రసంగంలో ఇలా అన్నారు—

"ఈ విద్యాసంస్థలనుచూచి నేను గర్వపడుతున్నాను. ప్రభుత్వం ఎన్నోసంస్థలు స్థాపిస్తుంది. ప్రయివేట్ రంగంలోను ఎన్నో సంస్థలున్నాయి. వాటికి ధనం కూడా లభిస్తుంటుంది. కాని ఏ సంస్థకు సంబంధించికూడా ధనవనరి ఎంత అనే దానికంటే, ఆ సంస్థను నడిపే వ్యక్తి ఎలాటిస్ఫూర్తితో వున్నాడు అనేదిముఖ్యం. కేవలం మనఇంట్లో మనపిల్లలతో సతమతమవుతూ పరిమిత జీవితాన్ని గడపడం నేర్చుకున్న రోజుల్లో; శ్రీ బాలకృష్ణారెడ్డి మూడువేలమంది పిల్లలతో ఈ మహాసంస్థ నడుపుతున్నాడంటే అందుకు మానవాతీతమైన దైవాంశఏదో ఆయనలో వున్నదని అంగీకరించక తప్పదు" అన్నారు శ్రీ రామన్.

బాలకృష్ణారెడ్డిగారి పాలిటెక్నిక్ కోర్కెను ప్రస్తావించి శ్రీ రామన్, ఇటువంటి సంస్థకు సహాయం చేయగలగడం తన జీవితంలో గౌరవమైన విషయంగా భావిస్తానన్నారు. ఈ సందర్భంలో మణిపాల్‌కు సంబంధించిన ఒక సంఘటనను వివరించారు. (మణిపాల్ వాకాడువలెనే అనేక విద్యాసంస్థలకు నెలవు). "మణిపాల్‌లో శ్రీ పాయ్ ఒక పాలిటెక్నిక్ స్థాపించదలచి, అచ్చటి ఆరోగ్యమంత్రి శ్రీమతి రాజకుమారి అమృత్‌కౌర్‌ను సహాయం అర్థించాడు. పల్లెల్లో, ప్రయివేటు రంగంలోని సంస్థలకు సహాయం చేయను పొమ్మన్నది ఆమె. దాంతో శ్రీపాయ్ బాధతో 'అలాఅయితే నన్ను అక్కడ పూడ్చివేసిన తర్వాత నా సమాధిపై- అక్కడ ఒక మూర్ఖుడు పాలిటెక్నిక్ స్థాపించదలచి విఫలుడైనాడు-అని మరణ శాసనం వ్రాయిస్తాను' అని చెప్పాడు. ఈ మాటలకు అమృత్‌కౌర్ నిర్ఘాంతపోయి వారంలోపుగానే మణిపాల్ సందర్శించి, అక్కడి ప్రగతికి హర్షం ప్రకటించి, పాయ్ కోరిన సహాయం చేసింది; ఇటువంటి పురోగతి ఎక్కడ వున్నా సహాయం చేయడం ఆనందమైన విషయంగా ప్రతి ఒక్కరు భావించాలి" అన్నారు రామన్.

అగ్రికల్చరల్ పాలిటెక్నిక్‌కు కావలసిన యంత్రపరికరాలన్నీ తాను ఇప్పించగలనని; వ్యవసాయం యాంత్రికమయమవుతున్నది కాబట్టి, క్రమంగా ట్రాక్టర్లవంటి పరికరాలు ఎక్కువై, దీనికి అనుబంధంగా మరికొన్ని సంస్థలు ప్రారంభించవలసి వచ్చినపుడు వాటినికూడా తేసివగలమని శ్రీ రామన్ హర్షధ్వానాల మధ్య ప్రకటించాడు.

శ్రీ రామన్ వుపన్యాసాన్ని ముగించబోయేముందు, సుందరమైన బాలకృష్ణారెడ్డిగారి క్షేత్రాలను వ్యస్తావించి మట్టినుండి మాణిక్యాలు పండిస్తున్నాడంటూ శ్రీ శ్రీనివాసులురెడ్డిని మరొకసారి అభినందించారు. వందన సమర్పణంతో వాటి కార్యక్రమం పరిసమాప్తమైంది.

—

లోకవృత్తం

(3 వ పేజీతరువాయి)

వద్దాడంటే, ఇండియాతో యుద్ధం ఇంతలో వుండదట! ఎంతలో వున్నా ఆ రాజ్యానికి అది అపాయకరం.

అమెరికా-రష్యా-చైనాలు కలిసినా ఆ రాజ్యాన్ని యుద్ధంలో రక్షించలేవు. భారత శక్తి పెరిగిపోతున్నది. అది నిష్పాంచలిది. దాంతో చెలగాటం ఎవరికి మంచిదిగాదు.

లోకంలో ప్రబలిన రాజ్యాలు భారత దేశాన్ని అభిమానించకున్నా, దాని జీవకస్థానాన్ని, ఇతోధికంగా పెంగే దానిశక్తిని-ప్రోత్సాహతనూ ఆదరించక తప్పదు.

—

పంచాంగం

వాస్తు ముహూర్తం

నవంబరు 21 తేదీ కార్తీక శుద్ధ త్రయోదశి శుక్రవారం అశ్వని నక్షత్రము. ఉదయము 8-00 గం. మొదలు 9-00 గం లోగా ధనుర్లగ్నమున గృహారంభ దేవాలయారంభములను ఆచరించుట యుక్తముగాయున్నది.

అనూరాధకార్తె

నవంబరు 19 తేది రాత్రి గం 9-11 లకు అనూరాధకార్తె ప్రవేశమ్.

నవంబరు తిథులు

15 శని షష్ఠి	మ. 3-12	గం.ద.
16 ఆది సప్తమి	మ. 1-11	,,
17 సోమ అష్టమి	మ. 10-51	,,
18 మంగళ నవమి	ఉ. 8-36	,,
19 బుధ దశమి	ఉ. 6-43	,,
ఏకాదశి	తె. 6-05	,,
చిలుకఏకాదశి		
20 గురు ద్వాదశి	తె 4-07	,,
21 శుక్ర త్రయోదశి	రా. 3-36	,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

—

"సెంటినరి యియర్ హరిజన హవుస్ సైట్సు కో-ఆపరేటివ్ సొసైటీ" లిమిటెడ్ – నెల్లూరు.

No. 1315.

మీటింగు నోటీసు

పై సొసైటీ జనరల్ బాడీ మీటింగు 20-11-69 తేది గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మద్రాసుబస్టాండుకు దగ్గరనున్న బి. యమ్. సోషల్ వెల్‌ఫేర్ బాలికల హాస్టలులో జరుపబడును. మెంబరులందరు తప్పక రావ ప్రార్థన.

ఇట్లు,
అల్లాడి అన్నపూర్ణమ్మ,
సెక్రటరి.
వీనుగు పట్టాభిరామిరెడ్డి,
ప్రెసిడెంటు.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిశీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు.

ఐ. పి. నెం. 22 / 1965 రు.

లింగారెడ్డి వెంకటరెడ్డి—ఇన్‌సాల్వెంటు.

పై నెంబరులో యిన్‌సాల్వెంటు తాలూకు ఈక్రింద వివరించిన షెడ్యూలు ఆస్తులను ఈ ఆఫీసులో 25-11-69 తేదిన పగలు 2 గంటలు మొదలు బహిరంగముగా వేలము వేయబడును. కావున పాటదారులు వచ్చి పాటపాడుకొనవచ్చును. పాటషరతులు ఈ ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

షెడ్యూలు:—

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, దుర్గవరం గ్రామములో:—

(1) మాగాణి:—

(1) సర్వే నెం 55 రు, యం 2—21 ట్లు
(2) ,, నెం 60-2 రు, యం 2—86 ట్లు
(3) ,, నెం 61 రు, యం 2—77 ట్లు
(4) ,, నెం 63-2 రు, యం 2—48 ట్లు
(5) ,, నెం 66 రు, యం 3—13 ట్లు

(2) మెట్ట:—

(1) సర్వే నెం 26-3 రు, యం 2—11 ట్లు
(2) ,, నెం 30 రు, యం 2—82 ట్లు
(3) ,, నెం 34 రు, యం 7—10 ట్లు
(4) ,, నెం 41/2 రు, యం 1—39 ట్లు
(5) ,, నెం 58 రు, యం 9—50 ట్లు
(6) ,, నెం 35 రు, మొత్తం: 6—90 సెంట్లు యిందులో యం 2-56 సెంట్లుకు కోర్టువారి స్టే యున్నది.

—సి. సత్యనారాయణమూర్తి,
అఫిషియల్ రిశీవరు

In the Court of the Sub Judge at Visakhapatnam.

S. C. No. 107 of 1969.

BETWEEN:—

Saduddin Khan by his agent & Muktyar Mohammad Ilyasi Khan ... —Plaintiff.

AND

G. Appalaswamy—Defendant.

Suit Notice to Defendant.

To:

Sri G. Appalaswamy S/o Jagga Rao, fireman, I. S. E. Rly. Loco Shed, Rayagada.

Note is hereby given to the defendant that the suit filed by the plaintiff for recovery of Rs. 1300/- due on a promissory note for Rs. 1000—00 dated 15—6—66 stands posted for notice to 27—11—1969 failing appearance, the suit will be decided exparte.

By order.
—P. RAMA RAO,
Advocate for Plaintiff.

శివారెడ్డి పద్యాలు

మనుషులు మారాలి

శివమాలకెళ్ళి సేవించుకోనొచ్చు
నైన క్రిందగూడ పారజాచ
యిట్టికేల కన్నుమట్టాలు తిరగేశ
మంచిసెర్డలిచట మనకికేశ

అది పురాణగాథ అనుకోనవీల్లేదు
సాంఘికమ్ముగాదు నవ్వగూంది,
రాలవచ్చునట్టు రావచ్చు పోవచ్చు
వేంగ్రజాలు, దానివిషయమేరు.

సిగ్గువిడిచి పెళ్ళి జేసుకోమంటుంద
ఆడపిల్ల? ఎంతా ఆతికయోక్తి
నమ్మరా! కీల్ల నడుబీధిపాలైంది
అడగుట్టు బాగ అతకతంల!

అత్తగారిపోతా ఆ నన్ను వేశమ్ము
నిండుదనముగూర్చె వెండితెరప,
చిత్తమలరజేసె క్రొత్తకోడలిసీను
నయము, భయము, మొలకనవ్వు నటన!

పరవశమ్ముగూర్చె పల్లికప్లిదరు
పాత్రధారి కథకి పత్నియలిసె,
మూగనోమునోచె మనసూలు నరిలేదు
నాటుపురమునరుకు నచ్చలేదు

పెళ్ళిచేసుకుంది పిల్లోళ్ళుబట్టారు
తప్పులేదు దాన్ని తరచరాదు
కాన్పుచేసినట్ల కన్నట్ల వున్నట్ల,
ఆడవారు యివ్వ దండలుంతె!

కూలివాడిమధ్య కోటీశ్వరుడనందు
వున్నపాత్రకాన్ల పూడగొట్టి
కరకు లేంపోని కష్టాలకెటివేసె
కార్మికల్లి, నాకు కడుపుమండె.

చెక్కది ఆడవి తెగబడి
బిడ్డల కిషమిచ్చిచంపె బీదరికమనే
సొద్దెరాశెప్ప, పిల్లరు
దూడ్తాకి చివరిదాక శోకమయమురా!

జిల్లాపరిషత్ ఛేర్మెను

కళ్ళగవ్వతారు నెల్లూరుజిల్లాంకె
అలివిగాకర్తి అమిత మోజా
ఆంధ్ర నాయకులకు, హోదరోతుండారు
తాము దీక్షినన్ను తప్పకుండ!

రాకపోతె తిరిగి రాలేదు అంటారు
వస్తె యేదోయేదొ వాగుతారు
గుడ్డివజలు తమ గుర్తించుకోలేరు
మంచిపెద్ద అనరు మాటచినరు!

ప్రస్తుతానికొన్త పరిషత్తు చేర్మెను
రాష్ట్ర మంత్రులొస్తె రచ్చజేసె
పరకపెట్టె వంకవాగుల్ని గుణియించి
గొప్పలుజ్జ నేను యెవ్వరిక్ల!

మార్చి చెఱువులన్ని మాగాణి జేస్తుంటె
దొరువులన్ని చెఱచి దున్నుతుంటె
పొల్లుకట్టబల్ల పొలిమేర్ల అక్కర్ల
నల్లదొరతనమ్ము నంపరెడ్డి!

ఎంతొ గొప్పనలవా, కొంతెం సాయమ్ము
అవసరమ్ము బెత్త లంచ అనుమ,
చెల్లుతింటె బెత్త దేశమ్ముకాకైతె
దేవకెల్లయొట్ట? శేఖరయ్య!

సంజీవి బర్తడే

రాజకీయములో రాణ్యాన్ని గుర్తించి
అందిపుచ్చుకొని ఆంధ్రప్రజల
మన్ననలమ, తెలుగు మణిపూసవై నీవు
మనగదోయి సంజీవ మంత్రివర్య!

వారం....వారం

(3 వ పేజీ తరువాయి)

కావే మోసమే జీవనంగా అఖరు ప్రజా లలో గర్జయించుతున్నారు.

ఏనోబాటి రక్తిక్ గావడానికి, నక్సలైట్ ఉద్యమం ఉద్ధికిరావడానికి, తంజావూర్ల గొడవలకూ మనమే కారకులం-మనమూ, మన నాయకులు. జయప్రకాశ్‌వంటి ధీశాలి నక్సలైట్ ఉద్యమానికి తప్పిట్టు కాలేదా? ఎందుకని?

మనం ఏదిశలో ప్రయాణించ దలచు కున్నామో ఆ దిశలో మనలను నడిపించ డానికి పూర్ణచిత్తశుద్ధిగల నాయకులు మనకు లభించలేదు. అదపాదదపా ఎవ రైనా ఒక వెలుగు వెలిగిస్తే వారిని మోసం చేయడమో లేక మధ్యలో దిగజార్చడమో జరిగింది.

మన భావసంపదలో ఏమైనా తరుగు వుండెనా? అందువలన ఇట్లా జరిగిందా? మా భావనలో అట్లా అనిపించదు. ఎందు వల్లనంటే, దేశాన్ని పాలించినవారు గాంధి ప్రభావానికి లొంగినవారు. ఆ పరిపాల నపై 'తిరుగుబాటు' చేసినవారిని లెనిన్ శిష్యగణంగా మనం ఎంచవచ్చును. వీరంతా గాంధిని, లెనిన్‌బోధను మరచినా రనుకుందాం. అట్లయినపుడు మళ్ళీ మనకు గాంధిని లెనిన్‌బోధను గుర్తుకు తెచ్చి సామ్యవాదపథంపై దేశాన్ని నడి పించడానికి కొన్ని శక్తులు బిల్వంభించ వద్దా? ఏవి అవి?

గాంధిని జ్ఞప్తికితెచ్చే సర్వోదయోద్యమం భూదాన, గ్రామదాన యజ్ఞాద్వారా కొన్త ప్రకాశాన్ని మనకిచ్చివెళ్ళింది. అందులో మిగిలిందల్లా గ్రామదానం. గ్రామదాన మంటే గ్రామ పునర్నిర్మాణం- గాంధేయ దృష్టితో. దానాల పరిమితి పెరుగుతున్నదే గాని ఎక్కడా అది ఇంతవరకు ప్రదర్శన పూర్వకంగా ప్రభావ్యాదయాన్ని కాలే టట్లు జరగలేదు- ఇంకా విడమర్చి చెప్ప వలెనంటే, మన వాకాడులో ప్రత్యక్షంగా మనం ఒక సృష్టిని చూడగల్గుతున్నాం. నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి సంకల్పం ఒక రూపానికి వచ్చింది. ఆయనకిచ్చే సన్మానం మనకిచ్చినట్లు భావిస్తున్నాం. ఆ విధంగా ఒక గ్రామంలో గ్రామదాన రచన మనకు కనిపిస్తే, ప్రజల దృష్టిని అటు మరల్చి, ప్లానింగ్ కమిషన్ వారికి కొత్త పాఠాలు నేర్పి, దేశాన్ని వృద్ధికి తెచ్చే నూత్న మార్గాన్ని సంతోషంతో మనం అనన రించగలం.

ఇక పోతే లెనిన్‌బోధ విషయం. మన లెనినిస్టులు అనేక చారిత్రకమైన మహా తప్పిదాలను (వారే ఒప్పుకున్నారు) చేసి నందువల్ల, తిరుగుబాటు తత్వాన్ని కైనా జాతీయాభిమానంగలవారికి అర్థమయ్యే పోకడను వారు సృజించలేకపోయినారు. వారూ, తదుపరి సోషలిస్టులు కష్టపడి నిర్మించిన కార్మికరంగం ఎదటివారికి దక్కింది-చాలాభాగం! కర్షకావళిలో వారి వెలుగులు - తెలంగాణా, తంజావూరు, నక్సల్‌బారీ, కేరళ-బెంగాల్ మిశ్రమ ప్రభుత్వాలు! ఈ పట్టిక చాలదా?

చివరకు మిగిలింది మావో ఆలోచనలు! ఈదేశం గొడ్డుపోయిందా? మనదేశం మీదికి దండెత్తివచ్చిన దేశపునాయకుని నిర్వచనాలు మనదేశంలోని ప్రతిభావంతు లైన చదువరులకు ఆదర్శాలా? ఇంత కంటె వైపరీత్యం వున్నదా? నవయౌవ నంలో, భవిష్యద్దర్శనం మహోజ్జ్వలంగా కన్పించే ఉత్సాహంలో, పొంగిపొర్లివచ్చే ఉద్రేకంలో చదువు తీసే ప్రెసిడెన్సీ కాలేజి విద్యార్థిసోల్జర్లను అందుకు మనం బాధ్యులం చేయలేము. వారికి మావో ఆలోచనలు రాకుండాచేసిన మనకీర్తిని మనలో ఎవరు పంచుకుంటారో?

ఆ పంపకం ఎట్లా వున్నప్పటికీ, గాంధీ-లెనిన మహాశయులు మాత్రం అందుకు బాధ్యులుకారు. వారి హయాంలో తామెదుర్కున్న పరిస్థితులలో భారతీయుల కొరకు, రష్యన్ల కొరకు వెలుగుబాటను చూపి కన్నుమూశారు. భారతీయులను నిర్భయంగా వుండేట్లు చేశాడు గాంధీ ఒక నీతిమార్గాన్ని, సమన్వయ జీవన పంథాను ఆయన దేశానికి నేర్పినాడు. ఒక అసాధారణ మార్గాన చైతన్యాన్ని కలి గించి, ఎదటివారిని ద్వేషించకుండా, రాజీ లేని పోరాటంసాగించే ప్రక్రియను లోకాని కందించాడాయన. గాంధీజీ దేహాంతం జరిగిన తర్వాత లేక ఇంకా అంతకు ముందే ఆయనను 'ఒంటరి' వాణ్ణిగా మనం చేసిన తర్వాత జరిగిన పరిణామా లకు మహాత్ముని బాధ్యత ఏమీలేదు.

లెనిన్ తన ఎదుటకు వచ్చి నిల్చిన విప్లవంలో తలదూర్చి దానిని నెగ్గించి, తదుపరి ఒక రాజ్యస్థాపనచేసి, దానికొక స్థిరత్వాన్ని కల్పించి, తనదారిన తాను వెళ్ళినాడు. ఆ తర్వాత జరిగిన మంచికీ, చెడ్డకూ బాధ్యులు తర్వాతివారేగాని లెనిన్ కాడు.

ఐతే మన దేశచరిత్రలో వారిద్దరికీ స్థానం ఏర్పడినదిగనక, నిశితమైనబుద్ధితో వారు నడిపిన కార్యక్రమాలను పరిశీలించి, మనకొక కొత్తవెలుగును ప్రసాదించగల వారు లభ్యమైతే మనం ధన్యులం.

అందుకు సర్వోదయ పండితులు తగిన వారు; అందులోను జయప్రకాశ్ మరింత యోగ్యుడు;- ఆటువంటివానికి పూనుకో డానికి!

కాని రాజకీయాలంటే వీరికి వైముఖ్యం కలిగింది. శాసనాన్ని చేబట్టిన పాపాన వీరెన్నడూ పోలేదు; కాగా, శాసనము కన్నా జనం వైపుకు పరుగుదీస్తామంటారు. రాజ్యం రాలిపోతుందని కమ్యూనిస్టుల గురువులు అశించారు. ఎప్పుడో రాలిపో యేది నిజమే. శాసనముక్తులమయ్యేది నిజమే. అదెప్పుడు? అనుశాసన రక్తుల మైనపుడు! ఇంతలో అది కాదుగనక, శాసనాన్ని వినియోగిస్తూ అనుశాసనపు శక్తులను పెంచే నూత్న ప్రక్రియను మనం అవలంబించవలెను.

రాజకీయాలపట్ల తమదృష్టిని మార్చు కుంటే సర్వోదయులే అందుకు సమర్థులు. అది కాకపోతే, మరెక్కడనుంచి మనకు నూత్నసృష్టి వస్తుందో, ఇంతకు ఊహ కందడంలేదు.

కాని ఆ వెలుగు రానేవస్తుందని మా విశ్వాసం. ఇప్పుడు మనం అనుభవించే దంతా శిశువును కనబోయే తల్లి ప్రసవ వేదనవంటిది.

ఆ భవిష్యద్దర్శనాన్ని కవికోకిలగానం చేశాడు:

రారాజా క్రొంజిచ్చురాగద్దె దిగ్గి యంద రితోబాటె యవనిగూర్చుండె బంట్రోటు లేనట్టి బంటు సిపాయి త్రుప్పుపట్టినకత్తి తుంటిపైరాయ దన పూర్వజయముల దల పోయుచుండె.

బిరుద దిట్టలువడ్డ వృత్తములగా పు వర్తించె నృపపరివారంబుగలిసి; కూలి వాలియొనర్చి కుడుచునిరుపేద యజమాని సరిజంతినాసీనుడయ్యె.

సకలమానవసంతతులు కుల వర్ణభేదం బులు బాటింపక లోక యొక్క కడుపున బుట్టి యొకరన్నదమ్ముల ప్రావినరితి, సౌందర్యంబునలిగి యన్యోన్య సాహాయ మర్థించుచువారు.

స్వతికపాత్రంబున శాంత్యాసవంబు ధర్మదేవత తెచ్చి తనిపెనందరిని ఏకకుటుం బమై యీ ప్రపంచంబు స్వర్గంబు భూమిపై స్థాపింపబడియె.

అభ్యుదయాంశువు అన్ని మూలలను నవనవోజ్వల జీవనంపుదీపముల వెలిగించు చుండె; నీ విశ్వమంతయును మానవ కల్యాణ మందిరంబయ్యె.

ఆ స్వప్నం నిజమవుతుంది. గాంధి నడిపిన భారతీయ ఉత్తమ సందేశం అక్క డికే మనలను తీసుకపోతుంది. అందులో సందేహంలేదు.

కాని ఈ లోగా చెత్తాచెదారాన్ని కొట్టి వేసే వ్యయామాలు, అవస్మారక శస్త్రం ప్రయోగాత్మక యత్నాలు ఎన్నో సంభ విస్తూ వుంటవి. వీటికి మనం సిద్ధపడి, సమయస్ఫూర్తితో సందరించవలసినేగాని 'అయ్యో! కలహాలే, అమ్మో! విమాతాలే' అని వాపోవడం వీరలక్షణంకాదు.

కూనిగాలు

(5వ పేజీ తరువాయి)

పెట్టించుకోవడంలేదని కాబోలు- ఆ నదరు రాజకీయాలకు 'అతీతం'గా యీ 'అధికారిక మైన పత్రికలు' హైలెట్ చేయవల్సిన ఆర్థిక సాంఘిక అంశాలు బోలెడన్ని వున్నాయి.

ఈ రంగంలో ప్లానింగ్ కమిషన్ వారి 'యోజన' పత్రిక హార ధ్రువతార వంటిది ఆ మార్గాన జిల్లాస్థాయిన ఈ 'పినాకిని' పయనిస్తేనే సార్థకత వుంటుంది. లేకుంటే తుచ్ఛమైన అధికారిక వర్తమానాలను అందించే పక్షంలో చెత్త బుట్టలోకి విసిరేసేందుకు అనువుగా వుంటుంది.

ప్రధాన పోషకులు జిల్లా కలెక్టరు ఎమ్. ఎన్. వీరరాఘవన్, జి.ప. ఛేర్మెన్ చంద్రశేఖరరెడ్డిగారలని పేర్కొనబడింది. ఎంత హాళవేళ మాసపత్రికే అయినా సంవత్సరానికి ఎట్టిలేదన్నా రు. 10 వేలు మింగుతుంది. పోషకులు ఈ మొత్తాన్ని ఎట్లా సరఫరా చేస్తారోచూడాలి. ఎట్లా పోషిస్తారో చూడాలి.

మొత్తానికి జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీ సరు శ్రీ పి వెంకటయ్య స్వతుత్వంచేత జిల్లాస్థాయి పత్రిక పెట్టింది సాహసమే చేశాడు. లాయర్లు, పత్రికలు ఎక్కువ కావడం దేశానికి శుభప్రదంకాదని ఈ మధ్యనే ఎక్కడో చదివాను. నెల్లూరు పరిస్థితి కడకు అట్లాకాదుగదా!

జనవాణి

(2 వ పేజీ తరువాయి)

వారి సూటి-పోటి మాటలకు నెల్లూరీయులు సిగ్గుపడాలి. ఒక మద్రాసీయుడు సన్నడి గాడు: మీ నెల్లూరిది అండర్‌గ్రౌండ్ డ్రెయి నేజీ పథకమా లేక అప్పర్‌గ్రౌండ్ పథ కమా? అని. ఒక ఢిల్లీవాలా అడిగాడు: నెల్లూరులో మునిసిపల్ కౌన్సిలనేది లేదా, అని. మరొక మద్రాసీయుడన్నాడు: మీ నెల్లూరుకు వస్తే కారులో యికమీద రాను, అని.

ప్రజలకు నగ్నంగా కనిపించే ఈ రోడ్లపరిస్థితే యింత దుర్భరంగావుంటే, బయటకు తెలియని విషయాల్లో యింకా యెంతంత, యేమేమి వుంటుందో!

నెల్లూరు-2 'వ్యాల'

గాంధీజీ-
నెల్లూరు పర్యటనలు

గాంధీజీ నెల్లూరు పర్యటనను గురించి మీరు ఎన్నియో కొత్తవిషయాలను సేక రించి, జమీన్‌రైతు పత్రికలో ప్రచురించు చున్నందుకు నేను మిమ్ములను మిక్కిలి అభినందించుచున్నాను. ఈ సందర్భంలో ఒక విషయాన్ని గురించి మీరు పరిశోధన చేయవలసినదిగా కోరుచున్నాను. గాంధీజీ మొదటిపర్యాయం నెల్లూరునకు వచ్చి నప్పుడు అప్పటి విద్యార్థులు వారికి ఒక స్వాగతపత్రాన్ని సమర్పించినారు. అ ప్పటికి పూనుకొన్నవారు శ్రీ కే ముంగ మూరు నరసింహారావుగారు వీరు అరోజు లలో విద్యార్థిగా వుండేవారు. తర్వాత న్యాయవాదిగా ప్రసిద్ధి పొందినవారు. ఈ స్వాగతపత్రాన్ని టౌన్‌హాల్లో నేను చదివి గాంధీజీకి సమర్పించినాను. అప్పుడు నేను విజయనగరం మహారాజా కళా శాలలో అధ్యాపకుడుగావుండి, వేసవిసెల వులకు నెల్లూరికి రావడం జరిగింది. ఇది ఇప్పటికి 56 సంవత్సరాల క్రిందట జరిగిన విషయము దీనిని గురించి ఆనాటి పత్రి కలలో ఎక్కడైనా వ్రాయబడినదో లేదో నాకు తెలియదు. కాని మీ పరిశోధన మూలంగా తెలసుకో దగినదని.

సికిందరాబాద్ —మామిడిపూడి
వెంకటరంగయ్య

[ఈ విషయంగూర్చి ఆ పటి స్థానిక పత్రికల్లో వచ్చినేమి కానరాలేదుగాని, అప్పుడు విద్యార్థులపక్షంగా గాంధీగారికి సమర్పించబడిన సన్మానపత్రం కాపీవారికి డాక్టర్ డి. వి. సుబ్బారెడ్డిగారు పంపగా నెల్లూరు ప్రొగ్రెసివ్ యూనియన్ లైబ్రరీలో భద్రపరచబడి వుండగా సంవత్సరం క్రితంకూడా మేము దాన్ని చూశాము. అయితే సమయానికి ఇప్పుడు కానరావడం లేదు. అందుకోసం గాలింపు జరుగు తున్నది. —సం. జ. రై.]



10 వ తేదీ విజయవాడలో వేడుకగా 70 వ జన్మదినోత్సవం జరుపుకున్న ఆదర్శ రంగా గారికి మా శుభా కాంక్షలు తెలియజేస్తున్నాము.

ఈవారం విశేషాలు

(2 వ పేజీ తరువాయి)

బయటపడిపోవచ్చు. ఇప్పటివరకు తెలు స్తున్న దాన్నిబట్టి- ఇందిరమ్మ పక్షంగా 300-310, నిజలింగప్ప వర్గీయుల పక్షంగా 110-120 మధ్య వున్నట్లున్నది. కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీలో ఇందిరమ్మ స్థానం భద్రంగా వుంటే వుంటొచ్చుగాని మొత్తం పార్లమెంటులో ఇందిరమ్మస్థానం భద్రంగామాత్రం లేదు.

లోకసభలో మొత్తంసభ్యులసంఖ్య522 ఇందులో కాంగ్రెస్: 282, స్వతంత్ర-జన సంఘ్ బలం- 74, కమ్యూనిస్టులు-రైట్లు 24, లెఫ్ట్లు 19, డి. ఎం. కె.- 24, సం సో. పా. - ప్ర.సో. పా. ల కల్సి సోషలిస్టులు-34, చిల్లరమల్లర పార్టీలు, స్వతంత్రులు 80 మందిదాకా వున్నారు.

ఇందులో ఇప్పుడు వూహిస్తున్న ప్రకా రంగా నిజలింగప్ప కాంగ్రెస్ వర్గీయుల బలం 70-80 మంది కల్సి విడిపోతే ఇంది రమ్మ కాంగ్రెస్ బలం 200-210 మధ్యకు దిగజారిపోవచ్చు. ఎంత హాళవేళ కమ్యూ నిస్టులు, డి. ఎం. కె., స్వతంత్రులు చిల్లర మల్లరపార్టీలవారిలో కొందరుకల్సి ఇంది రమ్మకు జై అనేట్లున్నా వీళ్ళ సంఖ్య 80-90 మంది కంటె అట్టే ఎక్కువ వుండక పోవచ్చు నంటున్నారు. అంటే ఇందిరమ్మకూడా హాళ యునైటెడ్ ఫ్రంట్ మంత్రాంగం నెరపవల్సి వుంటుంది.

రేపు పార్లమెంటులోనే స్వతంత్ర పార్టీ వారు హాళ అవిశ్వాస తీర్మానం తెలో తున్నారు. అప్పుడు ఇందిరమ్మ బలాబలం పూహించుకోవచ్చు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170. Thipparajuvari Street, Nellore, (A. P.)